నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19 వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

ఆదివారం | 15 మార్చి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 146

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, ఏకాదశి ఉ.7.16, శ్రవణం తె.4.24, వర్జ్యం ఉ.7.15 నుంచి 8.56 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు

## మమత సర్కార్‌కు
# కౌంట్‌డౌన్ ఆరంభం



6 లో

- బెంగాల్లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు
- ఎన్నికల వేళ బెంగాల్లో ప్రధాన మంత్రి సుడిగాలి పర్యటన
- రూ.18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ

అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎస్ఐఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.

## సాంకేతిక సహకారాన్ని అందించేందుకు
# తెలంగాణ సిద్ధం



7 లో

- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు సహకారం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఫలించిన ప్రధాని మోడీ దౌత్య వ్యూహం

- హార్ముజ్ జలసంధిని దాటిన భారత ఎల్పీజీ ట్యాంకర్!
- శివాలిక్ ఓడ చుట్టూ రక్షణగా భారత నావికాదళ యుద్ధనౌకలు



6 లో

## గ్యాస్‌పై ప్రజలు
# ఆందోళన చెందొద్దు




2 లో

- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ
- కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు
- సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
- వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు
- ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం
- రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు
- బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మహిళలు ఎదగాలి




7 లో

- మార్పుకు నాయకులు కావాలి
- గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి
- బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం
- ఢిల్లీలో జరిగిన సదస్సులో మంత్రి సీతక్క

బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు.

## అంతా ఇంతే!



గ్యాస్ సిలిండర్‌ను కట్టెల పొయ్యిగా మార్చా...

### ప్రముఖ తమిళకవి వైరముత్తుకు
## 'జ్ఞానపీఠ్' పురస్కారం



6 లో

- 24 ఏళ్ల తరువాత తమిళకవికి దక్కిన పురస్కారం
- శుభాకాంక్షలు తెలిపిన సీఎం స్టాలిన్, కమల్ హాసన్

సాహిత్య రంగంలో దేశంలోనే అత్యున్నత గౌరవంగా భావించే ప్రతిష్టాత్మక జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ప్రముఖ కవి, చలనచిత్ర గీత రచయిత వైరముత్తుకు కేంద్రం ప్రకటించింది. తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తికి ఈ పురస్కారం లభించడం గత 24 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## డోలీ మోతలకు చెక్

అల్లూరి జిల్లాలోని పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



2 లో

గిరిజన ప్రాంతాల అభివృద్ధి, అక్కడి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈసారి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన గ్రామంలో నిర్వహించినట్లు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లాలోని పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బండి... జగమొండి



"అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు

- 11 గంటల్లో 40 కి.మీలు కొనసాగిన పాదయాత్ర
- మండుటెండను సైతం లెక్క చేయకుండా కొండగట్టుకు చేరిన బండి
- సంజయ్‌తో కలిసి అడుగులో అడుగు వేస్తూ నడిచిన కాషాయ శ్రేణులు
- దిగ్విజయంగా ముగిసిన "అంజన్న" ఆశీర్వాద యాత్ర

వివరాలు-7లో

### రాజకీయాలు
## సేవ చేయడానికి వేదిక



6 లో

- వారసత్వరాజకీయాలు ఆస్తిగా భావించకూడదు
- రాజకీయ వ్యవస్థలో నైతికతను ఎలా కాపాడుకోవాలి?
- కుటుంబ రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు!




# బీసీలకు 'రక్షణ'తో భరోసా




**● త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి... ● వెనుకబడిన వర్గాల ధన, మాన, ప్రాణ రక్షణకు ప్రాధాన్యం ● బీసీల గౌరవప్రద జీవనం కూటమి సంకల్పం ● బీసీల రక్షణ కూటమి లక్ష్యం : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత,మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర ● విజయవాడలో బీసీ రక్షణపై బీసీ మంత్రుల భేటీ ● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని, త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం పేరుతో గాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో శనివారం నిర్వహించిన బీసీ రక్షణ చట్టం భేటీలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్నామని, ఈ నేపథ్యంలో త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు. చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు బీసీ మంత్రులు సమావేశమయ్యామన్నారు. ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా సిద్ధం చేశామన్నారు. 138 కులాలకు చెందిన బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక, ఆర్థిక బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామన్నారు. 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నామన్నారు. బీసీ మంత్రుల భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. , త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు.బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్న, కొల్లు రవీంద్ర అంతకుముందు నిర్వహించిన భేటీలో బీసీ చట్టం రూప కల్పనలో తీసుకున్న జాగ్రత్తలు, నిపుణులు సూచనలు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సలహాలు సూచనలను కూడా ఏపీ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టానికి తుదిరూపు ఇచ్చే క్రమంలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతోనూ చర్చించాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా బీసీ రక్షణ చట్టం రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్, లా జా యింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు. .. వర్చువల్ గా పాల్గొన్న లా జాయింట్ సెక్రటరీ

# డోలి మోతలకు చెక్

**అల్లూరి జిల్లాలోని పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గిరిజన ప్రాంతాల అభివృద్ధి, అక్కడి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈసారి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన గ్రామంలో నిర్వహించినట్లు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లాలోని పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ప్రాంతీయ గిరిజనులు సంప్రదాయ డోలు వాయిద్యాలతో పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రహదారుల లేమి, తాగునీటి సమస్య, విద్యా సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలను గిరిజనులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతాల్లో డోలి మోతలతో రోగులను, గర్భిణీలను ఆసుపత్రులకు తీసుకెళ్లే పరిస్థితి ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని అన్నారు. ఆ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇప్పటికే మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించామని చెప్పారు. ప్రధానమంత్రి నిధులతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఈ నిధులు ఎలా వినియోగించబడ్డాయో ప్రజలు నాయకులను ప్రశ్నించాలని అన్నారు. గ్రామస్తుల అభ్యర్థనలపై నందిగరువు గ్రామంలో కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామానికి 1.6 కిలోమీటర్ల మేర కొత్త రహదారి నిర్మించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజ్ సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో వేలాది గ్రామాలకు తాగునీరు అందించే భారీ ప్రణాళికను త్వరలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన పవన్ కళ్యాణ్ చిన్నారులతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. గర్భిణీలు, మహిళలకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి భోజనం చేసి వారి జీవన పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రాష్ట్ర స్థాయి భారీ సభ నిర్వహించకుండా గిరిజన గ్రామంలోనే ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజల మధ్య ఉండే పార్టీగా జనసేనను నిలబెట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మారుమూల గ్రామంలో నిర్వహించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, జనసేన నాయకులు మరియు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**● కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ఠ చర్యలు ● మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ ● కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు ● సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి ● వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు ● ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం ● రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు ● బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ● వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి ● రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం (జీవోఎం) నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

బ్లాక్ మార్కెటింగ్కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్లైన్ బుకింగ్లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పైప్డ్ గ్యాస్పై ప్రత్యేక దృష్టి:ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించుకోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జనసేనను తెలంగాణలో
# పటిష్టం చేయడమే లక్ష్యం

**● రాష్ట్రంలో రాబోయే ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తాం ● తెలంగాణలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ● పాల్గొన్న జనసేన రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని పటిష్టం చేయడమే తమ ప్రధాన కర్తవ్యం అని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జెండాను ఎదురవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో నేనా జనసేన పోటీ చేస్తుంది అన్నారు. జనసేనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ తాళ్లూరి రాము, ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్కే సాగర్,రాష్ట్ర నేతలు రాధారం రాజలింగం ,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జనసేన నాయకులు, వీర మహిళల సమక్షం లో పార్టీ జండా ఆవిష్కరించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 2014లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ నీ ప్రారంభించామని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూసే విధంగా పవన్ కళ్యాణ్ విధానాలు ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమం లో వివిధ జిల్లా, గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్ కార్పొరేషన్ డివిజన్ జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# రప్పా రప్ప నరికేస్తాం అంటే కుదరదు

**● 12 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశామని వ్యాఖ్య ● ప్రజల కోసం పవన్ కళ్యాణ్ చేసిన త్యాగాల వల్లే అభివృద్ధి ● కూటమి ప్రభుత్వం ఉన్నంతకాలం వైసీపీ ఆటలు సాగవు ● జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ నాగబాబు వ్యాఖ్యలు**




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైసీపీ నేతలకు ఎమ్మెల్సీ కె. నాగబాబు ఘాటు హెచ్చరికలు చేశారు. "రప్ప రప్ప నరికేస్తాం" అని వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ, రప్ప రప్ప నరికడం అంటే రెండు ఉన్నవాటిలో ఒకటి కూడా మిగలకుండా పోతుందనే అర్థమని వ్యాఖ్యానించారు. అవకాశం వస్తే ప్రజల సమస్యలను కూడా అలాగే నరికేస్తారని భావిస్తున్నానని, దీనిని వైసీపీకి తన సూచనగా చెబుతున్నానని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు జనసేన పార్టీ జెండాను ఆవి ష్కరించారు. ఎచ్చెర్ల జనసేన పీఓసీ శ్రీ విశ్వక్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.జనసేన పార్టీ 12 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశామని, పవన్ కళ్యాణ్ ఎదుర్కొన్న సవాళ్లతో పోలిస్తే ప్రస్తుతం వస్తున్న బెదిరింపులు ఎంతమాత్రం కాదని అన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారని పేర్కొన్నారు.ఆ త్యాగాల ఫలితంగా ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు నిర్మాణం జరుగుతోందని చెప్పారు. 11 నియోజకవర్గాల్లో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వైసీపీ నేతలు వినియోగించకుండా దాదాపు 20 లక్షల మంది ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అసెంబ్లీకి కూడా రాకుండా ఉన్నారని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం, కూటమి పార్టీలు కలిసున్నంతకాలం వైసీపీ రాజకీయ ఆటలు కొనసాగవని, కూటమి ఐక్యత భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని నాగబాబు స్పష్టం చేశారు. జనసేనలో కార్యకర్తలకు ప్రాధాన్యం ఉన్నదని, ఉన్నత స్థాయిల్లో కూడా కార్యకర్తలకు అవకాశాలు కల్పించే సంస్కృతి ఉందని చెప్పారు.పీఠాపురం నియో జకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయానికి తాను పనిచేసే అవకాశం రావడం తనకు ఎప్పటికీ సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. అనకాపల్లి సీటును వదిలి పెట్టినందుకే ఆ అవకాశం లభించిందని అన్నారు.ప్రజలు ఇచ్చిన అధికారంతో గత రెండేళ్లలో గ్రామాల్లో ఫామ్ పాండ్లు, వాటర్ పాట్లు, డ్రైనేజ్ వ్యవస్థలు, రహదారులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అంబులెన్స్ వెళ్లేలా రహదారులు నిర్మించినట్లు పేర్కొన్నారు.అటవీ శాఖ మంత్రిగా పనిచేస్తూ పొలాలపై ఏనుగుల బెడదను తగ్గించడంతో పాటు ఎర్రచందనం అక్రమ రవాణాను కూడా నియంత్రించగలిగామని తెలిపారు.

ఉప్పాడ తీరప్రాంత గ్రామాలను రక్షించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని, అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని నాగబాబు వెల్లడించారు.

# ఏసీబీ కోర్టు ప్రస్తావించిన అంశాలను తప్పుపట్టిన హైకోర్టు

**● విచారణ పరిధిని దాటి వ్యవహరించిందని వెల్లడి ● ఏసీబీ కోర్టు ప్రస్తావించిన అంశాలను పక్కనపెడుతూ ఉత్తర్వులు**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్రెడ్డి బెయిల్ విచారణ పరిధిని దాటి మరీ ఏసీబీ కోర్టు వ్యవహరించిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇందులో ముఖ్యంగా ఏసీబీ కోర్టు ప్రస్తావించిన అంశాలు దర్యాప్తునకు ఆటంకంగా ఉన్నాయని పేర్కొంది. వీటన్నింటిని పూర్తిగా పక్కనపెడుతూ ఉత్తర్వులివడమేంటని హైకోర్టు ప్రశ్నించింది. అయితే మిథున్రెడ్డి బెయిల్ రద్దు చేసేందుకు మాత్రం హైకోర్టు నిరాకరించింది.

లిక్కర్ స్కాం కేసులో నిందితుడు, వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్రెడ్డికి బెయిల్ మంజూరు విషయంలో విజయవాడ ఏసీబీ కోర్టు ప్రస్తావించిన కొన్ని అంశాలను హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ప్రధానంగా ఏసీబీ కోర్టు తీర్పులో ప్రస్తావించిన అంశాలకు సంబంధించిన విషయాలు కేసు దర్యాప్తునకు ఆటంకాన్ని కలిగించే విధంగా ఉన్నాయని భావించింది. అంతేకాకుండా బెయిల్ పిటిషన్ను తేల్చే విషయంలో ఈ ముఖ్యాంశాలను ప్రస్తావించవలసిన ఆవశ్యకత లేదని తేల్చి చెప్పింది.

అభ్యంతరం వ్యక్తం చేసిన హైకోర్టు : మిథున్రెడ్డి బెయిల్ విచారణ పరిధిని దాటుకుని మరీ ఏసీబీ కోర్టు వ్యవహరించిందని హైకోర్టు తెలిపింది. అంతేకాకుండా మిథున్రెడ్డి లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ఇంకా పూర్తికాలేదనీ, అదే విధంగా మిథున్రెడ్డి వ్యవహారంలో అభియోగపత్రాన్ని కూడా దాఖలు చేయలేదని తెలియజేసింది. దీని ప్రకారం ఏసీబీ కోర్టు బెయిల్కు సంబంధించి ఉత్తర్వుల్లో ప్రస్తావించిన ప్రధాన విషయాలు, అభిప్రాయాలను పక్కనపెడుతున్నట్లుగా పేర్కొంది. అయితే మద్యం కుంభకోణం కేసులో నిందితుడు మిథున్రెడ్డికి గత సంవత్సరం సెప్టెంబర్ 29వ తేదీన విజయవాడలో ఏసీబీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం గమనార్హం.

ముఖ్యమైన అంశాలిలా!

ఈ సందర్భంగా మిథున్రెడ్డి బెయిల్ను రద్దు చేయాలని కోరుతూ సిట్ హైకోర్టులో పిటిషన్ను దాఖలు చేసింది. అయితే సిట్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, సిద్ధార్థ అగర్వాల్ వాదనలను వినిపించింది. దీనికితోడు ప్రస్తావించిన ప్రధాన అంశాలు దర్యాప్తు మొత్తాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నాయని హైకోర్టు వెల్లడించింది. ఇప్పటిదాకా సాంకేతికపరమైన ఆధారాలు, అదే విధంగా గూగుల్ టేక్ అవుట్ వివరాలు, వాంగ్మూలాలను ప్రధాన సాక్ష్యాలుగా పరిగణించలేమని ఏసీబీ కోర్టు తెలిపిందని హైకోర్టు వివరించింది.అంతేకాకుండా దర్యాప్తుపై దీని ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని హైకోర్టు అభిప్రాయపడింది. దీని ప్రకారం ఏసీబీ కోర్టు తీర్పులో ప్రస్తావించిన అంశాల ద్వారా లిక్కర్ కేసులో మిగిలినటువంటి నిందితులు బెయిల్ పొందేటటువంటి ప్రమాదం ఉందని వాదనలను వినిపించారు. ఈ కేసులో దర్యాప్తు అనేది పూర్తి కాకపోయినా సరే పూర్తయినట్లు మిథున్రెడ్డికి బెయిలిస్తున్నట్లు తెలిపింది. దీంతో ఏసీబీ కోర్టు తీరు తీవ్ర విస్మయానికి గురిచేస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అభిప్రాయపడింది.

పాక్షికంగానే అనుమతి : మిథున్రెడ్డి లిక్కర్ స్కాం కేసులో ప్రధానంగా ప్రస్తావించినటువంటి అంశాల అమలును నిలిపివేయాలని హైకోర్టు న్యాయవాదులు కోరారు. అందుకుగాను మిథున్రెడ్డి బెయిల్ను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. దీనికి సంబంధించి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.వైఎస్సార్సీపీ తరఫున కీలకంగా పని చేసిన రాజ్ కెసిరెడ్డితో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి తదితరులు ఈడీ పెట్టిన కేసులో ఉన్నారు. సిట్ నమోదు చేసిన మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్రెడ్డి ఏ4గా ఉన్నారు. ఆయన గతేడాది జులైలో అరెస్టయ్యారు. ఈయనే ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి.మిథున్రెడ్డి ప్రస్తుతం బెయిలు పై ఉన్నారు. నూతన మద్యం విధానం ముసుగులో జగన్ ప్రభుత్వం హయాంలో వైఎస్సార్సీపీ ముఠా సాగించిన దోపిడీకి కుట్ర, అమలుకు ఏర్పాట్లు, ముఠా సభ్యులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయడంలో మాస్టర్ మైండ్ మిథున్రెడ్డే అని సిట్ దర్యాప్తులో గుర్తించింది.

# ఉత్తర అమెరికా

### ప్రత్యేక ప్రతినిధిగా కోమటి జయరాం

**● బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత చేతుల మీదుగా సన్మానం ● ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియామకంపై అభినందనలు ● రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమించిన జయరాం కోమటి గారికి ఆత్మీయ అభినందన సభలో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత జయరాం కోమటిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఉత్తర అమెరికాలో ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులు, అవకాశాలు తీసుకురావడంలో జయరాం కోమటి గారు కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని జయరాం కోమటి గారికి అభినందనలు తెలిపారు. ఆయనకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# తప్పుడు ప్రచారం వల్లే గందరగోళం


**● అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు ● మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో సమస్యలు ఉత్పన్నం కాకుండా యాక్షన్ టీంను ఏర్పాటు చేశామని మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొనగా, మంత్రి నాదెండ్ల మనోహర్ జూమ్లో పాల్గొన్నారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాలో కొంత ఇబ్బంది ఏర్పడుతోందని మంత్రులు తెలిపారు. కానీ, రాష్ట్రంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా యాక్షన్ టీమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇండియాలో గ్యాస్ ప్రొడక్షన్ను పెంచిందన్నారు. హాస్పిటల్స్, హాస్టల్స్కు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడా ఎఫెక్ట్ కాకుండా చూస్తున్నామని మంత్రులు వెల్లడించారు. ప్రజలు గ్యాస్ రాదేమోనని ఆందోళనతో 70 - 80 శాతం ముందస్తు బుకింగ్లు చేస్తున్నారని మంత్రులు వివరించారు. అందువల్ల అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల వరకు బుకింగ్ సమయం పడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామాల్లో డబుల్ సిలిండర్ విధానం 32 రోజుల్లో సప్లై చేస్తున్నారని చెప్పారు.

ఆయిల్ కంపెనీల ప్రతినిధులకు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే ఊరుకోమని సీరియస్ వార్నింగ్ ఇచ్చామని తెలిపారు. ఓటీపీ లేకుండా సిలిండర్ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆల్టర్నేటివ్ సప్లై చైన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు. హోటల్స్ను రొటేషన్ పద్ధతిలో ఓపెన్ చేయాలని అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారన్నారు. టైమింగ్స్ తగ్గించడం కూడా దీనిలో భాగమని చెప్పారన్నారు. గతంలో చంద్రబాబు చెప్పిన పైప్డ్ గ్యాస్ ఇప్పుడు నగరాల్లో వరంగా మారిందని అన్నారు.

ఎక్కడైనా సిలిండర్ బుకింగ్ ఆన్లైన్లోనే జరగాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేయాలని ఆయిల్ కంపెనీలకు సూచించామని మంత్రులు తెలిపారు. ప్రజల నష్టం, కష్టాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో బొగ్గుతో నడిపే బట్టీలు తిరిగి ప్రారంభిస్తున్నామని హోటల్ యజమానులు చెబుతున్నారని అన్నారు. స్టాండర్డ్ మెనూ ప్రకారం సర్వ్ చేయాలని చాలా హోటల్స్ నిర్ణయించాయని వివరించారు. అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దేవాలయాల్లో ప్రసాదాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్ ఏర్పడుతోందని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు హెచ్చరికలు జారీ చేశారు.




# మన్యం కొండల్లో కాఫీ విప్లవం !

● అరకు తర్వాత ప్రపంచ మార్కెట్ వైపు మన్యం కాఫీ ● అడవిలో పరిమళం,మన్యం కాఫీతో ఆర్థిక స్వావలంబన ● పర్వతాల నుంచి ప్రపంచానికి కొత్త బ్రాండ్ దిశగా మన్యం కాఫీ ● సాంప్రదాయ పంటలకు గుడ్బై, కాఫీతో గిరిజనుల జీవనోపాధి మార్పు ● గిరిజన రైతుకు గ్లోబల్ డ్రీమ్ కాఫీతో సాధ్యమే ● సువాసనతో సుసంపన్నం, మన్యం గ్రామాల్లో కాఫీ సంచలనం ● అడవుల మధ్య ఆర్థిక అభివృద్ధి, మన్యం కాఫీ సాగు వేగం ● గిరిజన అభివృద్ధి లక్ష్యంగా చంద్రబాబు సమక్షంలో 21 సంస్థలతో ఒప్పందాలు ● ఏజెన్సీలో హోమ్‌స్టేల ఏర్పాటుకు ముందుకొచ్చిన ఓయో ● అమెరికాలో జీసీసీ ఉత్పత్తుల విక్రయానికి కీలక ఎంఓయూ



అర్. శ్రీనివాస నాయక్, ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : మన్యం గిరిజన గ్రామాల్లో ఇప్పుడు కొత్త సువాసన పరుస్తోంది. అది కేవలం ప్రకృతి పరిమళం కాదు...కాఫీ పంటతో వస్తున్న ఆర్థిక వికాసం. పార్వతీపురం, మన్యం జిల్లాల పరిధిలోని పర్వత ప్రాంత గ్రామాల్లో కాఫీ సాగు వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా పచ్చిపెంట, సాలూరు, మక్కువ మండలాల గిరిజన గ్రామాల్లో రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా కాఫీ సాగుపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే అరకు లోయ కాఫీ ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. అక్కడి విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మన్యం ప్రాంత రైతులు కూడా ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వం, ఐటీడీఏ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ, సాంకేతిక శిక్షణ, మార్కెటింగ్ సహాయం అందిస్తున్నారు. కాఫీ సాగు వల్ల ఆదాయం పెరుగుతుందని, స్థిరమైన ఉపాధి లభిస్తుందని. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉండటంతో మంచి ధర లభించే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అడవుల మధ్య సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల మన్యం కాఫీకి ప్రత్యేక రుచి, సువాసన ఉంటుందని నిపుణులు అంటున్నారు. రాబోయే సంవత్సరాల్లో మన్యం కాఫీ కూడా అరకు కాఫీలా బ్రాండ్గా నిలుస్తుందనే ఆశతో గిరిజన రైతులు ముందుకు సాగుతున్నారు.

రాష్ట్రంలో కాఫీ సాగు విస్తరిస్తోంది. అడవుల మధ్య ఉన్న గిరిజన గ్రామాల్లో ఇప్పుడు ఆర్థిక అభివృద్ధికి కొత్త మార్గం కనిపిస్తోంది. కొత్త ప్రాంతాలు సైతం సాగు విస్తరణ పరిధిలోకి వస్తున్నాయి. అరకు తర్వాత పార్వతీపురం, మన్యం జిల్లాల్లో గిరిజనులు ఈ వృత్తిలోకి వస్తున్నారు. జిల్లాలోని పాచిపెంట మండలం, శతాభి,పచ్చిపెంట, మక్కువ, సాలూరు తదితర ప్రాంతాల్లో సాంప్రదాయ పంటల స్థానంలో కాఫీ సాగు వేగంగా విస్తరిస్తూ గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఉపాధిని అందిస్తోంది. అడవులకు అనుకూలమైన వాతావరణం, చల్లని పర్వత ప్రాంతాలు కాఫీ సాగుకు అనువుగా ఉండటంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం, ఐటీడీఏ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ, సేంద్రియ పద్ధతులపై శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు అందిస్తున్నాయి. ఇప్పటికే అరకు లోయ కాఫీ దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. అదే తరహాలో మన్యం కాఫీకి కూడా ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు కృషి చేస్తున్నారు. కాఫీ పంట వల్ల గిరిజన రైతులకు సంవత్సరానికి మంచి ఆదాయం వస్తోందని స్థానికులు చెబుతున్నారు. అడవుల మధ్య సేంద్రియంగా పండుతున్న కాఫీకి ప్రత్యేక రుచి, సువాసన ఉండటంతో భవిష్యత్తులో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన్యం పర్వతాల్లో మొదలైన ఈ కాఫీ ప్రయాణం, గిరిజన కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు దారి చూపుతూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది.

కొత్త కాఫీ హబ్గా ఏపీ : ప్రపంచ వ్యాప్తంగా సువాసన, ప్రీమియం నాణ్యతతో గుర్తింపు పొందిన అరకు కాఫీకి సమానంగా ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలోనూ కాఫీ సాగు వేగంగా విస్తరిస్తోంది. గిరిజన ప్రాంతాలైన పాచిపెంట మండలంలోని శతభి, చిల్లమామిడి, టంగ్లాం, గరిసిగూడ వంటి కొండ గ్రామాల్లో కాఫీ తోటలు విస్తృతంగా పెరుగుతున్నాయి. కొండ మార్గాల్లో ప్రయాణించే వారికి తాజా కాఫీ తోటల సువాసన ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అరకు కాఫీ నాణ్యతను జాతీయ స్థాయిలో ప్రశంసించిన తర్వాత, రాష్ట్రంలో కాఫీ సాగుపై మరింత దృష్టి పెరిగింది. అదే ప్రేరణతో మన్యం జిల్లాలోనూ కాఫీ సాగు విస్తరణకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ప్రోత్సాహం అందిస్తున్నాయి.

గిరిజనులకు ఆదాయ వనరు : ఇప్పటివరకు సంప్రదాయ పంటల పై ఆధారపడ్డ గిరిజన రైతులు కాఫీ సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. తక్కువ నీటితో, కొండ ప్రాంతాలకు అనుకూలంగా ఉండే ఈ పంట వారికి స్థిరమైన ఆదాయం అందిస్తోంది. సహకార సంఘాల ద్వారా నేరుగా మార్కెటింగ్ చేసే అవకాశాలు పెరగడంతో మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతోంది.మన్యం కాఫీని ప్రత్యేక బ్రాండ్గా నిలబెట్టే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రాసెసింగ్ యూనిట్లు, డ్రైయింగ్ యార్డులు ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో "మన్యం కాఫీ" పేరుతో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న లక్ష్యం ఉందని అధికారులు చెబుతున్నారు.

అరకు కాఫీతో పోలిక : అరకు ప్రాంతం లాగే మన్యం కొండలు కూడా వాతావరణపరంగా అనుకూలంగా ఉండటంతో రుచి, సువాసన పరంగా మంచి ఫలితాలు వస్తున్నాయి. అయితే నాణ్యత, బ్రాండింగ్, ఎగుమతుల పరంగా ఇంకా ముందడుగు వేయాల్సి ఉంది. కాఫీ తోటల మధ్య పర్యాటక అభివృద్ధికి అవకాశాలు కనిపిస్తున్నాయి. హిల్ టూరిజం, కాఫీ టేస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఇది గిరిజన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుంది. పార్వతీపురం మన్యం జిల్లా కాఫీ సాగులో మరో ప్రధాన కేంద్రంగా ఎదిగే సూచనలు కనిపిస్తున్నాయి. సరైన ప్రోత్సాహం, మార్కెటింగ్ మద్దతు, బ్రాండ్ గుర్తింపు లభిస్తే మన్యం కూడా అరకు తరహాలో అంతర్జాతీయ మార్కెట్లో స్థానం సంపాదించే అవకాశముంది. గిరిజనుల జీవనోపాధిని మార్చుతున్న ఈ కాఫీ విప్లవం.. మన్యం ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్లో మరో ప్రముఖ కాఫీ హబ్గా నిలబెట్టగలదా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

ఏజెన్సీలో 1989 నుంచి కాఫీ తోటల పెంపకం

గిరిజనులు పోడు వ్యవసాయంపై ఆధారపడి అడవులను నాశనం చేయకుండా ఉండేందుకు గానూ 1989లో కాఫీ సాగును ప్రభుత్వం గిరిజనులకు పరిచయం చేసింది. దీంతో 1989 నుంచి 2002 వరకు కేవలం 32,072 ఎకరాల్లో మాత్రమే కాఫీ తోటలు అభివృద్ధి జరగ్గా, 2003 నుంచి 2008 వరకు 64,265 ఎకరాల్లో కాఫీ తోటలు వేశారు. ఆ తరువాత 2009లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా కాఫీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాయి. దీంతో 2009 నుంచి 2016 వరకు 61,684 ఎకరాల్లో, 2016 నుంచి ఇప్పటి వరకు 84 వేల ఎకరాల్లో కాఫీని అభివృద్ధి చేశారు. ఈ లెక్కన 1989 నుంచి 2024 వరకు ఏజెన్సీ వ్యాప్తంగా 2 లక్షల 42 వేల 21 ఎకరాల్లో కాఫీ తోటలున్నాయి. ఆయా తోటల ద్వారా 2 లక్షల 36 వేల 618 మంది గిరిజన కాఫీ రైతులు లబ్ది పొందుతున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇవి కాకుండా గిరిజన రైతులు స్వయంగా తమ వారసత్వ భూముల్లో వేసుకున్న సుమారుగా 30 వేల ఎకరాలు కలిపి మొత్తం ఏజెన్సీ వ్యాప్తంగా ప్రస్తుతం 2 లక్షల 72 వేల ఎకరాల్లో కాఫీ తోటలున్నాయి. అయితే వాటిలో సుమారుగా 1 లక్షా 52 వేల ఎకరాల్లో ఏడాదికి 80 వేల టన్నుల కాఫీ పండ్ల దిగుబడి వస్తుందని అంచనా. దీంతో సుమారుగా 15 వేల టన్నుల క్లీన్(పార్చిమెంట్) కాఫీ గింజలు ఉత్పత్తి అవుతున్నది. ఏడాదికి ఒక ఎకరం కాఫీ తోటతో సుమారుగా రూ.40 నుంచి 50 వేలు ఆదాయం సమకూరుతున్నది. దీంతో కాఫీ తోటల పెంపకంపై గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నారు. అలాగే సేంద్రియ పద్ధతిలో కాఫీ ఉత్పత్తి జరగడంతో ఇక్కడ ఉత్పత్తి చేసే కాఫీ గింజలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లోనూ గిరాకీ ఉంది.

మరో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు

ఏజెన్సీలో కాఫీ సాగును రానున్న ఐదేళ్లలో లక్ష ఎకరాలకు విస్తరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. 2031 నాటికి రాష్ట్రాన్ని దేశంలో కాఫీ సాగులో రెండో స్థానంలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షేడ్ ప్లాంటేషన్ విధానంలో సాగును ప్రోత్సహిస్తూ, రైతులకు ఉచిత మొక్కలు, శిక్షణ అందిస్తారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం రూ.202 కోట్లను కేటాయించింది. ప్రస్తుతం పాడేరు ఐటీడీఏ పరిధిలోని చింతపల్లి, అరకు వ్యాలీ, పాడేరు ప్రాంతాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారు. రానున్న ఐదేళ్లలో భారీ సంఖ్యలో రైతుల్ని కాఫీ సాగు కోసం ప్రోత్సహించి మరో లక్ష ఎకరాల్లో ఈ పంటను విస్తరించనున్నారు.ఇది కాకుండా కాఫీ పంట పునరుద్ధరణ కింద 75 వేల ఎకరాల్లో సాగును చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 202 కోట్లు. కాఫీ సాగులో ప్రస్తుతం దేశంలో కర్ణాటక, కేరళ తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. 2031 నాటికి సాగును విస్తరింపజేసి, తద్వారా రాష్ట్రాన్ని రెండో స్థానంలో నిలపాలన్నది ప్రభుత్వ లక్ష్యం.కొత్తగా లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరించడానికి ప్రభుత్వం సిద్ధమైన తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తం లక్ష ఎకరాల సాగులో.. 60 వేల ఎకరాల్లో షేడ్ ప్లాంటేషన్ విధానంలో కాఫీ సాగు చేయనున్నారు. మిగిలిన 40 వేల ఎకరాల్లో కూడా ఇదే పద్ధతిలో కాఫీ సాగుపై రైతులకు శిక్షణ ఇస్తారు. కారణం కాఫీ పంటకు సూర్యరశ్మి నేరుగా తాకకూడదు, నీడలోనే సాగు చేయాలి. అందుకే ఈ షేడ్ ప్లాంటేషన్ విధానాన్ని ఎంచుకున్నారు. దీంతో పాటు పాడేరు ఏజెన్సీ పరిధిలో రానున్న ఐదేళ్లలో 75 వేల ఎకరాల్లో కాఫీ పంటను పునరుద్ధరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉత్పత్తి తగ్గి ఆదాయం పడిపోయిన రైతుల పొలాల్లో ఈ పునరుద్ధరణ చర్యలు చేపడతారు. ఏటా 15 వేల ఎకరాల్లో పునరుద్ధరణ చేపట్టాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది.కాఫీ సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎకరాకు 1000 కాఫీ మొక్కలను ఉచితంగా అందిస్తుంది. ఒక రైతు గరిష్ఠంగా 5 ఎకరాల వరకు కాఫీ సాగు చేసుకోవచ్చు. మొక్కలు నాటిన ఏడేళ్లకు కాఫీ ఉత్పత్తి మొదలవుతుంది. ఆ తర్వాత ఎకరాకు రూ. 25 వేల వరకు ఆదాయం వస్తుందని అంచనా. ఈ ఆదాయం 40-50 ఏళ్ల పాటు స్థిరంగా ఉంటుంది. కాఫీతో పాటు అంతర పంటలను కూడా సాగు చేయవచ్చు.



అంతర్జాతీయ స్థాయికి అరకు కాఫీ..

ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీకి మరింత బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడమే కాకుండా, ఆదివాసీల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మొత్తం 21 ఒప్పందాలు జరిగాయి.వీటిలో అత్యంత కీలకమైనది, ప్రముఖ కార్పొరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థతో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చేసుకున్న ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ఆర్గానిక్ అరకు కాఫీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను టాటా స్వీకరించనుంది. ఇది అరకు కాఫీ ఖ్యాతిని కొత్త శిఖరాలకు చేర్చగలదని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, కాఫీ సాగును ప్రోత్సహించేందుకు ఐటీసీ సంస్థ పాడేరు ఐటీడీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే 4,010 హెక్టార్లలో కాఫీ సాగు చేస్తున్న ఐటీసీ, అదనంగా మరో 1,600 హెక్టార్లలో సాగును విస్తరించనుంది.గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఓయో హోమ్స్, హోమీ హట్స్ ముందుకొచ్చాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో హోమ్స్టేల అభివృద్ధి, నిర్వహణ కోసం ఈ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. దీని ద్వారా పర్యాటకులకు మెరుగైన వసతి సౌకర్యాలు లభించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా లబ్ధి చేకూరనుంది.ఏపీ గిరిజనోత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్కు పరిచయం చేసే లక్ష్యంతో అమెరికాకు చెందిన హాతీ సర్వీసెస్ ఎల్ఎల్సీ సంస్థతో జీసీసీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికాలో జీసీసీ రిటైల్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా గిరిజన ఉత్పత్తుల విక్రయానికి ట్రైఫెడ్తో కలిసి జీసీసీ రిటైల్ షోరూమ్లను ఏర్పాటు చేయనుంది.ఇవే కాకుండా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర రబ్బరు బోర్డు, చింతపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సబ్ కో సంస్థ, పసుపు ప్రాసెసింగ్ కోసం ఎక్విప్ సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాలన్నీ గిరిజనులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపరచడం, వారి ఉత్పత్తులకు సరైన ధర కల్పించడం, పర్యాటక రంగం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా జరిగాయి.

## సూపర్ సిక్స్ హామీల అమలుతో చరిత్ర

● సీఐఐ సమావేశంలో 13 లక్షల కోట్ల పెట్టుబడులు
● 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
● మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఎన్నికల హామీలలో దాదాపు 95 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించామని ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీలను వేగంగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చామని చెప్పారు. దేశానికి సాంకేతికతను పరిచయం చేసి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు. ఆలోచనల వేగంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ సమావేశంలోనే సుమారు 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని ఉండవల్లి శ్రీదేవి విమర్శించారు. మద్యం నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం మద్యం బ్రాండ్లతో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడారని ఆరోపించారు. వేల కుటుంబాల్లో చీకటి నింపారని, వేలాది మహిళలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. సుమారు 33 వేల కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు.

ఇళ్ల స్థలాల పేరుతో నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో స్థలాలు ఇచ్చి భారీ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణానికి 3 లక్షల రూపాయలు ఇస్తోందని, భవిష్యత్తులో 5 లక్షల రూపాయలు ఇవ్వాలనే ప్రణాళిక ఉందన్నారు. గతంలో అమ్మ ఒడి పథకం కేవలం 42 లక్షల మందికే పరిమితమైందని, ఇప్పుడు తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మందికి సహాయం అందుతోందని తెలిపారు. పథకాల అమలులో అక్రమాలు ఎలా చేయాలో వైసీపీకి బాగా తెలుసని ఆమె విమర్శించారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తోందని తెలిపారు. పింఛన్ల విషయంలో కూడా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను 7 వేల రూపాయలకు పెంచిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో సంవత్సరానికి 20 వేల రూపాయలు జమ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతల్లో కలిపి 8,853 కోట్ల రూపాయలు రైతులకు అందించామని వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతిరోజూ సుమారు 7 లక్షల మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఇప్పటివరకు 43 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని తెలిపారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. పేదలకు అన్నం అందించే అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 205 కేంద్రాల్లో ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మిస్తూ డోలి మోతలను నివారించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందించామని, రేషన్ సరుకుల్లో మిల్లెట్లు, కందిపప్పు కూడా అందిస్తూ పోషకాహారం కల్పిస్తున్నామని వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ పెంచి సుమారు 5 వేల మందిని పదోన్నతి కల్పించామని చెప్పారు. ఒకటే రాజధాని భావనతో అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు సుమారు 85 శాతం పూర్తయ్యాయని, ఈ ఏడాదిలో వెలిగొండ, వచ్చే ఏడాదిలో పోలవరం ప్రారంభించే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని ఉండవల్లి శ్రీదేవి తెలిపారు.

### అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డుకు

## తొలగని అడ్డంకులు

● భూసమస్య పరిష్కారం కాకపోవడంతో నిర్మాణం ఆలస్యం
● పట్టించుకోని మంత్రి నారాయణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అమరావతి రాజధాని అభివృద్ధిలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డుకు అడ్డంకులు ఇంకా తొలగలేదు. ముఖ్యంగా ఉండవల్లి ప్రాంతంలో అవసరమైన కొంత భూమి ఇప్పటికీ ల్యాండ్ పూలింగ్‌కు రాకపోవడంతో రహదారి నిర్మాణం పూర్తి స్థాయిలో ముందుకు సాగడం లేదు. దీంతో అమరావతి ప్రాంతంలో కీలక మౌలిక వసతుల పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా తుళ్లూరు ప్రాంతం నుంచి ఉండవల్లి వరకు సీడ్ యాక్సెస్ రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ రహదారి ద్వారా రాజధాని ప్రాంతాన్ని జాతీయ రహదారులతో అనుసంధానం చేయడం, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా ఉంది. రాజధాని ప్రాంతానికి వచ్చే ప్రధాన ప్రవేశ మార్గంగా ఈ రహదారి కీలకంగా భావిస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణానికి 2014లో ప్రారంభమైన భూసేకరణ ప్రక్రియలో 29 గ్రామాల నుంచి సుమారు 34 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో ప్రభుత్వం సేకరించింది. ఈ విధానంలో రైతులు స్వచ్ఛందంగా భూములను ప్రభుత్వానికి ఇచ్చి, ప్రతిగా అభివృద్ధి చేసిన నివాస మరియు వాణిజ్య స్థలాలు, వార్షిక భృతి వంటి ప్రయోజనాలు పొందే విధంగా ప్రణాళిక రూపొందించారు. అయితే సీడ్ యాక్సెస్ రోడ్డుకు అవసరమైన కొంత భూమి ఉండవల్లి ప్రాంతంలో ఇంకా అందుబాటులోకి రాలేదు. సుమారు 4 ఎకరాలు 5 సెంట్ల భూమి ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వడంపై కొంతమంది రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా రహదారి నిర్మాణంలో ఒక భాగం ఇంకా పూర్తికాకుండా నిలిచిపోయింది. 2019 తర్వాత అమరావతి అభివృద్ధి విషయంలో వచ్చిన అనిశ్చితి పరిస్థితులు కూడా రైతుల నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు అధికారులు చెబుతున్నారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతి అభివృద్ధి కొంతకాలం నిలిచిపోయిన నేపథ్యంలో కొంతమంది రైతులు తమ భూములను ఇవ్వడంలో వెనుకంజ వేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి అభివృద్ధి పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో సీడ్ యాక్సెస్ రోడ్డుకు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మిగిలిన భూసమస్యను పరిష్కరించేందుకు రైతులతో చర్చలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం రైతులకు స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను ఇవ్వాలని కోరుతూ ఒక గడువును కూడా నిర్ణయించింది. నిర్ణయించిన గడువులో రైతులు ముందుకు రాకపోతే భూసేకరణ చట్టం ప్రకారం భూములను స్వాధీనం చేసుకునే అవకాశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. సీడ్ యాక్సెస్ రోడ్ పూర్తికావడం అమరావతి రాజధాని అభివృద్ధికి ఎంతో కీలకం. ఈ రహదారి ద్వారా రాజధాని ప్రాంతానికి వేగవంతమైన రవాణా సౌకర్యాలు ఏర్పడటంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాణిజ్య కేంద్రాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. అందువల్ల సీడ్ యాక్సెస్ రోడ్డుకు సంబంధించిన భూసమస్యను త్వరగా పరిష్కరించి నిర్మాణాన్ని పూర్తి చేయడం ప్రభుత్వానికి ఒక ప్రధాన సవాలుగా మారింది. అధికారులు రైతులతో చర్చలు కొనసాగిస్తూ సమస్యను సానుకూలంగా పరిష్కరించే ప్రయత్నాలు చేస్తున్నారు.

పట్టించుకోని నారాయణ గతంలో భూ సమీకరణకు సమస్య ఎక్కడ వచ్చినా మంత్రి నారాయణ అక్కడి రైతులతో మాట్లాడి సమస్యను ఏదో విధంగా పరిష్కరించేవారు. కొన్ని గ్రామాల రైతులకు మంత్రి వ్యవహార శైలి నచ్చక పోవడంతో సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. దీంతో మధ్యేమార్గం కేంద్ర మంత్రి పెమ్మసానికి కూడ సీఎం బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి మంత్రి నారాయణ కొన్ని జఠిలమైన సమస్యల పరిష్కారానికి అంత ఆసక్తి చూపడం లేదు.

## ఎల్పీజీ సరఫరాలో ఇబ్బందులు లేవు

● బుకింగ్ చేసుకున్న అందరికీ గ్యాస్ వస్తుంది ● సిలిండర్ల బ్లాక్ మార్కెట్ అరికట్టాలని రాష్ట్రాలను కోరాం ● వాణిజ్య సిలిండర్ల విషయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం ● భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవని కేంద్ర ప్రభుత్వం మరోసారి తెలిపింది. సిలిండర్ల విషయంలో చాలామంది ఆందోళన చెందుతున్నారని, చాలామంది అవసరం లేకున్నా బుకింగ్ చేస్తున్నారని చెప్పింది. వాణిజ్య సిలిండర్ల విషయంలో రాష్ట్రాలతో మాట్లాడుతున్నామని, ప్రాధాన్య క్రమంలో సరఫరా చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి(మార్కెటింగ్, ఆయిల్ రిఫైనరీ) సుజాత శర్మ పలు వివరాలు వెల్లడించారు.

ఏపీలో వారి పై చర్యలు : "సిలిండర్ల బ్లాక్మార్కెట్ అరికట్టాలని రాష్ట్రాలను కోరాం. వాణిజ్య సిలిండర్ల విషయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఏపీ, బిహార్, కర్ణాటక, ఒడిశాలో వాణిజ్య సిలిండర్లు నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆస్పత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. సిలిండర్ల బుకింగ్ వ్యవధి పట్టణాల్లో 25, గ్రామాల్లో 45 రోజులుగా ఉంది. సిలిండర్ల బుకింగ్ ఫోన్, ఐవీఆర్ఎస్, ఇతర విధానాల్లో చేయవచ్చు. డిస్ట్రిబ్యూటర్ల వద్దకు వెళ్లి క్యూలో ఉండనక్కర్లేదు. సిలిండర్ల అందుబాటు మేరకు సరఫరా జరుగుతూనే ఉంది. బుకింగ్ చేసుకున్న అందరికీ గ్యాస్ వస్తుంది" అని సుజాత శర్మ తెలిపారు.

ఆ రెండు నౌకలు ఎప్పుడు వస్తాయంటే?

"పశ్చిమ గల్ఫ్‌ని హర్మూజ్ వద్ద 24 నౌకలు ఉన్నాయి. ఎల్పీజీ సరఫరా చేసే 2 నౌకలు హర్మూజ్ నుంచి బయలుదేరాయి. శివాలిక్, నందాదేవి నౌకల్లో ఎల్పీజీ తరలింపు జరుగుతోంది. రెండు నౌకలు ఈనెల 16, 17 తేదీల్లో ముంద్రా, కాండ్లా పోర్టులకు వస్తున్నాయి. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయి. నౌకల్లో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవు. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నాం. గడిచిన 24 గంటల్లో 30 మంది నావికులు స్వదేశానికి తరలివచ్చారు. పోర్టుల్లో సమస్యలు రాకుండా చూడాలని అధికారులను కోరాం" అని చెప్పారు.

ఆ తర్వాత శివాలిక్, నందాదేవి నౌకలు సుమారు 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో దేశానికి వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. మార్చి 16, 17 తేదీల్లో రావొచ్చని తెలిపారు. "పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారు. గత 24 గంటల్లో వారికి సంబంధించిన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. హర్మూజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్‌లో 24 భారతీయ జెండాతో కూడిన నౌకలు ఉన్నాయి. మొత్తం 611 మంది నావికులు ఉన్నారు" అని ఆయన చెప్పారు.

భారతీయ సిబ్బంది భద్రతను నిర్ధరించడానికి ఓడ యజమానులతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. "భారతీయ నౌకలు, అందులోని భారతీయ నావికుల పరిస్థితిని మంత్రిత్వ శాఖ, ముఖ్యంగా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), ఓడ యజమానులు, అర్పిఎస్ఎన్ ఏజెన్సీలు, భారత దౌత్య కార్యకలాపాల సమన్వయంతో నిశితంగా పర్యవేక్షిస్తోంది. గత 24 గంటల్లో, షిప్పింగ్ కమ్యూనికేషన్ సెంటర్ అయిన ఐ+ కామ్ 312 ఫోన్ కాల్స్, 460 ఈమెయిల్స్ను అందుకుంది. ఆ కమ్యూనికేషన్లు నావికులు, వారి కుటుంబ సభ్యులు, సముద్ర రంగంలోని ఇతర వాటాదారుల నుంచి వచ్చాయి. గత 15 రోజులను పరిశీలిస్తే, మాకు 2,500 కంటే ఎక్కువ ఫోన్ కాల్స్, సుమారు 5,000 ఈమెయిల్స్ వచ్చాయి, వీటన్నింటికీ తగిన విధంగా స్పందన ఇచ్చాం" అని ఆయన చెప్పారు.

## 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి

● తుళ్లూరు-తాడికొండ రోడ్డును పరిశీలించిన మంత్రి ● రోడ్డు బాగా దెబ్బతిందని ఫిర్యాదులు వచ్చాయి ● రాజధానిలో పనుల వల్ల భారీ వాహనాలు వెళ్తున్నాయి ● విజయవాడ, గుంటూరు నుంచి అమరావతికి కనెక్టివిటీ ● పురపాలకశాఖ మంత్రి పొంగులేటి నారాయణ

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :రాజధాని గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలు వాడీవేడిగా సాగాయి. తుళ్లూరు మండలం అనంతవరం, నెక్కల్లులో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ సభలలో రైతులు తమ సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. అనంతవరంలో గత కొంతకాలంగా గ్రామకంఠం సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కంఠం సమస్యలపై కమిటీ వేశామని నివేదిక రాగానే రైతులకు న్యాయం చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానికి వచ్చే రహదారులను ఆరు నెలల్లోగా రహదారి పూర్తి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. తుళ్లూరు నుంచి తాడికొండ వరకూ ఉన్న రోడ్డును ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. తాడికొండ నుంచి రాయపూడి రోడ్డు చాలా అధ్వానంగా ఉందన్నారు. రాజధానిలో జోరుగా పనులు సాగుతుండటంతో భారీ వాహనాల వల్ల రోడ్డు దెబ్బ తింటున్నాయని మంత్రి నారాయణ చెప్పారు. రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బీ శాఖ ఇప్పటికే టెండర్లు పూర్తి చేసిందని వివరించారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి ఆర్ అండ్ బీ శాఖ టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఆరు నెలల్లోగా రహదారి అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.మార్గ మధ్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాట్లు పనులు కూడా పరిశీలించారు. ఈనెల 16న 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. దీనికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరవుతారని చెప్పారు. తక్కువ సమయంలోనే విగ్రహ పనులు పూర్తి అయ్యేలా కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు దూండి రాకేశ్కు అభినందనలు తెలిపారు.రాజధాని అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ లేఔట్ల డెవలప్మెంట్, ఇతర భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.




## సైబర్ నేరాలపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పోలీసు అధికారుల నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సిఐడీ, విట్ ఏపీలు సంయుక్తంగా సైబర్ పరిశుభ్రతపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించాయి. మార్చి 10 నుంచి 14 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాల స్వరూపం వేగంగా మారుతున్న నేపథ్యంలో పోలీసు అధికారులకు నిరంతర శిక్షణ అవసరమని సీఐడీ అధిపతి రవి శంకర్ అయ్యనార్ తెలిపారు. కార్యక్రమాన్ని మిశ్రమ విధానంలో నిర్వహించారు. మొదటి మూడు రోజులు అంతర్జాలం ద్వారా, చివరి రెండు రోజులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రత్యక్షంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు సీఐడీకి చెందిన సుమారు 107 మంది అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడం, డిజిటల్ దర్యాప్తు సామర్థ్యాలను మెరుగుపరచడం, సైబర్ పరిశుభ్రత పద్ధతులను అమలు చేయడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ ప్రారంభ సమావేశంలో డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు చెందిన తేజా చింతలపాటి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ ముప్పులు, వాటి నివారణలో చట్ట అమలు సంస్థల పాత్ర, సైబర్ పరిశుభ్రత పద్ధతుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు


శిక్షణలో అధునాతన సైబర్ నేరాలు, నిరంతర బెదిరింపులు, సైబర్ ప్రమాద నిర్వహణ, పరికర భద్రత, నకిలీ దృశ్యాల గుర్తింపు వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక తరగతులు నిర్వహించారు.

## చమురు సుంకాల సెగ!

భారతదేశంలో గడిచిన కొన్ని దశాబ్దాలుగా ప్రేమ, శృంగారం పట్ల సామాజిక దృక్పథం వేగంగా మారుతోంది, ఒకప్పుడు నాలుగు గోడల మధ్య మాత్రమే పరిమితమైన వ్యక్తిగత విషయాలు నేడు బహిరంగ చర్చ లకు దారితీస్తున్నాయి. పట్టణీకరణ పెరగడం, యువతలో పాశ్చాత్య జీవ నశైలి పట్ల ఆసక్తి కలగడం వల్ల డేటింగ్ సంస్కృతి సాధారణ విషయంగా మారిపోయింది. స్మార్ట్‌ఫోన్ల విప్లవం, ఇంటర్నెట్ లభ్యత వల్ల విదేశీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు ప్రతి ఇంటికి చేరుకున్నాయి, దీనివల్ల లైంగిక తపై ఉన్న పాత ఆలోచనలు క్రమంగా సడలుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో యువతతమ భావాలను స్వేచ్ఛగా పంచుకోవడానికి ఇష్టపడు తున్నారు, ఇది సమాజంలోని సంప్రదాయ కట్టుబాట్లను సవాలు చేస్తోం ది.ఈ మార్పులకు ప్రధాన కారణాల్లో ఆర్థిక స్వతంత్రత కూడా ఒకటి, ఉద్యోగాల నిమిత్తం యువతీ యువకులు సొంత ఊర్లను వదిలి నగరా లకు రావడం వల్ల వారిపై కుటుంబ నియంత్రణ లేదా పర్యవేక్షణ తగ్గిపో తోంది.విద్యావంతులైన యువత తమ భాగస్వామిని ఎంచుకునే విషయం లో సొంత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు, దీనివల్ల కుల మతాల పట్టింపులు లేని ప్రేమ సంబంధాలు పెరుగుతున్నాయి. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లు లేదా పెళ్లికి ముందే శృంగారం వంటి అంశాలు గతంలో నిషేధి త అంశాలుగా ఉండేవి, కానీ ప్రస్తుత కాలంలో మెట్రో నగరాల్లో వీటిని ఒక వ్యక్తిగత ఎంపికగా చూసే ధోరణి మొదలైంది. మార్కెట్ శక్తులు కూడా గ్లోబలైజేషన్ పేరుతో శృంగారాన్ని ఒక వ్యాపార వస్తువుగా మార్చ డం, ప్రకటనల్లో దీనిని ప్రముఖంగా చూపించడం కూడా సామాన్యుల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తోంది.ప్రస్తుత కాలంలో బహిరంగ ప్రదేశాల్లో శృంగార కార్యకలాపాలకు పాల్పడటం వంటి ఘటనలు పెరుగుతుండటం సామాజిక ఆందోళనకు దారితీస్తోంది. గతంలో ముం బైలోని మెరైన్ డ్రైవ్ వంటి అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఒక విదేశీ యుడు, ఒక భారతీయ మహిళ నడిరోడ్డుపై ఉన్న డివైడర్ మీద అందరూ చూస్తుండగానే శృంగారంలో పాల్గొన్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చుట్టూ జనం ఉన్నా, వాహనాలు తిరుగుతున్నా లెక్కచేయ కుండా ప్రవర్తించిన తీరు అప్పట్లో పోలీసులను సైతం విస్మయానికి గురిచేసింది. ఇలాంటి ఘటనలు పెరగడం వల్ల బహిరంగ ప్రదేశాల భద్ర త, నైతికతపై తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. సామాజిక మాధ్యమా ల ప్రభావం వల్ల యువత వ్యక్తిగత గోప్యత కంటే స్వేచ్ఛకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని దీని ద్వారా అర్థమవుతోంది.కేవలం బహిరంగ ప్రదేశాల్లోనే కాకుండా నివాస ప్రాంతాల్లో కూడా ఇరుగుపొరుగు మధ్య ఇలాంటి విషయాలపై ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఇటీవల బెంగళూ రులో జరిగిన ఒక సంఘటనలో ఒక నూతన దంపతులు తమ పడకగది కిటికీలు తెరిచి ఉంచి శృంగారంలో పాల్గొనడం పక్కనే ఉన్న ఇంటి మహి ళకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా ఆ దంపతులు ఆమెను బెదిరించడం, చివరికి పోలీసు కేసుల వరకు వెళ్లడం మనం చూశాం. ఇలాంటి పరిస్థితులు సమాజంలో వ్యక్తిగత స్వేచ్ఛకు, సామాజిక మర్యాదలకు మధ్య ఉన్న సన్నని గీతను ప్రశ్నిస్తున్నాయి. తమ వ్యక్తిగత జీవితం ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదనే కనీస బాధ్యతను విస్మరించడం వల్ల సంప్రదాయవా దులకు, ఆధునిక ఆలోచనాపరులకు మధ్య దూరం పెరుగుతోంది. సమాజంపై దీని ప్రభావం మిశ్రమంగా కనిపిస్తోంది, ఒకవైపు వ్యక్తుల స్వేచ్ఛ పెరిగినట్లు అనిపించినా మరోవైపు కుటుంబ వ్యవస్థలో కొన్ని చిక్కులు వస్తున్నాయి. పాత తరానికి, కొత్త తరానికి మధ్య ఉన్న ఈ ఆలోచనా వ్యత్యాసం వల్ల కుటుంబాల్లో తరచూ ఘర్షణలు చోటు చేసుకుం టున్నాయి. భారతీయ సంస్కృతిలో వివాహం అనేది ఒక పవిత్ర బంధంగా భావించబడుతుంది, కానీ పాశ్చాత్య ధోరణుల వల్ల ఆ బంధం పట్ల గౌరవం తగ్గి విడాకుల సంఖ్య పెరుగుతోందని కొందరు సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శృంగారం పట్ల బహిరంగ చర్చలు జరగడం వల్ల లైంగిక అవగాహన పెరిగి కొన్ని అనర్థాలు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, అది హద్దులు దాటినప్పుడు సామాజిక విలువల పతనం సంభవించే ప్రమాదం కూడా ఉంది.సాంస్కృతిక మరియు సామాజిక నిర్మాణంపై ఈ ధోరణి బలమైన ముద్ర వేస్తోంది, గతంలో ఉన్న కట్టుబా ట్లు మెల్లగా కనుమరుగవుతున్నాయి. భారతీయ సినిమాల్లో కూడా కథాం శాలు మారిపోయి బోల్డ్ సన్నివేశాలకు ప్రాధాన్యత ఇస్తుండటంతో సమా జం వీటిని త్వరగా స్వీకరిస్తోంది. ప్రాచీన భారతదేశంలో శృంగారం పట్ల ఉన్న సహజమైన అవగాహన మధ్యయుగ కాలంలో సంకుచితంగా మారగా, ఇప్పుడు మళ్లీ ఆధునికత పేరుతో అది బహిరంగమవుతోంది. ఏది ఏమైనా, ఈ మార్పులు సమాజం ఎదుగుదలనా లేదా విలువల క్షీణతనా అనే చర్చ నిరంతరం కొనసాగుతూనే ఉంది, ఇది భవిష్యత్తులో భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసే అవకాశం ఉంది. ప్రస్తుతం మన దేశంలో వ్యక్తిగత స్వేచ్ఛకు సామాజిక బాధ్యతకు మధ్య జరుగుతున్న ఈ సంఘర్షణ భవిష్యత్తులో కొత్త తరహా సామాజిక ప్రమా ణాలకు దారితీసేలా కనిపిస్తోంది, ముంబైలోని మెరైన్ డ్రైవ్ ఘటన లేదా బెంగళూరులోని ఇరుగుపొరుగు మధ్య గొడవలు కేవలం వివిక్త సంఘట నలు మాత్రమే కావు ఇవి మారుతున్న మనస్తత్వాలకు నిదర్శనాలు. ఒకవైపు చట్టపరమైన వెసులుబాటు ఉన్నప్పటికీ బహిరంగంగా ఇటువంటి పనులకు పాల్పడటం వల్ల అది ప్రజా వికృత చేష్టల కిందకు వస్తుందని చాలామంది గుర్తించలేకపోతున్నారు, ఫలితంగా అటు పోలీ సులు ఇటు ప్రజలు కూడా ఎటువైపు మొగ్గు చూపాలో తెలియని అయో మయంలో పడిపోతున్నారు. సాంప్రదాయక సమాజం ఈ మార్పును తట్టుకోలేక రక్షణ ధోరణిని అవలంబిస్తుంటే ఆధునిక తరం తమ వ్యక్తిగత హక్కులను కాపాడుకునే క్రమంలో సామాజిక మర్యాదలను విస్మరిస్తోం ది.ఈ పరిణామాల వల్ల ముఖ్యంగా యువతలో లైంగికతపై ఒక రకమైన అపరిపక్వ ధోరణి పెరిగే అవకాశం ఉందని సామాజిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు, ఏదైనా ఒక విషయం అతిగా బహిర్గతం అయినప్పుడు దాని పట్ల ఉండాల్సిన సహజమైన గౌరవం తగ్గిపోయే ప్రమాదం ఉంది. సినిమాలు లేదా వెబ్ సిరీస్‌లో కనిపించే స్వేచ్ఛను నిజ జీవితంలో గుడ్డిగా అనుకరించడం వల్ల చట్టపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి, ఇది కేవలం నైతిక సమస్య మాత్రమే కాదు ఒక సామాజిక క్రమశిక్షణకు సంబంధించిన విషయం కూడా. పాశ్చాత్య దేశాల్లో వ్యక్తిగత స్వేచ్ఛకు ఉన్న ప్రాధాన్యతను మనం తీసుకుంటున్నప్పటికీ అక్కడ ఉన్న సామాజిక బాధ్యతను లేదా చట్టాలపై ఉన్న గౌరవాన్ని అలవరచుకోకపోవడం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయి.భారతదేశం ఇప్పుడు ఒక పరివర్తన దశలో ఉంది, ఇక్కడ పాత విలువలు కొత్త పోకడల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యక్తిగత ప్రదేశాల్లో తమ ఇష్టానుసారం జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ అది ఇతరుల ప్రశాంతతకు లేదా సామాజిక వ్యవస్థకు భంగం కలిగించనంత వరకు మాత్రమే ఆమోదయోగ్యం అవుతుంది. ఇటువంటి మార్పులు సామాజిక వ్యవస్థను పూర్తిగా మార్చకముందే ప్రభుత్వం, పాఠశాలలు, కుటుంబాలు కలిసి లైంగిక విద్యతో పాటు సామాజిక బాధ్యతపై కూడా సరైన అవగా హన కల్పించాల్సి ఉంటుంది, అప్పుడే స్వేచ్ఛ అనేది విచ్చలవిడితనం కాకుండా అర్థవంతమైన మార్పుగా మారుతుంది. భారతదేశంలో చోటు చేసుకుంటున్న ఈ మార్పులు ఒక కొత్త సామాజిక విప్లవానికి సంకేతాలుగా నిలుస్తున్నాయి, ముంబై మెరైన్ డ్రైవ్ ఘటన లేదా బెంగళూరులోని ఇరుగుపొరుగు వివాదాలు మారుతున్న మానవ సంబంధాలకు, సామాజిక హద్దులకు అద్దం పడుతున్నాయి. వ్యక్తిగత స్వేచ్ఛ అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అయినప్పటికీ అది సామాజిక బాధ్యతతో కూడినదిగా ఉండాలని మరువకూడదు, చట్టం మరియు నైతికత మధ్య ఉన్న సన్నని గీతను గౌరవించినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుంది. ప్రపంచీకరణ ప్రభావంతో వస్తున్న ఈ పాశ్చాత్య ధోరణులను గుడ్డిగా అనుకరించకుండా మన సాంస్కృతిక మూలాలను కాపాడుకుంటూనే ఆధునికతను స్వీకరించడం నేటి తరం ముందున్న ప్రధాన సవాలు. అప్పుడే భారతీయ సామాజిక వ్యవస్థ తన పవిత్రతను కోల్పోకుండా ఆరోగ్యకరమైన దిశలో పయనిస్తుంది, ఈ పరిణామాలను గమనిస్తూ అటు యువత ఇటు పెద్దలు ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకుంటూ ముందుకు సాగడమే ఈ సమస్యలకు ఏకైక పరిష్కారం.

# సెవెన్ సిస్టర్స్ కు అపూర్వ వైభవం

- మోడీ పర్యటనతో ఈశాన్య రాష్ట్రాలో అభివృద్ధి పులకింత
- దాదాపు 17,500 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల ఆరంభం
- అహోం సేనాని లచిత్ బోర్ఫుకాన్ విగ్రహావిష్కరణతో ఈ ప్రాంత సాంస్కృతిక వైభవానికి పెద్దపీట
- ఈ ప్రాంత శాంతికి బీజం వేసిన 2020లో కుదిరిన చారిత్రక బోడో శాంతి ఒప్పందం
- కేంద్ర ప్రభుత్వ 'యాక్ట్ ఈస్ట్' విధానంతో ఈశాన్య రాష్ట్రాలకు అత్యున్నత ప్రాధాన్యత




**తేజస్విని**
**హైదరాబాద్**

భారతదేశ తూర్పు ముఖద్వారమైన ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. దీనిలో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా అస్సాంలో చేపట్టిన రెండు రోజుల పర్యటన ఈ ప్రాంత చరిత్రలో ఒక మైలురాయి గా నిలిచింది. ఈ పర్యటనలో దాదాపు 17,500 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడమే కాకుండా, ఈ ఏడు రాష్ట్రాల ప్రగతికి ప్రభుత్వం ఎంతటి నిబద్ధతతో ఉందో చాటి చెప్పారు. జోర్హాట్‌లోని ప్రసిద్ధ అహోం సేనాని లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ద్వారా ఈ ప్రాంత సాంస్కృతిక వైభవానికి మోదీ పెద్దపీట వేశారు. రవాణా, విద్యుత్, గ్యాస్ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఈశాన్య భారతాని ఒక కొత్త ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది. .

.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఈశాన్య రాష్ట్రాలను దేశ ఆర్థిక, రవాణా, పారిశ్రామిక రంగానికి పవర్‌హౌస్‌గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'యాక్ట్ ఈస్ట్' విధానం ద్వారా విశేష కృషి చేస్తోంది. ఈ ప్రాంతాన్ని మోదీ అష్టలక్ష్మిగా అభివర్ణిస్తూ ఈ ఏడు రాష్ట్రాల (అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణి పూర్, మిజోరాం, త్రిపుర) రూపురేఖలను మార్చేస్తున్నారు....చారిత్రక శాంతి ఒప్పం దాలు: ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్గత కల్లోలాలు, సాయు ధ పోరాటాలకు ముగింపు పలకడం ద్వారా ప్రభుత్వం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. 2020లో కుదిరిన చారిత్రక బోడో శాంతి ఒప్పందం ఇందులో అత్యంత కీలకమైనది. ఈ ఒప్పందం ద్వారా వేలాది మంది యువత ఆయుధాలను వీడి ప్రధాన స్రవంతిలో కలిశారు. దీనివల్ల బోడో ప్రాంతంలో శాంతి నెలకొనడమే కాకుండా, అక్కడ విద్యా, వైద్య రంగాలు మెరుగుపడ్డాయి.అస్సాంలోని మరొక సమ స్యాత్మక ప్రాంతమైన కర్బీ ఆంగ్లాంగ్‌లో శాంతిని నెలకొల్పడానికి కుదిరిన ఒప్పందం ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసింది. ఐదు ప్రధాన సాయుధ బృందాలు హింసను వదిలిపెట్టి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ప్రభు త్వం మార్గం సుగమం చేసింది. ఈ ఒప్పందాల వల్ల గిరిజన సంస్కృతికి రక్షణ లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి.కేంద్ర ప్రభు త్వం కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, లొంగిపోయిన మాజీ ఉగ్రవా దులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి పునరావాస పథకాలను అమలు చేస్తోంది. వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి సొంతంగా వ్యాపారాలు చేసుకునేలా ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ వ్యూహాత్మక అడుగుల వల్ల ఈశాన్య భారతంలో హింసాత్మక ఘటనలు భారీగా తగ్గి, పర్యాటక రంగం పుంజుకుంది..

**శరణార్థుల సమస్యకు శాశ్వత పరిష్కారం:**

త్రిపుర, మిజోరాం రాష్ట్రాల మధ్య ఇరవై ఐదు ఏళ్లుగా నలుగుతున్న బ్రూ-రియాంగ్ శరణార్థుల సమస్యను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వం తన దౌత్య సామర్థ్యాన్ని చాటుకుంది.గతంలో ఏ ప్రభుత్వం తీసుకోని సాహసోపేత నిర్ణయంతో దాదాపు ముప్పై నాలుగు వేల మందికి పైగా శరణార్థులకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిం చిం ది. దీనివల్ల వేలాది కుటుంబాలకు రేషన్ కార్డులు, ఓటు హక్కు లభించి వారు దేశ పౌరులుగా గర్వంగా జీవిస్తున్నారు.ఈ శరణార్థుల పునరావాసం కోసం కేంద్రం ఆరు వందల కోట్ల రూపాయల భారీ నిధిని కేటాయించింది. ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం, నగదు పంపిణీ చేయడమే కాకుండా, వారి పిల్లల చదువుల కోసం ప్రత్యేక వసతులు కల్పించింది. ఈ నిర్ణయం వల్ల రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉద్రిక్తతలుతగ్గి సామాజికసామరస్యం పెంపొందింది.మానవీయ కోణం లో తీసుకున్న ఈ నిర్ణయం ఈశాన్య రాష్ట్రాల్లోని ఇతర తెగల మధ్య కూడా నమ్మ కాన్ని పెంచింది. ప్రభుత్వం తమ సమస్యలను వింటుందనే ధైర్యం ప్రజల్లో కలగడం వల్ల అభివృద్ధి పనులు అడ్డంకులు లేకుండా సాగుతున్నాయి. ఇది కేవలం ఒక ప్రాంత సమస్య పరిష్కారం మాత్రమే కాదు, దేశ సమగ్రతను బలపరిచే చర్య........

**అంతర్ రాష్ట్ర సరిహద్దు వివాదాల పరిష్కారం:**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈశాన్య రాష్ట్రాల మధ్య సరిహద్దు రేఖల విషయం లో తరచుగా ఘర్షణలు జరుగుతుండేవి. అస్సాం తన పొరుగు రాష్ట్రాలైన మేఘా లయ, అరుణాచల్ ప్రదేశ్‌లతో ఉన్నవివాదాలను పరిష్కరించుకోవడంలో కేంద్రం మధ్య వర్తిత్వం వహించింది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిరంతరం చర్చలు జరిపి, పరస్పర అవగాహనతో సరిహద్దులను ఖరారు చేయడం ఒక చారిత్రక ఘట్టం. అస్సాం - మేఘాలయ మధ్య ఉన్న వివాదాస్పద ప్రాంతాలో మొదటి విడత గా ఆరు ప్రాంతాలపై శాంతి ఒప్పందం కుదిరింది. ఇదే పద్ధతిలో అస్సాం - అరు ణాచల్ ప్రదేశ్ మధ్య ఉన్న నూట ఇరవై మూడు గ్రామాలకు సంబంధించిన సమస్య లను కూడా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకున్నారు. ఈ చర్య వల్ల సరిహద్దు గ్రామాల్లో నివసించే ప్రజల భయాందోళనలు తొలగిపోయి, వారు ప్రశాంతంగా జీవిస్తున్నారు.సరిహద్దు వివాదాల పరిష్కారం వల్ల మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమైంది. గతంలో వివాదాస్పద ప్రాంతాల్లో రహదారులు లేదా వంతెనలు నిర్మించడం అసాధ్యంగా ఉండేది. ఇప్పుడు రాష్ట్రాల మధ్య సహకారం పెరగడం వల్ల జాతీయ రహదారుల నిర్మాణం, విద్యుత్ లైన్ల ఏర్పాటు సులభమైంది. ఇది ఈ ప్రాంత వ్యాపార, వాణిజ్య రంగాలకు కొత్త జవజీవాలను అందించింది. .

భద్రతా చట్టాల పరిధి తగ్గింపు- ప్రగతి:ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిభద్రతలు మెరుగు పడటంతో, వివాదాస్పద సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధిని ప్రభు త్వం గణనీయంగా తగ్గించింది. అస్సాం, నాగాలాండ్, మణిపూర్ రాష్ట్రాల్లోని మెజా రిటీ ప్రాంతాల నుండి ఈ చట్టాన్ని తొలగించడం ఆ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అతిపెద్ద బహుమతి. ఇది ప్రజలో భద్రతా దళాల పట్ల సానుకూల దృక్పథా న్ని కలిగించింది.ఈ చట్టం పరిధిని తగ్గించడం వల్ల పౌర పరిపాలన బలోపేతం అయ్యింది. పోలీసు వ్యవస్థను ఆధునీకరించడం, స్థానిక యువతను రక్షణ రంగంలో చేర్చుకోవడం ద్వారా శాంతిని కాపాడుతున్నారు. భయం లేని వాతావరణం ఏర్పడ టంతో విదేశీ పెట్టుబడులు కూడా ఈ రాష్ట్రాల వైపు మళ్లుతున్నాయి. ముఖ్యంగా అస్సాంలో సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ మార్పుకు నిదర్శనం.ప్రస్తుతం ప్రభుత్వం రక్షణ కంటే అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.సరిహద్దుల్లో అత్యాధునిక సాంకేతికతను వాడుతూనే, అంతర్గతంగా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి కృషి చేస్తోంది. శాంతి ఉంటేనే ప్రగతి సాధ్యమనే సిద్ధాంతంతో, ఈశాన్య రాష్ట్రాలు ఇప్పుడు భారతదేశ తూర్పు ద్వారాలుగా ప్రకాశిస్తు న్నాయి.

రాష్ట్రాల వారీగా కీలక ప్రాజెక్టులుమౌలిక సదుపాయాలు, రవాణా కనెక్టివిటీకి పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోంది...

**1. అరుణాచల్ ప్రదేశ్**

దేశ భద్రత దృష్ట్యా అత్యంత కీలకమైన సెలా టన్నెల్‌ను ప్రధాని ఇటీవల ప్రారంభిం చారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో నిర్మించిన రెండు వరుసల సొరంగ మార్గం. దీని ద్వారా తవాంగ్ సరిహద్దులకు వాతావరణంతో సంబంధం లేకుండా, భారీ మంచు కురిసినా ఏడాది పొడవునా సైనిక, పౌర రవాణా సాధ్యమవుతుంది. ఇది సరిహద్దు రక్షణలో విప్లవాత్మక మార్పుగా నిలిచింది.రాష్ట్ర రాజధాని ఇటానగర్ లో దోన్యి పోలో విమానాశ్రయం నిర్మించడం ద్వారా అరుణాచల్ ప్రదేశ్‌కు విమాన యాన సౌలభ్యం మెరుగుపడింది. గతంలో ప్రజలు ఇతర రాష్ట్రాలపై ఆధార పడాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు నేరుగా ఢిల్లీ, కోల్‌కతా వంటి నగరాలకు అనుసం ధానం ఏర్పడింది. దీనివల్ల పర్యాటక రంగం ఊపందుకోవడమే కాకుండా, స్థానిక వ్యాపా రాలకు కొత్త మార్కెట్లు లభించాయి.విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధిం చేందుకు భారీ దిబాంగ్ బహుళార్థసాధక జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం వేగవం తం చేసింది. ఇది పూర్తయితే దేశంలోనే అతిపెద్ద జలవిద్యుత్ కేంద్రంగా అవతరి స్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు వేలాదిగా ఉపాధి అవకాశాలు లభిం చడంతో పాటు, రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయం సమకూరనుంది.

**2. అస్సాం**

ఇటీవల ప్రధాని మోదీ పర్యటనలో అస్సాం అభివృద్ధికి భారీ నిధులు మంజూ రయ్యాయి. ప్రయాణికుల సౌకర్యార్థం కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ముఖ్యంగా సిల్చార్, గువాహటి మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించే 22 వేల కోట్ల రూపాయల హైస్పీడ్ కారిడార్ ఎక్స్‌ప్రెస్ వేకు శంకుస్థాపన చేయడం ఈ ప్రాంత రవాణా వ్యవస్థలో ఒక మైలు రాయి. విద్యుత్ అవసరాల కోసం డిమా హసావో జిల్లాలో 150 మెగావాట్ల లోయర్ కోపిలి జల విద్యుత్ ప్రాజెక్టును ప్రధాని జాతికి అంకితం చేశారు. ఇది రాష్ట్రంలోని పారిశ్రా మిక అవసరాలకు కావలసిన విద్యుత్తును నిరంతరాయంగా అందిస్తుంది. దీనితో పాటు నుమాలిగర్ రిఫైనరీ విస్తరణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి, ఇది అస్సాంను చమురు, గ్యాస్ హబ్‌గా మారుస్తుంది.అస్సాం మాలా 3.0 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వందల కిలోమీటర్ల మేర గ్రామీణ, పట్టణ రహదారులను నిర్మిస్తు న్నారు. బ్రహ్మపుత్ర నదిపై నిర్మిస్తున్న అనేక వంతెనలు నదికి ఇరువైపులా ఉన్న ప్రజల మధ్య దూరాన్ని తగ్గిస్తున్నాయి. ఈ మౌలిక సదుపాయాల కల్పన వల్ల అస్సాం ఇప్పుడు దక్షిణ ఆసియాకే ఒక వాణిజ్య కేంద్రంగా ఎదుగుతోంది.

**3. మేఘాలయ**

మేఘాలయను ఐటీ, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం షిల్లాంగ్ టెక్నా లజీ పార్క్‌ను ఏర్పాటు చేసింది. దీనివల్ల స్థానిక యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రా లకు వలస వెళ్లే అవసరం తగ్గింది. అత్యాధునిక ఇంటర్నెట్ సౌకర్యాలు, ఆఫీస్ స్పేస్ కల్పించడం ద్వారా అనేక అంకుర సంస్థలు (స్టార్టప్స్) ఇక్కడ కార్యకలాపాలు ప్రారం భిస్తున్నాయి.ఉమ్రోయి విమానాశ్రయ కనెక్టివిటీ విస్తరణ ద్వారా మేఘాలయకు పర్యాటకుల రాక పెరిగింది. సహజ సిద్ధమైన అందాలకు నెలవైన ఈ రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా స్థానిక గిరిజన ప్రజల ఆదాయం పెరిగింది. షిల్లాంగ్‌ను స్మార్ట్ సిటీగా మార్చే పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

నాగాలాండ్‌వందేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత నాగాలాండ్‌లో షోఖువి రైల్వే స్టేషన్ ద్వారా రెండవ రైల్వే లైన్ సదుపాయం ఏర్పడింది. బ్రిటిష్ కాలం నాటి పాత వ్యవస్థ ను మారుస్తూ, ఆధునిక రైల్వే లైన్లను ప్రభుత్వం ఇక్కడ నిర్మిస్తోంది. ఇది రాష్ట్రంలోని రవాణా కష్టాలను తీర్చడమే కాకుండా, సరుకు రవాణాను సులభతరం చేసింది .దిమాపూర్ నుండి రాజధాని కోహిమా వరకు నిర్మిస్తున్న కొత్త రైల్వే లైన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే నాగాలాండ్ రాజధాని నేరుగా దేశ రైల్వే మ్యాప్‌తో అనుసంధానం అవుతుంది. కొండలు, లోయల మధ్య ఈ రైల్వే లైన్ నిర్మాణం ఒక ఇంజనీరింగ్ అద్భుతంగా నిలుస్తోంది.నాగాలాండ్‌లో శాంతి నెల కొనడంతో ప్రభుత్వం ఇక్కడ పారిశ్రామిక వాడలను ప్రోత్సహిస్తోంది. స్థానిక హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు కేంద్రం ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీనివల్ల నాగాలాండ్ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు.

**5. మణిపూర్**

మణిపూర్‌లోని నోనీ జిల్లాలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పీర్ రైల్వే వంతెనను భారత రైల్వే నిర్మిస్తోంది. ఇది మణిపూర్ రాష్ట్రానికే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలిచే ఇంజనీరింగ్ అద్భుతం. ఈ వంతెన పూర్తయితే పర్యాటక పరంగా ఈ ప్రాంతానికి ప్రపంచ గుర్తింపు లభిస్తుంది.రాజధాని ఇంఫాల్‌ను దేశ రైల్వే మ్యాప్‌లో చేర్చేందుకు భారీ ప్రాజెక్టులు అమలవుతున్నాయి. జిరిబామ్-ఇంఫా ల్ రైల్వే లైన్ ద్వారా మణిపూర్ రవాణా రంగంలో పెనుమార్పులు రానున్నాయి. దీనివల్ల రాష్ట్రానికి అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడమే కాకుండా, స్థానిక ఉత్పత్తులు బయటి రాష్ట్రాలకు వేగంగా చేరుతాయి.క్రీడల రంగంలో మణి పూర్ ప్రతిభను గుర్తించిన కేంద్రం, అక్కడ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఇది ఈశాన్య భారత క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అంది స్తుంది. శాంతిభద్రతల మెరుగుదలతో మణిపూర్ ఇప్పుడు ప్రగతి పథంలో దూసుకు పోతోంది.

**6. మిజోరాం**

బైరాబీ-సైరాంగ్ రైల్వే ప్రాజెక్టు ద్వారా రాజధాని ఐజ్వాల్‌కు త్వరలో రైలు కనెక్టివిటీ అందనుంది. మిజోరాం వంటి కఠినమైన భౌగోళిక పరిస్థితులు ఉన్న రాష్ట్రంలో రైల్వే లైన్ వేయడం ఒక సవాలుతో కూడిన పని. ఈ లైన్ అందుబాటులోకి వస్తే మిజోరాం ప్రజల ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయి.మయన్మార్‌తో వాణి జ్యాన్ని పెంచే కళాదాన్ మల్టీ-మోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేస్తోంది. దీనివల్ల మిజోరాంకు సముద్ర మార్గం ద్వారా వాణిజ్య సౌకర్యం లభిస్తుంది. ఇది రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మార్చే ఒక గేమ్ ఛేంజర్ ప్రాజెక్టుగా నిలవనుంది.

**7. త్రిపుర** బంగ్లాదేశ్‌తో వాణిజ్యాన్ని సులభతరం చేస్తూ ఫెని నదిపై మైత్రీ సేతు వంతెనను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. ఇది త్రిపురను బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ఓడరేవుతో కలుపుతుంది, దీనివల్ల త్రిపుర ఒక వాణిజ్య హబ్‌గా మారుతుంది. ఇది ఈశాన్య భారతానికే సముద్ర ముఖద్వారంగా ఉపయోగపడుతుంది.అగర్తలా-అఖౌ రా రైల్వే లింక్ ద్వారా త్రిపుర అంతర్జాతీయ రైల్వే కనెక్టివిటీని సాధించింది. దీనివల్ల త్రిపుర నుండి కోల్‌కతాకు బంగ్లాదేశ్ మీదుగా తక్కువ సమయంలో ప్రయాణించే అవకాశం కలిగింది. ఈ ప్రాజెక్టు ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేసింది. సెవెన్ సిస్టర్స్‌గా పిలవబడే ఈశాన్య రాష్ట్రాలు నేడుభారతదేశ అభివృద్ధి పథం లో విడదీయలేని భాగాలుగా మారాయి. దశాబ్దాల నిర్లక్ష్యాన్ని వీడి, ఈ ప్రాంతాన్ని దేశ ప్రగతికి చోదక శక్తిగా మార్చాలనే ప్రధాని మోదీ సంకల్పం క్షేత్ర స్థాయిలో స్పష్టమైన ఫలితాలను ఇస్తోంది. భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులు, హైస్పీడ్ రైల్వే కారిడార్లు, అంతర్జాతీయ సరిహద్దు వంతెనలు ఈ ప్రాంతం యొక్క భౌగోళిక రూపురేఖలను మార్చివేస్తున్నాయి. శాంతి ఒప్పందాల ద్వారా హింసను రూపుమాపి, దౌత్య వ్యూహాలతో సరిహద్దు వివాదాలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వం ఈశాన్య భారతంలో స్థిరమైన ప్రగతికి బలమైన పునాది వేసింది. ఆగ్నేయ ఆసియా దేశాలతో భారతదేశాన్ని కలిపే ప్రధాన ద్వారంగా ఈ ప్రాంతం రూపాంతరం చెందుతుండటం దేశ ఆర్థిక భవిష్యత్తుకు శుభసూచకం. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సెవెన్ సిస్టర్స్, నేడు ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి వెలుగు దివ్వెలుగా నిలుస్తున్నాయి.

# శాంతి స్థాపన కోసం భారత్ ను నమ్ముకున్న ప్రపంచ దేశాలు

**.ఇ. శ్రీనివాస్ రావు**
**9912121319**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆ ప్రాంతానికే పరిమితమయ్యేది కాదు. దీని ప్రకంపనలు ప్రపంచమంతటా, మరీ ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య రగులుతున్న ఈ అగ్నిగుండం ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేవలం ఒక ప్రేక్షక పాత్రకే పరిమితం కాకుండా, శాంతి స్థాపన దిశగా భారత్ మరింత క్రియాశీలక, చురుకైన పాత్ర పోషించాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉంది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత ఇతర దేశాల కంటే భారత్‌కే ఎక్కువ అవసరం అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మన దేశ ఇంధన అవసరాల్లో 40 శాతం క్రూడాయిల్ హర్మూజ్ జలసంధి గుండానే రావాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఆ ప్రాంతంలో 90 లక్షల మందికి పైగా భారతీయులు నివసిస్తున్నారు. పశ్చిమాసియా వ్యవహారాల నిపుణురాలు ప్రొఫెసర్ సుజాత ఐశ్వర్య విశ్లేషించినట్లు.. ఈ యుద్ధం ఎలా ముగిసినా వచ్చే దశాబ్దకాలం పాటు ఆ ప్రాంతం తీవ్ర కుదుపులకు గురవుతూనే ఉంటుంది. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని భారత్ శాంతి ప్రక్రియలో చొరవ తీసుకోకపోతే, ఒక అద్భుతమైన దౌత్యపరమైన అవకాశాన్ని వదులుకున్నట్లే అవుతుంది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేయడంతో పాటు, అక్కడి ప్రభుత్వాన్ని మార్చాలన్నది అమెరికా, ఇజ్రాయెల్‌ల ప్రధాన లక్ష్యం. కానీ, వారి లక్ష్యం అంత సులువు కాదని ఇరాన్ నిరూపించింది. ఫిబ్రవరి 28న ప్రారంభమైన దాడుల్లో ఇరాన్ ఏకంగా 500కు పైగా బాలిస్టిక్ క్షిపణులు, 2 వేలకు పైగా డ్రోన్లను ప్రయోగించి ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థను స్తంభింపజేసింది. ఇరాన్ నేవీ, ఎయిర్‌ఫోర్స్ భారీగా దెబ్బతిన్నప్పటికీ, వారి అసమాన యుద్ధ సామర్థ్యం, ప్రాక్సీ నెట్‌వర్క్‌లు (లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా, యెమెన్ నుంచి హూతీలు, ఇరాక్ గ్రూపులు) ఇంకా బలంగానే పనిచేస్తున్నాయి. అగ్ర నాయకత్వాన్ని నిర్మూలించినా, వ్యవస్థ నిలబడేలా వారు స్థానిక నాయకత్వాలను బలోపేతం చేసుకున్నారు. మరోవైపు 60 శాతం ద్రవ్యోల్బణం, చారిత్రక కనిష్ఠానికి పడిపోయిన రియాల్ విలువతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పటికీ, విదేశీ దాడుల నేపథ్యంలో ప్రజలంతా ఏకతాటిపైకి రావడం గమనార్హం. మరోవైపు ఇజ్రాయెల్ పరిస్థితీ భిన్నంగా లేదు. ప్రధాని నెతన్యాహు తనపై ఉన్న అవినీతి ఆరోపణలు, న్యాయపరమైన చిక్కుల నుంచి బయటపడేందుకే ఈ యుద్ధాన్ని వాడుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. దీర్ఘకాలిక ఘర్షణల వల్ల ఇజ్రాయెల్ ఆర్థిక వ్యవస్థ కూడా తీవ్రంగా దెబ్బతింది. ఈ యుద్ధం ఎన్నడూ లేనంతగా ప్రపంచ ఇంధన సరఫరాకు అంతరాయం కలిగించింది. 2022 రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత తొలిసారిగా ముడిచమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లు దాటింది. పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతూ ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (×జూూ) తన వ్యూహాత్మక నిల్వల నుంచి రికార్డు స్థాయిలో 400 మిలియన్ల బ్యారెళ్లను విడుదల చేయాల్సి వచ్చింది. సహజ వాయువు ధరలు ఏకంగా 40 శాతానికి పైగా పెరిగాయి. యుద్ధం మరికొన్ని వారాలు కొనసాగితే, భారత్ సహా ఎన్నో దేశాల్లో ద్రవ్యోల్బణం కట్టలు తెంచుకునే ప్రమాదం ఉంది. ప్రస్తుత పశ్చిమాసియా సంక్షోభం గత యుద్ధాలకు భిన్నమైనది. దీనికి ప్రధానంగా నాలుగు కారణాలున్నాయి. అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన: ఆధునిక చరిత్రలో తొలిసారిగా ఒక సార్వభౌమ దేశ సుప్రీం లీడర్‌ను అమెరికా, ఇజ్రాయెల్ కలిసి హతమార్చాయి. అణు ముప్పు: 2003 నాటి ఇరాక్ పరిస్థితికి భిన్నంగా, ఇరాన్ అణ్వాయుధ తయారీకి చాలా చేరువలో ఉంది. శుద్ధి చేసిన యురేనియం నిల్వల ఉనికి ఎవరికీ కచ్చితంగా తెలియదు. ప్రాంతీయ విస్తరణ: ఇది కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణ కాదు. లెబనాన్, ఇరాక్, గల్ఫ్ దేశాలకు ఈ మంటలు ఇప్పటికే వ్యాపించాయి. హర్మూజ్ జలసంధి దిగ్బంధం: ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం వాటా కలిగిన ఈ




కీలక మార్గం మూతపడటం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకే పెనుముప్పు.ఇరాన్ పతనమైతే ఏర్పడే రాజకీయ శూన్యతతో గల్ఫ్ దేశాలు తమ భద్రత కోసం వాషింగ్టన్‌ను కాదని బీజింగ్ (చైనా) వైపు మొగ్గుచూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటివరకు భారత్ తన సంప్రదాయ 'వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి' (రాతీఘవస్త్రఅఽ చాబశీఅశీఎఎ) విధానాన్ని పాటిస్తూ.. అటు వాషింగ్టన్, టెల్ అవీవ్‌లతో పాటు, ఇటు టెహ్రాన్‌తోనూ సమతౌల్యాన్ని పాటిస్తోంది. ఉద్రిక్తతలు చల్లార్చేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఇరాన్ అధ్యక్షుడితో చర్చలు జరపడం దౌత్యపరంగా కీలక పరిణామం. ప్రాంతీయ భద్రత, శాంతి స్థాపనకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడం ఆహ్వానించదగ్గ విషయం. అయితే, కేవలం సమతౌల్యం పాటిస్తే సరిపోదు. అంతర్జాతీయ వేదికలపై తనకు పెరుగుతున్న పరపతిని ఉపయోగించుకుని, శాంతి చర్చలకు భారత్ ఒక వారధిలా వ్యవహరించాలి. పశ్చిమాసియా దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన చారిత్రక, ఆర్థిక సంబంధాలను ఆయుధంగా మలచుకుని ఉద్రిక్తతలను తగ్గించే దిశగా బలమైన అడుగులు వేయాలి

# దేశాభివృద్ధిలో భాగస్వాములు జీవనదులు

భూగ్రహ జీవనాడులగా జీవనదులు భూమాత ఉపరితలంపై నిరంతరం పారుతూనే ఉన్నాయి. నదులు ప్రవహించే జలాలు మాత్రమే కాదు, భూమండల గుండె సవ్వడులు. ఈ పుణ్య నదులు ధరణికే ప్రాణమిచ్చే వరాలు. పృథ్వీపై నెలకొన్న సహజ నదులు దేవుడిచ్చిన అపూర్వ వరప్రసాదాలు. జీవనదులు బిలియన్ల మానవాళికే కాదు సకల జీవకోటికి అవసరాలకు తాగు నీటిని, ఆహారాన్ని, జీవనోపాధులను కల్పిస్తున్నాయి. నదీ తీరాలు మానవ వికాస కేంద్రాలు, ఆవాస క్షేత్రాలు. ప్రపంచవ్యాప్త జీవవైవిధ్య పునరుద్ధరణతో పాటు సంరక్షణ భాద్యతలను తీసుకుంటున్నాయి. సువిశాల భారత దేశ పుణ్య భూమిపై ప్రవహిస్తున్న గంగా, గోదారి, యమున, నర్మద, సింధు, మహానది, కావేరి లాంటి జీవనదులు దేవతలుగా పూజించబడుతున్నాయి.

**నదీ జలాల ప్రాధాన్యం:**

ఏ దేశంలోనైనా నదులు జీవకోటికి తాగు నీటిని ఇవ్వడమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపరితల రవాణా రంగాలకు ఊపిరిగా నిలుస్తున్నాయి. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'జల శక్తి మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసి పలు నదీ పరిరక్షణ చర్యలను తీసుకుంటున్నాయి. గత ఐదు దశాబ్దాలుగా మంచి నీటి వనరుల్లో జీవించే జీవరాశుల్లో దాదాపు 83 శాతం వరకు కనుమరుగా అయ్యాయని తెలుస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో మారుతున్న జీవనశైలి, జీవన విలువల నడుమ నదుల పరిరక్షణ యజ్ఞానికి అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. నదీ జలాల కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల తల నొప్పి, నదీ జలాల దుర్వినియోగం, అర్థరహిత డ్యామ్‌ల నిర్మాణం, జలాల అక్రమ తరలింపు, వాతావరణ ప్రతికూల మార్పులు, స్వార్థానికి నదీమతల్లిని వెన్నుపోటు పొడవడం, అక్రమ మైనింగ్, అడవుల నరికివేత, ఆహార అభద్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, నదీ జలాల పరిరక్షణ చట్టాల ఉల్లంఘనలు లాంటి కార్యకలాపాలతో నదులు పలుచబడడం లేదా నదీ జలాలు గరళ కేంద్రాలుగా మారడం కొనసాగుతున్నది. మన నదులు, మన భవిష్యత్తు:



నదీ జలాల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయడానికి ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణకు 1997 నుంచి ప్రతి ఏట 14 మార్చిన ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్" వేడుకలను నిర్వహించడం జరుగుతున్నది. 2026 అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం ఇతివృత్తంగా "మన నదులు, మన భవిష్యత్తు" అనబడే అంశాన్ని గత కొన్ని సంవత్సరాలకు నిర్ణయించి ప్రచారం నిర్వహించుట జరుగుతోంది. నీటి కాలుష్య కట్టడి, నీటిని వ్యాపారంగా మార్చే ప్రైవేట్ రంగాల రెక్కలు విరవడం, నదీ జలాల దుర్వినియోగాలను అరికట్టడం, వ్యర్థాలను నదుల్లో కలుగకుండా అడ్డుకట్ట వేయడం, శుద్ధ జలాల సంరక్షణ, నదీ తీరాల దురాక్రమణలను వ్యతిరేకించడం, వాటర్ షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నదుల జీవ వైవిధ్యాలను కాపాడడం లాంటి చర్యలు తీసుకోవడం ద్వారా నదుల పునరుద్ధరణ జరిగి పూర్వపు శుద్ధ జలాలు తిరిగి జర జరా వాగులై, ఏరులై, నదులై పల్లపు ప్రదేశాల వైపు నవ్వుతూ ప్రవహిస్తాయి.

భూమిని ఒక పవిత్ర సహజ పుట్టినిల్లుగా చూసుకోవడం మనందరి కనీస కర్తవ్యం. నదుల పరిరక్షణతో సుస్థిరాభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచ మానవాళి ఐక్యతతో మానవ హారం పడితేనే నదుల పునర్వైభవం సుసాధ్యం అవుతుంది. నదుల పరిరక్షణ అంటే మానవాళినా మనుగడను కాపాడుకోవడమే అని భావించాలి. కాలుష్య నదీ జలాలు మానవ, జీవకోటి ఉనికికే పెను ప్రమాదాలని గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం వేదికగా నదీ జలాల శుద్ధి, అక్రమ డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, నదుల అంశంలో పోటీల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు లాంటివి పెద్ద ఎత్తున నిర్వహించి రాబోయే తరానికి సరైన తాగు నీటి వనరులను అమూల్య బహుమతులుగా అందిద్దాం, నదీమతల్లులకు నిత్యం ప్రణమిల్లుదాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి 9949700037**




# మమత సర్కార్‌కు కౌంట్‌డౌన్ ఆరంభం

● బెంగాల్‌లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు ● ఎన్నికల వేళ బెంగాల్లో ప్రధాన మంత్రి సుడిగాలి పర్యటన
● రూ.18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోదీ



కోల్‌కతా : అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎస్ఐఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.మరోవైపు, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ శరణార్థులకు పౌరసత్వం కల్పించడాన్ని అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. హిందూ శరణార్థులు తమకు ఓటు వేయరనే కారణంతోనే తృణమూల్ కాంగ్రెస్ ఇలా చేస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై టీఎంసీ దాడులకు దిగడం సిగ్గుచేటని మోదీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోన్న, బంగాల్కు 'మహా జంగిల్‌రాజ్' పాలనను తీసుకొచ్చిన మమతా సర్కార్కు కౌంట్డౌన్ ప్రారంభమైందని అన్నారు. నిరంకుశ టీఎంసీ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, 'మార్పు అనే తుపాను'ను ఆపలేదని పేర్కొన్నారు. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్లోని భారీ జనసమూహమే ఇందుకు నిదర్శనమన్నారు. బంగాల్లో మళ్లీ చట్టబద్ధమైన పాలన వస్తుందని, అప్పుడు దురాగతాలకు పాల్పడిన టీఎంసీ నాయకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

**ఎన్నికల వేళ ఘాటు విమర్శలు**

'టీఎంసీ ప్రభుత్వం తాను పనిచేయదు, ఇతరులు పనిచేయడానికి అనుమతించదని, అందుకే బంగాల్లో అనేక కేంద్ర పథకాలు నిలిచిపోయాయని' మోదీ ఆరోపించారు. బంగాల్లో మార్పు ఆసన్నమైందని గ్రహించిన టీఎంసీ కలవరపడుతోందన్నారు. అందుకే ఈ ర్యాలీకి రాకుండా ప్రజలను అడ్డుకునే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అయితే ఎన్ని వ్యూహాలు పన్నినప్పటికీ ప్రజలు ర్యాలీకి హాజరుకాకుండా మమతా సర్కార్ ఆపలేకపోయిందని ఎద్దేవా చేశారు. అంతేకాదు, టీఎంసీ ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారికి రక్షణ కల్పిస్తోందని, ఇందుకు సందేశ్ఖలి, ఆర్జీ కర్ ఘటనే నిదర్శనమని అన్నారు. టీఎంసీ ప్రజావ్యతిరేక విధానాల వల్ల, చంద్రకోనకు చెందిన బంగాళాదుంప రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించి, టీఎంసీ అన్ని హద్దులూ దాటేసిందని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'టీఎంసీ కేవలం రాష్ట్రపతినే కాదు, దేశంలోని గిరిజనులను, ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించింది' అని విమర్శించారు. బంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మోదీ, మమతా సర్కార్ను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**ఎన్నికల కోసం- అభివృద్ధి పనులు!**

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం బంగాల్లో రూ.18,680 కోట్ల విలువైన రవాణా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం ఈ బంగాల్ నుంచే లిఖించబడుతోందని పేర్కొన్నారు. అలాగే ఖరగ్పూర్–మోరెగ్రామ్ ఎకనామిక్ కారిడార్కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. 231 కి.మీ పొడవుతో, నాలుగు వరుసల్లో, ఐదు విభాగాలుగా ఈ ఖరగ్పూర్–మోరెగ్రామ్ ఆర్థిక కారిడార్ను నిర్మించనున్నారు. దీని వల్ల సుమారు 120 కి.మీ దూరం తగ్గుతుంది. దాదాపు 7–8 గంటల సమయం ఆదా అవుతుంది. ఈ రహదారి పశ్చిమ మేదినీపూర్, బంకురా, హుగ్లీ, పూర్బా బర్ధమాన్, బీర్భూమ్, ముర్షిదాబాద్ జిల్లాల గుండా వెళ్తుంది. ఈ కారిడార్ ఎన్హెచ్–16, ఎన్హెచ్–19, ఎన్హెచ్–14, ఎన్హెచ్–12 వంటి కీలక జాతీయ రహదారులను కలుపుతూ, మల్టీ–కారిడార్ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అధికారులు చెబుతున్నారు.
వీటితో పాటు ఎన్హెచ్–14పై 5.6 కి.మీ పొడవైన దుబ్రాజ్పూర్ బైపాస్ నిర్మాణానికి, అలాగే కంసాబతి, శిలాబతి నదులపై అదనపు నాలుగు వరుసల ప్రధాన వంతెనల నిర్మాణానికి మోదీ శంకుస్థాపన చేశారు. అంతేకాదు ఎన్హెచ్–19, ఎన్హెచ్–114 విభాగాలను కూడా ఆయన ప్రారంభించారు. ఇవి రోడ్డు భద్రతను మరింత పెంచి, ప్రయాణ సమయాన్ని, కాలుష్యాన్ని తగ్గిస్తాయని అధికారులు తెలిపారు.

**రైల్వే ప్రాజెక్టులు**

పురూలియా–ఆనంద్ విహార్ టెర్మినల్ ఎక్స్‌ప్రెస్ను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అమృత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన కామాఖ్యగురి, అనార, తమ్లుక్, హల్దియా, బాహాభూమ్, సియురి అనే 6 రైల్వే స్టేషన్లను ఆవిష్కరించారుబెల్దా–దాంతన్ మధ్య 16 కి.మీ పొడవైన మూడో రైల్వే లైన్ను, కలైకుండ–కనిమోహులి మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వేలను ఆధునీకరించడానికి ఒక మిషన్ మోడ్లో తాము పనిచేస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

**నౌకాయనం అభివృద్ధి కోసం**

హల్దియా డాక్ కంప్లెక్స్ 2వ బెర్త్ యాంత్రీకరణ (మెకనైజేషన్)ను, ఖిద్దార్పూర్ డాక్స్ పునరుద్ధరణ ప్రాజెక్టును, అలాగే కోల్కతాలోని బాస్కుల్ బ్రిడ్జ్ మరమ్మతు పనులకు కూడా ప్రారంభించారు. బంగాల్లో త్వరలో ఏప్రిల్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఈ భారీ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించడం గమనార్హం.

# రాజకీయాలు సేవ చేయడానికి వేదిక

● వారసత్వరాజకీయాలు ఆస్తిగా భావించకూడదు ● రాజకీయ వ్యవస్థలో నైతికతను ఎలా కాపాడుకోవాలి?
● కుటుంబ రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు!



స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌లో ఎం.ఏ పొలిటికల్ లీడర్‌షిప్ అభ్యసిస్తున్న విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మొదటి నుంచీ కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. "నా కుటుంబ సభ్యులు ఎవరూ రాజకీయాల్లో లేరు. వారికి నచ్చిన రంగాల్లో వారు స్థిరపడ్డారు" అని పేర్కొంటూ రాజకీయాలు అనేవి సేవ చేయడానికి వేదిక కావాలి తప్ప వారసత్వ ఆస్తులుగా మారకూడదని హితవు పలికారు.యువత కేవలం ఓటర్లుగానే కాకుండా క్రియాశీలక నాయకులుగా ప్రజా జీవితంలోకి రావాల్సిన ఆవశ్యకతను వెంకయ్య నాయుడు నొక్కి చెప్పారు. విలువలతో కూడిన రాజకీయాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు అధికారం కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రావాలని సూచించారు. తన సుదీర్ఘ ప్రజా జీవితంలో ఎదుర్కొన్న వివిధ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ రాజకీయ వ్యవస్థలో నైతికతను ఎలా కాపాడుకోవాలో వివరించారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర నిర్ణయాత్మకమైనదని ఆయన స్పష్టం చేశారు.సమాజ పరిస్థితులు మరియు భాషపై కూడా ఆయన విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. మాతృభాషను గౌరవిస్తూనే దేశాభివృద్ధికి తోడ్పడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. అభివృద్ధి అనేది కేవలం భౌతికమైనది మాత్రమే కాకుండా సామాజిక మార్పుతో కూడినది కావాలని ఆయన అభిలషించారు. రాజకీయ నాయకులకు క్రమశిక్షణ సమయపాలన మరియు ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు.
యువత నవభారత నిర్మాణానికి నడుం బిగించాలని తద్వారా పారదర్శకమైన పాలన సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రాజకీయాల్లోకి వచ్చే వారు ప్రలోభాలకు లోనుకాకుండా నిబద్ధతతో పనిచేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే అర్హత కలిగిన యువత చట్టసభలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. సేవ దృక్పథం ఉన్నవారే రాజకీయాల్లో రాణించగలరని వారసత్వ రాజకీయాల వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు.
విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన తనదైన శైలిలో సమాధానాలిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. చివరగా యువతకు విలువలే ఆయుధాలని వాటిని విస్మరించవద్దని సూచించారు.

# ప్రముఖ తమిళకవి వైరముత్తుకు 'జ్ఞానపీఠ్' పురస్కారం

● 24 ఏళ్ల తరువాత తమిళకవికి దక్కిన పురస్కారం ● శుభాకాంక్షలు తెలిపిన సీఎం స్టాలిన్, కమల్ హాసన్



చెన్నై : సాహిత్య రంగంలో దేశంలోనే అత్యున్నత గౌరవంగా భావించే ప్రతిష్టాత్మక జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ప్రముఖ కవి, చలనచిత్ర గీత రచయిత వైరముత్తుకు కేంద్రం ప్రకటించింది. తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తికి ఈ పురస్కారం లభించడం గత 24 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.భారతదేశంలో అందించే అత్యున్నత సాహిత్య పురస్కారం జ్ఞానపీఠ్. 1965 నుంచి భారతీయ జ్ఞానపీఠ్ సంస్థ ఈ అవార్డును ప్రదానం చేస్తోంది. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 15 భాషల్లో అత్యుత్తమ రచనలు చేసిన రచయితలను ఎంపిక చేసి ఏటా ఈ పురస్కారాన్ని అందజేస్తుంటారు. ఈ అవార్డును అందుకున్న తొలి రచయిత కేరళకు చెందిన శంకర కురుప్. కాగా, ఈ ఏడాది తమిళ విభాగంలో కవి, గీత రచయిత వైరముత్తుకు జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ప్రకటించారు. ఈ గుర్తింపుతో తమిళ సాహిత్యంలో జ్ఞానపీఠ్ అందుకున్న మూడో రచయితగా వైరముత్తు అరుదైన ఘనత సాధించారు. అంతకుముందు, 1975లో అకిలన్, 2002లో జయకాంతన్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వారి తర్వాత దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం మళ్లీ ఒక తమిళుడికి ఈ గౌరవం దక్కింది.

**స్టాలిన్ అభినందనలు**

జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన వైరముత్తుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ అభినందనలు తెలిపారు. "తన కవితా పటిమతో తమిళ భాషను శాసిస్తున్న 'కవిపేరరసు' (కవి సామ్రాట్) వైరముత్తుకు జ్ఞానపీఠ్ పురస్కారం దక్కింది. ఈ రోజే నేను వైరముత్తును కలిసి మాట్లాడాను. ఆ భేటీ ముగిసిన కొద్దిసేపటికే ఈ తీపి కబురు రావడం ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసింది" అని ఎక్స్లో పోస్టు పెట్టారు."ఇప్పటి వరకు తమిళ సాహిత్యంలో అకిలన్, జయకాంతన్ అనే ఇద్దరు మహానుభావులకు మాత్రమే దక్కిన ఈ గౌరవం ఇప్పుడు మన 'కవిపేరరసు'ను వరించింది. ప్రాచీన, ఆధునిక కవిత్వ రంగాల్లో అద్భుత ఆవిష్కరణలు చేస్తూ తమిళ సాహితీ ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిన ఆయన, మనందరినీ ఆనంద సముద్రంలో ముంచెత్తారు. ఒకవేళ మన నాయకుడు 'కలైజ్ఞర్' (కరుణానిధి) నేడు మన మధ్య ఉండి ఉంటే, ఆయన వైరముత్తును ఆత్మీయంగా హత్తుకుని ప్రశంసలతో ముంచెత్తేవారు.
ఆయన తరపున నేను వైరముత్తుకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. తమిళనాడు మొత్తం 'కవిపేరరసు'ను అభినందిస్తోంది." అని – ఎం.కె. స్టాలిన్, తమిళనాడు ముఖ్యమంత్రి తన అభినందనలు తెలిపారు"ఘనమైన వారసత్వం కలిగిన తమిళ సాహిత్యం మూడోసారి అత్యున్నత సాహిత్య గౌరవమైన జ్ఞానపీఠ్‌ను అందుకుంది. జయకాంతన్ గారు ఈ పురస్కారం అందుకున్న పావు శతాబ్దం తర్వాత, నా ఆప్త మిత్రుడు 'కవిపేరరసు' వైరముత్తు తమిళ భాషకు ఈ అపారమైన కీర్తిని తీసుకువచ్చారు. ఆయన మాటలు నా చెవుల్లో మారుమోగుతూ, నా హృదయాన్ని తాకి, నా స్నేహంలో అంతర్భాగమయ్యాయి. 'వానం ఎనకొరు బోధి మరం, నాళుమ్ ఎనకదు సేతి తరుమ్' (ఆకాశం నాకొక బోధివృక్షం, అది ప్రతిరోజూ నాకు సందేశాన్నిస్తుంది) అన్న ఆయన కవితా పంక్తులతోనే నా మిత్రుడికి శుభాకాంక్షలు తెలియజేయడం గర్వంగా ఉంది" అని –ప్రముఖ తమిళ నటుడు కమల్ హాసన్, అన్నారు.

# ఫలించిన ప్రధాని మోడీ దౌత్య వ్యూహం


● హోర్ముజ్ జలసంధిని దాటిన భారత ఎల్పీజీ ట్యాంకర్! ● శివాలిక్ ఓడ చుట్టూ రక్షణగా భారత నావికాదళ యుద్ధనౌకలు



న్యూఢిల్లీ : భారతదేశ ప్రజలు ఇది ఒక గుడ్‌న్యూస్.. దీంతోఎల్పీజీ గ్యాస్ కొరత తీరినట్లే.. 40,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని మోసుకొస్తున్న భారతీయ నౌక శివాలిక్ ఇరాన్‌లోని హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తోంది. భారత నావికాదళ యుద్ధనౌకలు శివాలిక్ ఓడ చుట్టూ రక్షణగా ఉన్నాయి. మీడియా నివేదిక ప్రకారం, శివాలిక్ తర్వాత మరో ఎల్పీజీ నిండిన ఓడ హోర్ముజ్ జలసంధిని దాటనుంది.
హోర్ముజ్ జలసంధిని దాటిన తర్వాత, ఈ నౌక రెండు రోజుల్లో భారతదేశానికి చేరుకుంటుందని సమాచారం అందుతోంది. దీని తరువాత, ఎల్పీజీ నిండిన అనేక నౌకలు భారతదేశానికి బయలుదేరుతాయి. అవన్నీ ఇరాన్ నుండి అనుమతి పొందాయి. ఇది భారత ప్రజలకు పెద్ద ఉపశమనం. అంతకుముందు, ప్రధానమంత్రి మోదీ ఈ విషయంపై ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడారు. ఇద్దరు నాయకుల మధ్య సానుకూల సంభాషణ తర్వాతే ఇరాన్ భారత నౌకలను హోర్ముజ్ జలసంధిని దాటడానికి అనుమతించింది. శివాలిక్ షిప్ వంటి ఇతర నౌకలు త్వరలో భారతదేశానికి చేరుకుంటాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.
యుఎఇ సమీపంలోని మినా సకర్ ఓడరేవు ప్రాంతంలో ఒక భారతీయ ఓడ లంగరు వేసి ఉంది. ఆ ఓడలో ఎల్పిజి గ్యాస్ ట్యాంకర్ ఉంది. ఈ ట్యాంకర్ 3.6 మిలియన్ గ్యాస్ సిలిండర్లను నింపగలదు. అమెరికా, ఇజ్రాయెల్ -- ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఓడ కెప్టెన్ వీరేంద్ర సహా, సిబ్బంది ఇక్కడే చిక్కుకుపోయారు. ఓడ కువైట్‌లోని మినా అల్ అహ్మది ఓడరేవు నుండి గుజరాత్‌లోని దీన్‌దయాళ్ కాండ్లా ఓడరేవుకు బయలుదేరింది. ఫిబ్రవరి 28 నుండి, ఓడ యుఎఇ సమీపంలోని మినా సకర్ ఓడరేవు ప్రాంతంలో లంగరు వేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి, నావికాదళానికి కెప్టెన్ వీరేంద్ర బృందాన్ని సురక్షితంగా తిరిగి రావాలని కెప్టెన్ వీరేంద్ర కుటుంబం విజ్ఞప్తి చేసింది.
ఇదిలావుంటే, గత వారం రోజులుగా దేశం ఎల్పిజి గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. గ్యాస్ ఏజెన్సీల వెలుపల ప్రజలు పొడవైన క్యూలు కనిపించాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి గ్యాస్ కొరత గురించి ఇప్పటికీ వెలువడుతున్నాయి. అయితే, భారత ప్రభుత్వం మొదట్లో గ్యాస్ కొరతను ఖండించింది. అలాంటి పరిస్థితి తలెత్తలేదని ప్రజలకు హామీ ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మాట్లాడుతూ, తప్పుడు సమాచారం భయాందోళనలకు గురిచేసి బుకింగ్, నిల్వలకు దారితీసిందని పేర్కొన్నారు. సగటు దేశీయ ఎల్పిజి డెలివరీ దాదాపు రెండున్నర రోజులు మాత్రమే అని పేర్కొన్నారు.గ్యాస్ అక్రమ మళ్లింపును నివారించడానికి డెలివరీ అథెంటికేషన్ కోడ్ (డిఏసి) వ్యవస్థను అమలు చేసినట్లు జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ వ్యవస్థ కింద, వినియోగదారులు తమ సిలిండర్లను స్వీకరించడానికి డెలివరీ వ్యక్తికి ఒక కోడ్‌ను అందించాలి. డిమాండ్‌ను నిర్వహించడానికి తాత్కాలిక చర్యగా, ఎల్పీజీ బుకింగ్‌ల మధ్య కనీస విరామం 21 రోజుల నుండి 25 రోజులకు పెంచారు. ముడి చమురు విషయానికొస్తే, పరిస్థితి చాలా బాగుందని సుజాత శర్మ పేర్కొన్నారు.

## నక్కపల్లి స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు భారీ ఏర్పాట్లు

● ఈనెల 23న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొననున్న కార్యక్రమం ● భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక సూచనలు



సూర్యప్రతినిధి, అనకాపల్లి : అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంత పారిశ్రామికాభివృద్ధిలో కీలక ఘట్టంగా నిలవనున్న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల 23న నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హజరుకానున్నారు.ఈ నేపథ్యంలో కార్యక్రమ వేదికతో పాటు పరిసర ప్రాంతాలను హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.కార్యక్రమం సజావుగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేపట్టాలని, వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నక్కపల్లి ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

# సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధం రద్దు!

● లడఖ్ హింసపై కేంద్ర సర్కార్ కీలక నిర్ణయం
● నాడు అరెస్టయిన సామాజిక కార్యకర్త, ఇంజనీర్ ● సోనమ్ వాంగ్‌చుక్ విడుదల

న్యూఢిల్లీ: లడఖ్‌లో జరిగిన హింసకు సంబంధించి అరెస్టయిన సామాజిక కార్యకర్త, ఇంజనీర్ సోనమ్ వాంగ్‌చుక్‌ను విడుదల చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అతని నిర్బంధాన్ని తక్షణమే రద్దు చేశారు. ఈ చట్టం కింద తన అధికారాలను వినియోగించుకుంటూ, ప్రభుత్వం సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించినట్లు హోం మంత్రిత్వ శాఖ ప్రకటించింది.పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ సెప్టెంబర్ 26, 2025 నుండి జైలులో ఉన్నారు. లడఖ్‌లో శాంతి, స్థిరత్వం, పరస్పర విశ్వాసంతో కూడిన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోం శాఖ పేర్కొంది. ఈ లక్ష్యం కోసం వివిధ వర్గాల చర్చల తర్వాత, జాతీయ భద్రతా చట్టం కింద తక్షణమే సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని నెలల క్రితం లడఖ్‌లో జరిగిన హింసాకాండ తర్వాత సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.సెప్టెంబర్ 24, 2025న లేహ్‌లో జరిగిన హింస తీవ్ర శాంతిభద్రతలకు దారితీసింది. శాంతిభద్రతలను కాపాడే ఉద్దేశ్యంతో లేహ్ జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్ఎస్ఏ నిబంధనల ప్రకారం, సెప్టెంబర్ 26, 2025న సోనమ్ వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకున్నారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిర్బంధ కాలంలో దాదాపు సగం జైలులోనే గడిపాడు.లడఖ్ ప్రాంత ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం లడఖ్‌లోని వివిధ పౌర సమాజ నాయకులతో చర్చలు జరిపింది.
అయితే, ప్రస్తుత షట్‌డౌన్‌లు, నిరసనల వాతావరణం సమాజానికి హానికరంగా మారింది. ఈ నిరసనలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, వ్యాపారాలు, పర్యాటక నిర్వాహకులు, పర్యాటకులతో సహా సమాజంలోని వివిధ వర్గాలను, లడఖ్ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**సోనమ్ వ్యాంగ్‌చుక్ ఎవరు?**

లడఖ్ ప్రాంతానికి చెందిన సోనమ్ వాంగ్‌చుక్ ప్రముఖ ఇంజనీర్. విద్యావేత్తగా సామాజిక కార్యకర్తగా చాలా కాలంగా విద్య, పర్యావరణ సమస్యలలో చురుకుగా ఉన్నారు. లడఖ్‌లో విద్యను మెరుగుపరచడానికి, స్థానిక పర్యావరణాన్ని రక్షించడానికి ఆయన అనేక ప్రచారాలకు నాయకత్వం వహించారు.
"త్రీ ఇడియట్స్" చిత్రంలో అమీర్ ఖాన్ పాత్ర ఫున్సుక్ వాంగ్డు సోనమ్ వాంగ్‌చుక్ నుండి ప్రేరణ పొందారు. కొంతకాలంగా, లడఖ్‌కు సంబంధించిన రాజకీయ, రాజ్యాంగ సమస్యల గురించి కూడా ఆయన గళం విప్పుతున్నారు.
ముఖ్యంగా లడఖ్‌కు రాజ్యాంగ రక్షణ, పర్యావరణ పరిరక్షణ, స్థానిక ప్రజల హక్కుల కోసం ఆయన అనేక నిరసనలు, ఉద్యమాలు నిర్వహించారు.

## శక్తివంతమైన బాలిస్టిక్ మిస్సైల్ సంధించిన నార్త్ కొరియా

కిమ్ జాంగ్ ఏ యుద్ధంకు దారి తీయయన్నవోనని ఆందోళన



న్యూఢిల్లీ: ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ నిర్వహిస్తోన్న జాయింట్ మిలటరీ ఆపరేషన్స్ 15వ రోజుకు చేరుకుంది. దీనికి ముగింపు మాత్రం కనపించట్లేదు. గల్ఫ్ ప్రాంతంలో ఇంధన సరఫరాలు, అంతర్జాతీయ ప్రయాణాలు, భద్రతకు తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 2,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు. వీరిలో ఎక్కువ మంది ఇరాన్‌కు చెందిన వాళ్లే. లెబనాన్, గల్ఫ్ దేశాల్లో కూడా మరణాలు నమోదయ్యాయి.ఈ పరిణామాల మధ్య ఉత్తర కొరియా తెరమీదికి వచ్చింది. తూర్పు తీరం నుంచి ఓ అనుమానాస్పద శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. దక్షిణ కొరియా, జపాన్ ఈ ప్రయోగాన్ని ధృవీకరించాయి కూడా. ప్రయోగించిన వెంటనే ఆ క్షిపణి సముద్రంలో పడిపోయిందని జపాన్ సైన్యాధికారులు తెలిపారు. ఇది ఉత్తర కొరియా తమ సైనిక శక్తిని ప్రదర్శించే ప్రయత్నంగా భావిస్తున్నారు. యుద్ధం అరంభమైన తర్వాత నార్త్ కొరియా బాలిస్టిక్ మిస్సైళ్లను సంధించడం ఇది రెండోసారి.ఇది– ఉత్తర కొరియా యుద్ధ సన్నద్ధతకు అద్దం పట్టినట్టయింది. అంతకుముందు జనవరి 27న కూడా ఉత్తర కొరియా తూర్పు సముద్రం వైపు అనేక షార్ట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ అందించిన వివరాల ప్రకారం– ఉత్తర కొరియా తూర్పు దిశలో ఒక అజ్ఞాత వస్తువును ప్రయోగించిందని, ఇది లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి అయి ఉండవచ్చని అంచనా వేస్తోన్నట్లు దక్షిణ కొరియా 'జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్' ప్రకటించింది. తమ సైనిక అధికారులు ఈ ప్రయోగాన్ని స్పష్టంగా గుర్తించినట్లు తెలిపారు.జపాన్ కూడా ఈ పరిణామంపై స్పందించింది. నిశితంగా పరిశీలిస్తోన్నామని తెలిపింది. ఉత్తర కొరియా ప్రయోగించినది బాలిస్టిక్ క్షిపణి అయి ఉండవచ్చని జపాన్ సైన్యం పేర్కొంది. ఈ అనుమానాస్పద బాలిస్టిక్ క్షిపణి అప్పటికే సముద్రంలో పడిపోయిందని జపాన్ కోస్ట్ గార్డ్ అధికారులు ధృవీకరించారు. ఉత్తర కొరియా నిర్వహించిన ఈ తాజా మిస్సైల్ టెస్ట్.. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్తంగా తమ వార్షిక సైనిక విన్యాసాలు 'ఫ్రీడమ్ షీల్డ్' నిర్వహిస్తున్న సమయంలో చోటు చేసుకుంది.ఈ రెండు దేశాల సైనిక విన్యాసాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తోంది ఉత్తర కొరియా. వాటిని యుద్ధ సన్నాహాలుగా పరిగణిస్తోంది. తాజాగా నిర్వహించిన ఈ క్షిపణి ప్రయోగం అమెరికా, దక్షిణ కొరియాల సంయుక్త విన్యాసాలకు ప్రతిస్పందనగా తన సైనిక సామర్థ్యాలను ప్రదర్శించే ఒక ప్రయత్నంగా అభివర్ణిస్తోన్నారు. ఇరాన్ యుద్ధం రోజురోజుకూ తీవ్రతరమౌతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇది చోటు చేసుకోవడం ప్రాధాన్యతను.

## "రప్పా రప్పా" అంటే ఒక్క సీటు రాదు

● జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ● ప్రజలను భయపెట్టే రాజకీయాలు వైసీపీ మానుకోవాలి ● నాగబాబు ఉచిత సలహా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలపై జనసేన నేత కొణిదెల నాగబాబు తీవ్రంగా స్పందించారు. రాజకీయాల్లో బెదిరింపులు, హింసాత్మక వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రజల్లో ఆ పార్టీపై మరింత వ్యతిరేక భావన పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా వైసీపీ నాయకులు తరచూ ఉపయోగిస్తున్న "రప్పా రప్పా" వంటి మాటలపై ఆయన చురకలు అంటించారు. ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే ప్రస్తుతం ఉన్న రాజకీయ స్థితి మరింత దెబ్బతింటుందని, చివరకు మిగిలి ఉన్న ఒక్క సీటు కూడా కోల్పోయే పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన నాగబాబు, ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని చెప్పారు. కానీ కొంతమంది వైసీపీ నాయకులు మాత్రం ప్రజలతో మాట్లాడేటప్పుడు కూడా బెదిరింపు ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయపెట్టి రాజకీయాలు చేయాలనే భావన తప్పని, అలాంటి మాటలు వినిపిస్తే ప్రజలు మరింతగా ఆ పార్టీకి దూరమవుతారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో ప్రజల తీర్పు స్పష్టంగా కనిపిస్తోందని నాగబాబు పేర్కొన్నారు. గత ఎన్నికల ఫలితాలు వైసీపీకి ప్రజలు ఇచ్చిన గట్టి హెచ్చరిక అని అన్నారు. అయినప్పటికీ ఆ పార్టీ నాయకత్వం ఇంకా తమ వైఖరిని మార్చుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే మాటల్లో మార్పు రావాలని, రాజకీయ సంస్కృతి పాటించాలని సూచించారు. జనసేన పార్టీ ప్రయాణం గురించి కూడా నాగబాబు ప్రస్తావించారు. పార్టీ స్థాపన నుంచి ఎన్నో సవాళ్లు ఎదురైనా కార్యకర్తల అంకితభావం వల్లే పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగుతోందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి రాజకీయాలపై కూడా నాగబాబు స్పందించారు. ప్రజల మద్దతుతో ఏర్పడిన కూటమి బలంగా కొనసాగుతోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడం రాజకీయ పార్టీల ప్రధాన బాధ్యత అని, దాన్ని మర్చిపోతే ఎలాంటి పార్టీ అయినా బలహీనపడటం ఖాయం అని వ్యాఖ్యానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను బెదిరించే విధంగా వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని నాగబాబు సూచించారు. లేకపోతే ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరిగి రాజకీయంగా ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలపై పోరాడితేనే ప్రజల విశ్వాసం తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ నాయకత్వంపై కూడా నాగబాబు పరోక్షంగా విమర్శలు చేశారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రస్తుతం కష్టకాలాన్ని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ప్రజల తీర్పును గౌరవించి రాజకీయ ధోరణిలో మార్పు తీసుకురాకపోతే భవిష్యత్తులో ఆ పార్టీ పరిస్థితి మరింత క్షీణించే అవకాశం ఉందని అన్నారు.

## మీడియాలో జగన్ గంటల గంటలు సోది

ఎమ్మెల్యే గల్లా మాధవి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు అందుకుంటున్న సమయంలో, జగన్మోహన్ రెడ్డి చీకటి పాలన గురించి పదేపదే మాట్లాడటం దురదృష్టకరమని ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యాఖ్యానించారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాధవి గారు మాట్లాడుతూ...గంటల తరబడి మీడియా ముందు వచ్చి జగన్మోహన్ రెడ్డి సోది చెపుతున్నాడని ప్రజలు వాపోతున్నారని, బుద్ధిమాంద్యంతో మాట్లాడుతున్నాడని నవ్వుకుంటున్నారని, ఐదేళ్ల చీకటి పాలన గుర్తు చేసి మానసిక క్షోభ కలిగిస్తున్నాడని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. జగన్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఒక రాజకీయ నాయకుడిగా ప్రజా సమస్యలపై ఏ రోజూ పట్టించుకోలేదని, ఐదేళ్ల అరాచకాలు తట్టుకోలేకే ప్రజలు వైసీపీకి కేవలం 11 సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు.
"కాగ్" అనే పదం పలకలేని వారు ప్రెస్ మీట్లు పెడుతున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పుల కుప్పపై శ్వేతపత్రం విడుదల చేసిందని ఎమ్మెల్యే గల్లా మాధవి గుర్తు చేశారు. నవరత్నాలు పేరుతో సంక్షేమం అందించలేకపోయినా, 9 లక్షల కోట్లకు పైగా అప్పుల భారాన్ని మాత్రం వైసీపీ ప్రజలపై మోపిందని ఆమె దుయ్యబట్టారు. కేవలం స్కామ్‌లు చేయడానికే నవరత్నాలు అనే పేరుతో ప్రజలపై భారం మోపారని, ఆ పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.
వైసీపీ పాలనలో ఎవరి జేబులు నింపుకోవడానికి ఈ అప్పులు చేశారో చెప్పాలని జగన్మోహన్ రెడ్డిని ఆమె ప్రశ్నించారు. ఒక్క నెల కూడా ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేకపోయారని, ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్రానికి తీసుకురాలేకపోయారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయారని ఆమె ఆరోపించారు. ఐదేళ్ల పాటు దోపిడీ తప్ప ప్రజలకు ఉపయోగపడే పని ఏదీ చేయలేదని ఆమె విమర్శించారు. ఒక తల్లికి ఇద్దరు పిల్లలు ఉంటే ఒకరికే అమ్మఒడి ఇచ్చి మరొక బిడ్డకు అన్యాయం చేశారని ఆమె పేర్కొన్నారు. వైసీపీ హయాంలో కాగ్‌కు తెలియకుండా తీసుకున్న అప్పులు, కార్పొరేషన్లను తాకట్టు పెట్టి చేసిన రుణాలు, కేంద్ర నిధులను మళ్లించిన అంశాలపై జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని గల్లా మాధవి డిమాండ్ చేశారు.

# సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధం



● మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ ● డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు సహకారం ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్ మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్‌ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది.

**ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా..**

'తెలంగాణ -- టాంజానియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**వ్యూహాత్మక భాగస్వామ్యం..**

'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'టీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలెడ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే... తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం' అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో – హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఎదగాలి



● మార్పుకు నాయకులు కావాలి ● గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ● ఉద్యోగ సృష్టికర్తలు కావాలి ● బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం ● ఢిల్లీలో జరిగిన సదస్సులో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన లి"షీ స్పార్క్ 2026 "లి కార్యక్రమంలో మంత్రి సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని "బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక–ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి బజార్" ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదనిపేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.



# బండి... జగమొండి...

● 11 గంటల్లో 40 కి.మీలు కొనసాగిన పాదయాత్ర ● మండుటెండను సైతం లెక్క చేయకుండా కొండగట్టుకు చేరిన బండి... ● సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేస్తూ నడిచిన కాషాయ శ్రేణులు ● దిగ్విజయంగా ముగిసిన "అంజన్న" ఆశీర్వాద యాత్ర ● కరీంనగర్ నుండి కొండగట్టు దాకా కాషాయ శ్రేణుల సందడి ● దారి పొడవునా ఫ్లెక్సీలు, మంగళహారతులు, పూల వర్షంతో సంజయ్ కు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులందరితో కలిసి కొండగట్టు అంజన్న సన్నిధికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటానంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు దాదాపు 40 డిగ్రీల మండుటెండను సైతం లెక్క చేయకుండా...మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా, తేనెటీగలు హంగామా సృష్టించినా అదరకుండా బెదరకుండా అన్నీ అధిగమిస్తూ అంజన్న ఆలయ సన్నిధికి చేరుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ తో కలిసి అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిజీగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి అర్ధ రాత్రి 1.30 గంటలకు కరీంనగర్ కు చేరుకున్నారు. మరుసటి ఉదయం 6 గంటలకే లేని రడీ అయ్యి 7 గంటలకే కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుండే అంజన్న ఆశీర్వాద యాత్రను ప్రారంభిస్తున్న మీడియాతో మాట్లాడారు. అక్కడికి చేరుకున్న నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లతోపాటు వేలాది మంది కాషాయ శ్రేణులతో కలిసి కాలినడకన బయలుదేరారు.

**బూట్లు లేకుండా సాక్సులతోనే మండుటెండలో నడిచిన బండి**

రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర కావడంతో...బండి సంజయ్ పాదయాత్రలో బూట్లు వేసుకోలేదు. సన్నిహితులు ఎంత ఒత్తిడి చేసినా బూట్లు వేసుకునేందుకు ససేమిరా అన్నారు. కేవలం సాక్సులతోనే నడక ఆరంభించారు. మండుటెండలో తారు రోడ్డుపై చెప్పులు లేకుండా కొద్దిదూరం నడవాలంటేనే ఇబ్బందిగా ఉంటుంది. కానీ అవేవీ లేకుండా వట్టి సాక్సులతోనే ఏకంగా 40 కి.మీల మేరకు బండి సంజయ్ నడవడం అందరినీ విస్మయానికి గురి చేసింది.

**టెన్తు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా...ట్రాఫిక్ జాం కాకుండా యాత్ర**

ఈరోజే టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడం, 9.30 గంటలకే టెన్త్ పరీక్ష ఆరంభం కావడం... అదే సమయంలో బండి సంజయ్ చేపట్టిన పాదయాత్ర కరీంనగర్ జగిత్యాల హైవేపైకి రావడంతో ట్రాఫిక్ జాం అవుతుందనే ఆందోళన కన్పించింది. కానీ బండి సంజయ్ వేలాది మంది కాషాయ దండుతో హైవేకు ఒకవైపు మాత్రమే... క్రమశిక్షణతో అటు పాదయాత్ర రక్షక దళం, ఇటు పోలీసుల సాయంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాదయాత్రను కొనసాగించడం విశేషం. ఈ విషయంలో పోలీసులకు పూర్తిగా సహకరించాలని, ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పదేపదే బండి సంజయ్ కోరడం గమనార్హం. ఫలితంగా విద్యార్థులకు, వాహనదారులకు పెద్దగా ఇబ్బంది లేకుండా హైవేపై సాఫీగా పాదయాత్ర సాగింది.

**కోన్‌రావుపేటలో తేనెటీగల కలకలం...లెక్క చేయని బండిసంజయ్**

అసలే ఎండా కాలం... 40 డిగ్రీల దాకా ఎండ. మధ్యాహ్నం చెమటలు కక్కుతున్నా లెక్క చేయకుండా బండి సంజయ్ జోష్ తో నడవటం చూసి కాషాయ శ్రేణులంతా మేము సైతం అంటూ అడుగులో అడుగు వేసుకుంటూ కదం తొక్కారు. రామడుగు మండలం కోన్ రావుపేట వద్దకు రాగానే.. అక్కడ భారీ ఎత్తున జనం రావడం....భారీ ఎత్తున డీజే సౌండ్ తో కోలాహలం నెలకొనడం... ఆ జోష్ లో కొందరు కార్యకర్తలు డ్రోన్ ఎగరేయడం... అక్కడే చెట్టుపైనున్న తేనెతుట్టె కదిలి అందులోనుండి తేనెటీగలు బయటకు రావడంతో కాసేపు గందరగోళం నెలకొంది. తేనెటీగల దాడిలో ముగ్గురు కార్పొరేటర్లు, మరో ముగ్గురు కాషాయ శ్రేణులు గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స ఇప్పించారు. అయితే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం తేనెటీగల దాడి చేయకుండా అప్రమత్తమయ్యారు. కాసేపు రోడ్డు పక్కనే ఉన్న బెంచిపై ఆగి సేదదీరారు. పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన అంబులెన్సులో ఉన్న డాక్టర్లు వచ్చి బండి సంజయ్ ను రోటీన్ హెల్త్ చెకప్ చేశారు. కొద్ది నిమిషాల తరువాత అంతా సద్దుమణగడంతో మళ్లీ బండి సంజయ్ తన పాదయాత్రను యాధావిధిగా కొనసాగించారు. సాయంత్రం 7 గంటలకు దొంగలమర్రి ఎక్స్ రోడ్ వద్దకు చేరుకున్నారు. దొంగల మర్రి నుండి రాత్రి 7.30 గంటల వరకు కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకుని "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను దిగ్విజయంగా ముగించనున్నారు. అనంతరం బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇచ్చిన మాట ప్రకారం ఆంజనేయస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఇదీ.. ఇందిరమ్మ ప్రజా పాలన..?




● సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు ● 9 నెలలుగా బీసీ హాస్టళ్ల అద్దెలు చెల్లించని సర్కార్ ● గురుకులాల మెస్ బిల్లులు, అద్దెలు- కరెంట్ బిల్లులు పెండింగ్ ● సర్కార్ నిర్లక్ష్యం వల్ల మూసివేసే పరిస్థితి ● వెంటనే సీఎం చొరవ తీసుకొని.. నిధులు విడుదల చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలోని విద్యారంగంలో తీవ్ర సంక్షోభం నెలకొందని, ఇందిరమ్మ ప్రజా పాలన అంటే ఇదేనా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 9 నెలలగా మెస్ బిల్లులు, 3సంవత్సరాల హాస్టల్ భవనాలు అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంటు బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంలేదన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హాస్టళ్ళు నిర్వహణ భారంగా తయారైందని హాస్టల్ విద్యార్థులకు భోజనం పెట్టి పరిస్థితి లేదని నెల రోజులలో చెల్లించకపోతే మూసివేస్తామని హాస్టల్ అధికారులు అంటున్నారు. వెంటనే ఈ బకాయిలు చెల్లించడానికి బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి ఈ క్రింది డిమాండ్లను తీసుకొని వెళ్తారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు హాస్టల్ అదికారులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది.

దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లో యున్నవి. 3 సంవత్సరాల నుండి అద్ది చెల్లించడం లేదు. విపరీత జాప్యం మూలంగా అద్ది యజమానులు భవనాలు ఖాళీ చేయమని, మేము బ్యాంకు రుణాలు ఎలా కట్టాలి అంటున్నారు. ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. కొందరు హాస్టల్ యాజమానుల అద్దె చెల్లించకపోతే ఖాళీ చేయమని టెదిరిస్తున్నారు...


హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత రెండు సంవత్సరాల నుండి ఎండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. ఇంజనీరింగ్ పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. హాస్టళ్ళలో పని చేసే వర్కర్ల జీతాలు రెండు సంవత్సరాలుగా చెల్లించడం లేదు. నెల, నెల చెల్లించవలసిన జీతాలు రెండు సంవత్సరాలుగా చెల్లించకపోతే ఎలా జీవిస్తారని ప్రశ్నిస్తున్నాము. పైగా మంది వర్కర్లు యుండవలసిన చోట ముగ్గురు పని చేస్తున్నారు. హాస్టల్ వర్కర్లను అదనంగా ఎక్కువ చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం. గత 3 సంవత్సరాల కాలేజీ పీజుల బకాయిలు 8వేల కోట్లు యున్నవి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందిలకు గురువుతున్నారు. కావున వెంటనే చెల్లించాలి. బకాయిలు ఇవ్వక పోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. వారి చదువులపై ప్రభావం పడుతుంది. అందుకోసం వెంటనే బీసీ కాలేజీ హాస్టళ్ళ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు



# పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలకు సిద్ధం

● తుళ్లూరు స్మృతి వనంలో ఏర్పాట్ల పరిశీలన ● రేపు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ ● అధికారులకు మంత్రి సవితమ్మ సూచనలు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఈ నెల 16న తుళ్ళూరులో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అమరజీవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో తుళ్లూరులోని స్మృతి వనంలో జరుగుతున్న పనులను బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పరిశీలించారు. ముఖ్యమంత్రి సభా ప్రాంగణ ఏర్పాట్లు, ఇతర సదుపాయాలను ఆమె అధికారులతో కలిసి సమీక్షించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సవితమ్మ అధికారులు కు దిశానిర్దేశం చేశారు.




# రైతులు ఆయిల్ ఫామ్‌పై దృష్టి సారించాలి

● ఈ పంటవల్ల రైతాంగానికి మేలు జరుగుతుంది ● రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగును విస్తరింపజేస్తాం ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు శనివారం నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలన అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ ఫామ్ కి తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నారు.. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు ప్రకృతి వైపరీత్యాలు దృష్ట రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్న. ఈ ఆయిల్ ఫ్యాక్టరీ కి రూపం తెచ్చిన మంత్రికి ధన్యవాదాలు అంటూ మంత్రి పొన్నం తెలిపారు.

వాణిజ్య సిలిండర్లకే కొరత ..

# వంట గ్యాస్‌కు కాదు

● రాష్ట్రంలో కొరతకు భయపడే భారీగా గ్యాస్ బుకింగ్‌లు ● రాష్ట్రంలో గ్యాస్ కొరతపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్య ● 1.3 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులు ఉన్నారని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వంట గ్యాస్ కొరతకు భయపడి రాష్ట్రంలో ప్రజలు ముందుగానే ఎక్కవ సిలిండర్లను బుకింగ్స్ చేస్తున్నారని దాంతో సాధారణం కంటే రెట్టింపు సిలిండర్లు బుకింగ్ అవుతున్నాయని సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని, కేవలం వాణిజ్య సిలిండర్ల కొరత నే ఉందని స్పష్టం చేశారు. శనివారం నాడు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం అయ్యామన్నారు. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని ప్రస్తుత పరిస్థితులపై డిస్ట్రిబ్యూటర్లతో చర్చించామన్నారు. రాష్ట్రంలో 1.3 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులు ఉన్నారని చెప్పారు. దీపం పథకం కింద 28 లక్షల మంది ఎల్పీజీని వినియోగిస్తున్నారని ప్రతి నెల గృహ వినియోగదారులు 60 లక్షల సిలిండర్లు వాడుతున్నారని చెప్పారు.

**రాష్ట్ర, జిల్లా కమిటీలు ఏర్పాటు:** కాగా తాజాగా పరిస్థితులపై నిన్న సెక్రటేరియట్ లో ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. అపోహలు వద్దన బాట్లింగ్ ప్లాంట్లలో కొరత లేదని చెప్పారు. హోటళ్లకు కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని అయితే బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో రాష్ట్రలో ఎల్పీజీ నిల్వలు సరఫరా, రవాణా వ్యవస్థను సమగ్రంగా పర్యవేక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. సీఎస్ చైర్ పర్సన్ గా, పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పనిచేయనుంది.

# మూసీ బాధితుల గోస

● నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించండి ● సీఎం రేవంత్ నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుంది ● ప్రజల ఆరోగ్యం కోసం చేస్తున్న మంచి పనిని ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దు ● మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మూసీ విషజలాలతో బాధపడుతున్న 40లక్షల మంది బాధితుల గోస చూడండని, మా నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించండని, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం హయత్ నగర్ లోసుమారు 10కోట్ల అంచనా వ్యయంతో 2లేన్ నుండి 4లేన్ రహదారిగా అభివృద్ధి చేస్తున్న పనులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా,ప్రజా అవసరాల మేరకు పలు రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం.. ఇవాళ హయత్ నగర్ సాయిబాబా ఆలయం నుండి జీ స్కూల్ వరకు 4లేన్ రోడ్ గా అభివృద్ధి పనులకు 10 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం.. సోమవారం నుండి పనులు మొదలవుతాయి. గతంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ రోడ్డు కోసం కృషి చేశాను..కేంద్రమంత్రి గడ్కరీ స్వయంగా కోమటి రెడ్డి కృషి వల్లే అని ఆ అంశాన్ని ప్రస్తావించారు.

ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుంది. నాగపూర్ 8కిలోమీటర్లు తర్వాత అతిపెద్దది మన ప్రాంతంలో 6కి.మీ నిర్మిస్తున్నాం. ఈ డబుల్ డెక్కర్ కారిడార్ లో పైన మెట్రో రైలు,నేషనల్ హైవే,కింద స్థానికులు వాహనాలు క్రాస్ చేసేందుకు యాక్సిడెంట్స్ కు ఆస్కారం లేకుండా వెహికిల్ అండర్ పాస్ లు ఏర్పాటు చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతం నుండే మూడు హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్లు రాబోతున్నాయి. ప్రత్యామ్నాయ సిటీగా ఫ్యూచర్ సిటీనీ నిర్మిస్తున్నాం..ఇక్కడ నుండే చెన్నై,బెంగళూరు, ముంబై పూణెను కలుపుతూ.. హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్,హైవే కారిడార్లు రాబోతున్నాయి. మూసీ నది ప్రజెంటేషన్ పై మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటి రెడ్డి సమాధానం చెప్పారు. మూసీ విషజలాలతో బాధపడుతున్న 40లక్షల మంది బాధితుల గోస చూడండి. మా నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించండి 30ఏళ్లకే 60ఏళ్ల మనుషుల లాగా మారిపోతున్నారు..కిడ్నీ,క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులతో సతమతం అవుతున్నారు. నల్లగొండ అంటేనే ఫ్లోరైడ్ జిల్లా..విషపు జలాల జిల్లా అని పేరుంది..ఇక్కడి ప్రజల గోసను మానవత్వంతో అర్థం చేసుకోవాలని కోరుతున్న అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# పాల నుంచి ప్రసాదం వరకు

# సర్వం కల్తీ

**అనారోగ్యానికి హేతువులుగా మారుతున్నకిలీలు**

**పాలు లేకుండా నెయ్యిని సృష్టించగల మహానుభావులు**

**వినియోగదారుడా! తస్మాత్ జాగ్రత్త**

**రోజు నిద్రలేవగానే ఉదయం తీసుకునే పాలు, టీ తయారీకి వాడే టీ పొడి కల్తీ..! వంటల్లో తప్పనిసరిగా వాడే నూనెలు, కారం పొడి, పసుపు కల్తీ..! నెయ్యి, మాంసం కల్తీ..! అంతేనా.. కూరగాయలు, పండ్లు కలుషితం..! సర్వం కలుషితం, కల్తీ మయం..! టిఫిన్ సెంటర్లలో తాగే టీ, తినే ఇడ్లీ, దోసె, పూరీతో సహా అన్నీ కల్తీ. పచారీ షాపులలో లభించే నిత్యావసరాలలో డిమాండ్ ఉన్నవన్నీ కల్తీ. వంటలు, చిట్కా వైద్యం కోసం ఉపయోగించే మిరియాల గింజలలో బొప్పాయి గింజల కల్తీ. బలవర్ధక ఆహారంగా భావించే తేనె లో చక్కెర పాకం కల్తీ. అన్నింటా కల్తీయే రాజ్యమేలుతోంది. ఏది అసలైనదో, ఏది నకిలీదో తెలియని పరిస్థితి. కొందరు అక్రమార్కులు, వ్యాపారులు కల్తీ వ్యాపారంతో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కల్తీ వస్తువులు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. విషపూరిత రంగులు, రసాయనాలను కలపడంతో చర్మ సమస్యలు, గుండెపోటు, పక్షవాతం, క్యాన్సర్ వంటి తీవ్ర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ముంచుకొస్తోంది. రాష్ట్రంలో వెలుగు చూసిన కల్తీ పాల ఘటనతో ఇప్పుడు ఏది అసలో, ఏది నకిలీనో అని భయపడాల్సిన పరిస్థితి. దైనందిన జీవితంలో మనం ఉపయోగించేవి ఎలా కల్తీ అవుతున్నాయో తెలుసుకుందాం.**

**"జాగో...గ్రాహక్! జాగో"...**
**మేలుకో... వినియోగదారుడా! మేలుకో...**

ఈ నినాదం మనం ఎప్పటినుంచో వింటున్నాం. మరి మేల్కొన్నామా? మేల్కొనాలని అనుకుంటున్నామా? అసలు మేల్కొనడం మనకు సాధ్యమయ్యే పనేనా?ప్రతి సంవత్సరం ఈ రోజున అంటే (మార్చి15వ తేదీన) ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటాం. ఈ సంవత్సరం " సురక్షిత ఉత్పత్తులు, నమ్మదగిన వినియోగదారులు " (Safe Products, Trustworthy Customers ) అనే నినాదం తో దీన్ని జరుపుకుంటున్నాం! ఇంతకీ అసలు వినియోగదారులు అంటే ఎవరు? వారికి హక్కులుంటాయా? ఉంటే అవి ఏమిటి? ఈ విషయాలన్నింటినీ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉంది. డబ్బు చెల్లించి వస్తు సేవలను పొందే ప్రతి వ్యక్తి వినియోగదారుడే . అది ఆహారపదార్థాలు కావచ్చు , గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, రియలెస్టేట్ , ఈ కామర్స్, డిజిటల్ సేవలు...ఇలా ఏదైనా కావచ్చు. మనం పొందిన సేవల్లో గానీ, వస్తువుల్లో గానీ, పదార్థాల్లో గానీ, నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019 ప్రకారం సంబంధిత శాఖలకు గానీ, అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే జరిగిన నష్టానికి పరిహారం పొందే హక్కు కూడా ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉంటుంది. నిద్ర లేస్తూనే కల్తీ ఆహార పదార్థాలతో సహజీవనం. పేపర్ తిరగేస్తే... కనీసం రెండు, మూడు వార్తలైనా మన కంటపడతాయి. "కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాలపై దాడి", "హోటళ్లను తనిఖీ చేసిన అధికారులు", "అపరిశుభ్ర వాతావరణంలో నిలువ చేసిన ఆహార పదార్థాలు", "కల్తీ పాలు తాగి పది మంది ఆసుపత్రి పాలు" ఇవే వార్తలు. ప్రొద్దునే మన తలుపు తట్టే పాల పాకెట్ మొదలు, టీ పొడి, మసాలా పొడులు, పసుపు, కారం, ధనియాల పొడి.... ఇలా కాదేది కల్తీకి అనర్హం అన్నట్టు, మనం తినే ప్రతీ ఆహార పదార్థం కల్తీ మయమైపోయింది. చెప్పాలంటే ఒకటి కాదు రెండు కాదు, ఏం తినాలన్నా, ఏం కొనాలన్నా , చివరికి గాలి పీల్చాలన్నాకూడా భయ పడే పరిస్థితి. ఎన్ని తనిఖీలు చేసినా , ఎన్ని దాడులు జరుగుతున్నా, ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎన్ని శిక్షలు పడుతున్నా, కల్తీ వ్యాపారానికి ఎవరూ అడ్డుకట్ట వేయలేక పోతున్నారు.ఇక టీ పొడులు, మసాలాపొడులు, కారం, పసుపు, ధనియాలు... వీటన్నింటిలో కూడా కృత్రిమమైన రంగులతో పాటు, రంపపు పొట్టును కలుపుతున్నట్టు అధికారుల తనిఖీల్లో బయటపడుతోంది. ఈ పదార్థాలను ఏ రూపంలో మనం తీసుకున్నా వాంతులు, విరోచనాలు, ఇంకా చెప్పాలంటే కిడ్నీ, జీర్ణకోశ సమస్యలు ఇలా మరెన్నో మనకు తెలియని రోగాల బారిన పడుతున్నాం. మార్కెట్లో దొరికే మసాలా దినుసులు ఏవీ సురక్షితం కాదూ అని తెలిసినపుడు, వాటిని ఇంట్లో తయారు చేసుకోవడం, మర పట్టించుకోవడం ఉత్తమం. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరికీ టైం ఉండక, అన్నింటికీ మార్కెట్లో దొరికే రెడీ పదార్థాలపైనే ఆధార పడాల్సి వస్తోంది. టైము ఉన్నవారు సైతం అందుబాటులో ఉంది కదా అని కొంటున్నారు.

## చాక్లెట్లు



చిన్నపిల్లలకి చాలా ఇష్టమయినవి, వారిని అమితంగా ఆకర్షించేవి చాక్లెట్లు, ఐస్క్రీములు... ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారస్తులు పాఠశాలల దగ్గర కల్తీ చాక్లెట్లు, నాసిరకం ఐస్క్రీములు విక్రయిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతే కాదు, చాక్లెట్ల రూపంలో మాదకద్రవ్యాలను సైతం అమ్మకానికి పెడుతున్నారు. వీటికి అలవాటు పడిన యువత, శారీరక, మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. పిల్లలైతే వాంతులు విరోచనాలతో ఆసుపత్రి పాలవుతున్నారు. ఇలాంటి వ్యాపారాల మీద ప్రభుత్వ అజమాయిషీ, నియంత్రణ అరొకరగానే ఉంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇవేవీ లెక్క చేయని కొంత మంది వ్యాపారులు తమ పనిని దర్జాగా కొనసాగిస్తునే ఉన్నారు. ముఖ్యంగా ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో ఉండే షాపులలో వారు ఏమి అమ్ముతున్నారు? పిల్లలు ఏమి కొంటున్నారు? ఏమి తింటున్నారు... అనేది ఒక కంట కనిపెడుతూ ఉండాలి. వారికి పాకెట్ మనీ అంటూ డబ్బులివ్వటం అలవాటు చేయకూడదు. అయినప్పటికీ ఏదో ఒక సందర్భం లో పిల్లలకు బయట ఆహారం వల్ల ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రభుత్వం కూడా పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ఏమి జరుగుతుంది అనే దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అందుకు తరచూ తనిఖీలు నిర్వహించాలి. బాధ్యులైన వారిపై కఠిన శిక్షలు అమలు పరచాలి. అప్పుడే కొంతవరకైనా ఈ సమస్యను అధిగమించగలం.





## పాలు




సాధారణంగా ప్రతి ఇంట్లోనూ నిద్ర లేవగానే పాలు, టీ, కాఫీ, మనకు నచ్చిన వాటిలో ఏదో ఒకటి తాగడంతోనే దినచర్య మొదలవుతుంది. అయితే మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య జరుగుతున్న కల్తీపాల సంఘటనలు ప్రజలను తీవ్ర భయభ్రాం తులకు గురిచేస్తున్నాయి. పాలు తాగకుండా ఉండలేని పరిస్థితి, తాగితే ఎక్కడ ప్రాణాల మీదికి వస్తుందోనన్న భయం. ఈ రెండింటి మధ్య నలిగి పోతున్నది సాదారణ ప్రజానీకం. ఇంకా చెప్పాలంటే ముఖ్యంగా బలవు తున్నది చంటి పిల్లలు, వృద్ధులు.స్టార్చ్, చక్కెర, డిటర్జెంట్, యూరియా, సింథటిక్ పాలపొడి వంటి పదార్థాలతో తయారు చేసిన ఈ పాలు రంగులో, చిక్కదనం లో నిజమైన పాలనే మాదిరిగానే ఉంటాయి. అందుకే తొందరగా ఈ కల్తీ పాలను గుర్తించలేము . కారణాలు ఏవైనా ఇవి ఆరోగ్యానికి ఎంత హానిచేస్తాయో గత నెలలో ఆంధ్రప్రదేశలోని రాజమండ్రి (లాలాచెరువు ప్రాంతం)లో జరిగిన కల్తీ పాల ఘటన తెలియజేస్తోంది.

అనారోగ్యం పాలైనప్పుడు జరిగిన పొరపాటున తెలుసుకుంటున్నారు. ఈ మధ్య అధికారులు ఎక్కువ తనిఖీలు జరుపుతున్నది హోటళ్లు, స్వీట్ షాపులపైన. గత కొంత కాలంగా జరిగిన సంఘటనలను పరిశీలించినట్టయితే కొన్ని ప్రముఖ హోటళ్ళు, స్వీట్ షాపులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే విషయం స్పష్టమవుతోంది. ఇది చాలా బాధాకరమైన విషయం. పలు హోటళ్లలో అపరిశుభ్ర వాతావరణంలో కిచెన్ గదులు, మిగిలిన, గడువు తీరిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయడం, స్వీట్లలో కృత్రిమ రంగులను కలపడం, అమ్మకానికి ఉంచిన వాటిని ఈగలు, దోమలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోకపోవడం, గడువు తీరిన స్వీట్లను సైతం అమ్మకానికి పెట్టడం, వంటి సంఘటనలు రోజూ ఎక్కడో ఒకచోట జరుగుతున్నవే. ఇవన్నీ చూస్తుంటే వేలకు వేలు డబ్బు పెట్టి మనం అనారోగ్యాన్ని కొనుక్కుంటు న్నామేమో అనిపిస్తోంది. ఇది ఒక మహానగరానికి మాత్రమే పరిమితమైన విషయం కాదు. పట్టణాల్లో , గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి. మరి ఇలాంటపుడు వినియోగదారులుగా మనం ఏం చేయాలి? అంటే... ముందు మనకు ఉన్న చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలి. ఆహార భద్రతా చట్టం (Food Safety Act, 2006) ప్రకారం కల్తీ ఆహారం విక్రయించడం నేరం. కనుక బాధితులు ఎవరైనా కల్తీ ఆహారం వల్ల అనారోగ్యం బారిన పడితే వినియోగదారుల సంరక్షణ చట్టం (జశీఅంబఎవతీ ౹ాతీశీవచ్ఱశీఅ ాచ్ష్, 2019) ప్రకారం సంబంధిత అధికారులకు, శాఖలకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు ( ఆ ఎ్ శ ం్ భద్రతాధికారులు) నమూనాలు సేకరించి, పరీక్షలు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటారు.పళ్ళ రసాలు: ఒరిజినల్ పళ్ళ రసాలు అని చెప్పుకునే కొన్ని బ్రాండెడ్ శీతల పానీయ ప్యాకెట్ల మీద సైతం "నో షుగర్ ఆడెడ్" అని పెద్ద పెద్ద అక్షరాలతో ముద్రించబడి ఉంటుంది. కానీ అందులో ఉపయోగించిన పదార్థాల జాబితా చూస్తే తెలుస్తుంది అందులో చక్కెర కూడా ఉందని. ఆరోగ్య సూత్రాలు పాటించే నేటి యువత అవి స్వచ్ఛమైనవి అనే భావనతో ఎక్కువగా వాడుతున్నారు. ఫలితంగా ఊబకాయం, మధుమేహం వంటి సమస్యల బారిన పడుతున్నారు. మార్కెట్లో దొరికే పళ్ళ రసాలు, అందులో కలిపే కృత్రిమ రంగులు ఆరోగ్యానికి హానికరం అని వైద్యులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ఆ అలవాట్లను మానుకోలేక పోతున్నారు. ఇక మరో విషయం కూడా, ఇప్పుడు వేసవి కాలం మొదలైంది కాబట్టి ముఖ్యంగా దాహార్తిని తీర్చే మంచినీళ్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అధిక డిమాండ్ దృష్ట్యా మామూలు బోరు నీళ్ళనే మినరల్ వాటర్ పేరిట ప్యాకెట్లలో, కాన్లలో నింపి సొమ్ము చేసుకునే చిన్నా, చితక కంపెనీలు కూడా బయలుదేరుతాయి. బయట తాగే నీరు ఎప్పుడు సురక్షితం కాదు అనే విషయం మనం గుర్తుంచుకోవాలి. బయటకు వెళ్ళినప్పుడు మన మంచినీళ్ల బాటిల్ వెంట తీసుకువెళ్లాలి. మార్కెట్లో దొరుకుతాయి కదా అనుకుంటాం. ప్రాణాధారమైన నీరు ఎంతగా కల్తీ మయం అయ్యిందంటే వాటి మీద ఉండే అక్షరాలను తారుమారు చేసి, అచ్చంగా బ్రాండెడ్ బాటిళ్లను పోలినట్టు ఉండే నకిలీ నీళ్ళ బాటిళ్లు మార్కెట్లో రాజ్యమేలుతున్నాయి. ఇటువంటి కల్తీ నీళ్లు తాగడం వల్ల వాంతులు, విరోచనాలు, డయేరియా, డిహైడ్రేషన్, బారిన పడే ప్రమాదం ఉంది. మన దృష్టికి వచ్చిన ఇలాంటి నాసిరకం ఆహార పదార్థాలు, పానీయాల గురిచి మనము వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా కానీ ఆర్థికంగా కానీ నష్టం వాటిల్లినపుడు పరిహారం పొందే హక్కు కూడా మనకు ఉంటుంది. సమస్య వచ్చిన తర్వాత బాధ పడేకంటే ముందు జాగ్రత్త తీసుకోవడం అన్నీ విధాలా మంచిది. మరీ అవసరం అనుకున్నపుడు బయట కొబ్బరి బొండాలు వంటి సహజమైన నీటిని తాగాలి. ఇక చివరిగా... ఈ కల్తీ భూతం కేవలం ప్రజలనే, కాదు దేవుళ్ళను సైతం వదలి పెట్టడంలేదు అనిపిస్తోంది. ఈ మధ్యకాలంలో పలు దేవాలయ ప్రసాదాల మీద జరుగుతున్న చర్చలు, ఆరోపణలు, వాదోపవాదాలు, పరిణామాలు, చూస్తుంటే భక్తి కూడా కల్తీమయమైపోయింది అనే భావన ప్రజల్లో కలుగుతోంది. అయితే జరిగిన, జరుగుతున్న దాంట్లో ఏది వాస్తవం? ఏది అవాస్తవం? అనేది మనం ఎవరమూ నిర్ణయించలేము. తీర్పు చెప్పలేము. ఆ సంఘటనలకు సంబంధించిన విచారణలు, ఆదేశాలు, పరిశోధనలు జరుగుతూ ఉన్నాయి. అయితే ఇక్కడ ఒక్క విషయం మాత్రం గమనించాలి మనం! భక్తులు కూడా వినియోగదారులే అని. ఇప్పటివరకు మనం మాట్లాడుకున్నవిషయాలు మనం తీసుకునే ఆహారానికి సంబంధించినవి మాత్రమే. ఇవేకాక ముందు చెప్పుకున్నట్టుగా వినియోగదారుల చట్టం పరిధిలోకి వచ్చేవి, వినియోగదారులుగా మన హక్కులను , బాధ్యతలను తెలియజేసేవి మరెన్నో ఉన్నాయి. మనం పొందిన వస్తు నాణ్యతలో గానీ, సేవలను ఉపయోగించుకోవడంలో గానీ ప్రత్యక్షంగానైనా , పరోక్షంగానైనా లోపాలు ఉన్నట్టయితే ప్రభుత్వానికి , సంబంధిత అధికారులకు తెలియజేయడం కూడా మన బాధ్యతే అన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. ఇక "వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019" గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం అవసరం. దీనివల్ల మనకూ, మన చుట్టూ ఉన్నసమాజానికి కూడా మేలు కలుగుతుంది.

## కూరగాయలు,పండ్లు



మన రోజువారీ ఆహారంలో కూరగాయలు, పండ్లు ముఖ్యమైనవి. ఇవి రైతుల నుంచి మార్కెట్ కు వచ్చిన తరువాత తాజాగా కనిపించడానికి , వాటిని నిలువ చేయడానికి వ్యాపారులు మరిన్ని రసాయనాలు, స్ప్రేలు వాడుతున్నారు. వీటివల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ విషయంలో మనం తప్పకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులు ఏం చెపుతున్నారంటే.... పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వాడే ముందు ఉప్పునీటితో జాగ్రత్తలు తీసుకుంటాం. కడగాలి. నాణ్యతను నిర్ధారించుకున్న తరువాతనే కొనాలి తప్ప ఆకర్షణీయంగా కనిపించే రంగులను చూసి మోసపోవద్దు. ఇక అవకాశం ఉన్నవారు, స్థానిక రైతుల నుండి లేదా వ్యాపారుల నుండి కొనుగోలు చేయాలి అంటున్నారు. అలాగే ప్రజల బలహీనతను ఆసరాగా చేసుకుని ఈ మధ్య ఆర్గానిక్ పేరుతో విక్రయిస్తున్న వస్తువులను కూడా నిజమా? కాదా? అని నిర్ధారించుకున్న తరువాతనే కొనడం ఉత్తమం అని వారు సూచిస్తున్నారు.

## మసాలా దినుసులు



పసుపు, కారం, మసాలా పొడులు, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఇవన్నీ ఏదో రకంగా రోజూ మనం ఆహారంలో తీసుకుంటూనే ఉంటాం. ముఖ్యంగా హైదరాబాదులో ఈ మధ్య జరుగుతున్న దాడుల్లో, తనిఖీల్లో ఎక్కువగా పట్టుబడుతున్నది కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్. నగర శివారులో పెద్ద ఎత్తున టెంట్లు వేసుకుని దీన్ని ఒక పరిశ్రమగా ఏర్పాట్లు చేసుకున్నారు. కుల,మత, వర్గ, సామాజిక స్థాయీ భేదాలు లేకుండా అందరూ ఉపయోగించేది ఈ అల్లం వెల్లుల్లి పేస్ట్. దీనికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది కనుకనే కల్తీ రాయళ్లు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడినిచ్చేఈ అల్లం వెల్లుల్లి పేస్టు వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. ఇందులో కుళ్ళిపోయిన అల్లం, కుళ్ళిపోయిన వెల్లుల్లిపాయలు, అపరిశుభ్ర వాతావరణంలో, పాడైపోయిన, పనికిరాని డ్రమ్ముల్లో, తయారుచేసి డబ్బాలపై అందమైన సీలు వేసి అమ్ముతున్నారు. పట్టుబడిన ప్రతిసారి అధికారులు ప్రజలకు చెబుతూనే ఉన్నారు... లోకల్ గా తయారయ్యే ఏ అల్లం వెల్లుల్లి పేస్టుని వాడవద్దు అని. కానీ తక్కువ రేటుకు దొరుకుతుందనో లేదా మరే కారణం చేతనో కొంతమంది దీన్నే వాడుతూ ఉంటారు.

**అందరికీ ప్రపంచ వినియోగదారుల దినోత్సవ శుభాకాంక్షలు!**

ఫోన్: 9494541268
హైదరాబాద్

సూర్య స్పోర్ట్స్ పేజీ

# వరల్డ్ కప్ ప్రైజ్ మనీ

## ఒక్కో సంవత్సరం ఒక్కొక్కరికి ఎంత ?



| టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్ | విజేత | ప్రైజ్‌మనీ |
|---|---|---|
| 2007 | భారత్ | రూ.2.02 కోట్లు |
| 2009 | పాకిస్థాన్ | రూ.3.63 కోట్లు |
| 2010 | ఇంగ్లాండ్ | రూ.4.57 కోట్లు |
| 2012 | వెస్టిండీస్ | రూ.5.34 కోట్లు |
| 2014 | శ్రీలంక | రూ.6.71 కోట్లు |
| 2016 | వెస్టిండీస్ | రూ.10.75 కోట్లు |
| 2021 | ఆస్ట్రేలియా | రూ.12.00 కోట్లు |
| 2022 | ఇంగ్లాండ్ | రూ.13.20 కోట్లు |
| 2024 | భారత్ | రూ.20.42 కోట్లు |
| 2026 | భారత్ | రూ.24.50 కోట్లు |

2026 టీ20 వరల్డ్కప్ ఛాంపియన్గా నిలిచిన భారత్కు బీసీసీఐ భారీ ప్రైజ్మనీ అందించనుంది. జట్టుకు రూ.131 కోట్లు బోర్డు రీసెంట్గా ప్రకటించింది. అంటే విజేతకు ఐసీసీ ఇవ్వనున్న రూ. 24.50 కోట్లకు అదనంగా బీసీసీఐ ఈ మొత్తాన్ని ఇవ్వనుంది. ఈ క్రమంలో పొట్టి కప్పు టోర్నమెంట్ ప్రైజ్మనీ క్రీడావర్గాల్లో హాట్టాపిక్గా మారింది. అయితే 2007లో టీ20 వరల్డ్కప్ ప్రారంభమైనప్పటి నుంచి ఐసీసీ ప్రతీ ఎడిషన్కు ప్రైజ్మనీని పెంచుతూ వస్తోంది.మరోవైపు, ఐసీసీ టోర్నీ ఏదైనాగానీ భారత్ ఛాంపియన్గా నిలిస్తే, బీసీసీఐ అదనంగా భారీ ప్రోత్సాహకం అందిస్తుంటుంది. అలా గతంలోనూ టీమ్ఇండియా వరల్డ్కప్ నెగ్గిన సందర్భాల్లో బోర్డు ప్రైజ్మనీ అందించింది. అయితే తాజా వరల్డ్కప్తో కలిపి భారత్ ఇప్పటిదాకా ఐదుసార్లు విశ్వ విజేతగా నిలిచింది. ఇందులో రెండుసార్లు వన్డే, మూడుసార్లు టీ20 ప్రపంచకప్పు ముద్దాడింది. ఇందులో కపిల్ దేవ్ సారథ్యంలో వన్డే వరల్డ్కప్ (1983) నెగ్గిన సందర్భాన్ని మినహాయిస్తే, మిగిలిన నాలుగుసార్లు కూడా భారత్ జట్టుకు బీసీసీఐ భారీగానే ప్రైజ్మనీ అందించింది. ఈ క్రమంలోనే 2007లో టీమ్ఇండియా పొట్టికప్పు నెగ్గినప్పుడు బోర్డు తొలిసారి ప్రైజ్మనీ ప్రకటించింది. మరి అప్పుడు ఎంత ఇచ్చింది? ఆ తర్వాత వరల్డ్కప్ నెగ్గినప్పుడల్లా ఎంత ప్రైజ్మనీ ప్రకటించింది? అలాగే ప్రతీ టీ20 వరల్డ్కప్ ఎడిషన్కు ఐసీసీ ప్రైజ్మనీని ఎంతెంత పెంచుతూ వస్తుంది? అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం!

ఐసీసీ ప్రైజ్మనీ ఎడిషన్లవారీగా!

2007లో ఐసీసీ టీ20 వరల్డ్కప్పు తొలిసారి నిర్వహించింది. ఇందులో భారత్ విశ్వవిజేతగా నిలిచింది. మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్సీలో ఆడిన టీమ్ఇండియా ఫైనల్లో పాకిస్థాన్ను ఓడించి ఛాంపియన్గా నిలిచింది. దీంతో అప్పుడు ఐసీసీ రూ. 2.02 కోట్ల ప్రైజ్మనీ అందించింది.

**2026కు భారీగా :** తాజాగా విశ్వవిజేతగా నిలిచిన భారత్కు బీసీసీఐ రూ. 131 కోట్ల నజరానా ప్రకటించింది. ఇప్పటిదాకా పురుషులు, మహిళల క్రికెట్లో బీసీసీఐ అందించిన అత్యధిక ప్రైజ్మనీ ఇదే కావడం విశేషం. ఈ ప్రైజ్మనీని ఆటగాళ్లు, సిబ్బంది, ఫిజియో, కోచ్లకు పంచనున్నారు. ఇలాగే ఇటీవల 2026 అండర్ 19 వరల్డ్కప్ ఛాంపియన్గా నిలిచిన యువ భారత్కు కూడా బీసీసీఐ ప్రైజ్మనీ అందించింది. ఈ టోర్నీ విజేత టీమ్ఇండియాకు రూ. 7.5 కోట్ల ప్రైజ్మనీ ఇచ్చింది.

**2025లో ఎంతంటే?**

గతేడాది నవంబర్లో సొంతగడ్డపై జరిగిన మహిళల వన్డే వరల్డ్కప్లో భారత అమ్మాయిలు ఛాంపియన్లుగా నిలిచారు. నవీముంబయి వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో భారత్ 52 పరుగుల తేడాతో నెగ్గి సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల విభాగంలో వన్డే వరల్డ్కప్ నెగ్గడం భారత్కు ఇదే తొలిసారి కావడంతో దేశంలో సంబరాలు అంబరాన్నంటాయి. దీంతో బీసీసీఐ కూడా మహిళల క్రికెట్కు ప్రోత్సాహకంగా రూ. 51 కోట్ల భారీ ప్రైజ్మనీ ప్రకటించింది.

## ఐపీఎల్ వెనుకున్న అసలు 'గేమ్'

- ఒక్కో మ్యాచ్ ప్రసార హక్కుల విలువ దాదాపు 150 కోట్లు పైమాటే!
- బీసీసీఐ ఇచ్చిన షెడ్యూల్ 20 రోజులే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఐపీఎల్ షెడ్యూల్ వచ్చేసింది.. మార్చి 28న ఫస్ట్ మ్యాచ్ అని అందరికీ తెలుసు. కానీ, ఈ 19వ సీజన్ గురించి బయటకు రాని కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేవలం స్కోర్లు, షెడ్యూలే కాకుండా.. ఈసారి ఐపీఎల్ వెనుక ఉన్న అసలు 'గేమ్' ఏంటో ఈ కథనంలో చూద్దాం.

1. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లీగ్గా..

ఐపీఎల్ 2026 తో ఒక కొత్త రికార్డు సృష్టించబోతోంది. బ్రాండ్ వాల్యూ పరంగా అమెరికాలోని ఎన్ ఎఫ్ ఎల్ తర్వాత ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన రెండో లీగ్గా ఐపీఎల్ నిలిచింది. ఈ సీజన్లో ఒక్కో మ్యాచ్ ప్రసార హక్కుల విలువ దాదాపు ?150 కోట్లు పైమాటే! అంటే ఒక్క బంతి పడితే కొన్ని లక్షల రూపాయల ఆదాయం అన్నమాట.

2. 'స్మార్ట్' బాల్స్ వస్తున్నాయ్!

ఈసారి ఐపీఎల్లో కొన్ని మ్యాచ్ల్లో ప్రయోగాత్మకంగా 'స్మార్ట్ క్రికెట్ బాల్స్' వాడబోతున్నట్లు సమాచారం. ఈ బాల్ లోపల ఒక చిన్న మైక్రోచిప్ ఉంటుంది. బౌలర్ వేగం, బంతి ఎంత తిరిగింది (స్పిన్) బ్యాట్కు తగిలినప్పుడు వచ్చే ఇంపాక్ట్ వంటి డేటాను ఈ చిప్ సెకన్ల వ్యవధిలో అంపైర్లకు పంపిస్తుంది. దీనివల్ల డెసిషన్స్ ఇంకా పక్కాగా వస్తాయి.

3. ఎన్నికల ఎఫెక్ట్: విదేశాల్లో ఐపీఎల్?

బీసీసీఐ ప్రస్తుతానికి 20 రోజుల షెడ్యూలే ఇచ్చింది. అయితే దేశంలో ఎన్నికల తేదీలు గనుక క్రికెట్ మ్యాచ్లతో క్లాష్ అయితే.. రెండో సగం మ్యాచ్లను దుబాయ్ లేదా లండన్ కి మార్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


4. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్లో మార్పులు!

గత రెండు సీజన్లుగా 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్ వల్ల ఆల్ రౌండర్లకు అన్యాయం జరుగుతుందని రోహిత్ శర్మ లాంటి సీనియర్లు చెప్పారు. దీంతో ఈసారి ఆ రూల్ను మరింత ఆసక్తికరంగా మార్చబోతున్నారు. కేవలం ఇండియన్ అన్క్యాప్డ్ ప్లేయర్లను మాత్రమే ఇంపాక్ట్ ప్లేయర్గా తీసుకునేలా నిబంధన తెచ్చే ఆలోచనలో ఉంది.

## బిన్నీ, ద్రవిడ్, మిథాలీకి జీవిత సాఫల్య పురస్కారం







భారత దిగ్గజ క్రికెటర్లు రోజర్ బిన్నీ, రాహుల్ ద్రవిడ్, మిథాలీ రాజ్ అరుదైన గౌరవం దక్కింది. తమతమ కెరీర్లో భారత క్రికెట్కు అందించిన సేవలకు గానూ బీసీసీఐ ఈ ముగ్గురిని 'జీవితకాల సాఫల్య పురస్కారం' (జీవిత సాఫల్య పురస్కారం)తో గౌరవించింది. కల్నల్ జఖ నాయుడు పేరుతో ఇస్తున్న ఈ పురస్కారానికి ఈసారి ఈ ముగ్గురు ఎంపికయ్యారు. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు.

అలాగే 2024- 25 ఏడాదికిగానూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత క్రికెటర్లకు బీసీసీఐ నమన్ అవార్డులు ప్రకటించింది. అత్యుత్తమ అంతర్జాతీయ పురుష క్రికెటర్గా వన్డే, టెస్టు ఫార్మాట్ కెప్టెన్ శుభ్మన్ గిల్ను ఎంపిక చేసింది. అలాగే మహిళల విభాగంలో స్మృతి మంధాన ఉత్తమ అంతర్జాతీయ మహిళా క్రికెటర్గా వరుసగా రెండోసారి ఎంపికైంది. వీళ్లతోపాటు ఆయా విభాగాల్లో బీసీసీ నమన్ అవార్డులు ప్రకటించింది. మార్చి 15న దిల్లీ వేదికగా జరగనున్న కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రదానం ఉంటుంది.

2024- 2025 - నమన్ పురస్కారాల పూర్తి జాబితా

- కల్నల్ సి.కె. నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారం : రాహుల్ ద్రవిడ్
- కల్నల్ సి.కె. నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారం: రోజర్ బిన్నీ
- బిసిసిఐ మహిళల జీవితకాల సాఫల్య పురస్కారం: మిథాలీ రాజ్
- పాలి ఉమ్రిగర్ పురస్కారం -అత్యుత్తమ అంతర్జాతీయ పురుష క్రికెటర్ : శుభ్మన్ గిల్
- అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెటర్ : స్మృతి మంధాన
- అత్యుత్తమ అంతర్జాతీయ అరంగేట్రం (పురుషులు) : హర్షిత్ రాణా
- అత్యుత్తమ అంతర్జాతీయ అరంగేట్రం (మహిళలు): ఎన్ శ్రీ చరణి
- అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన మహిళా క్రికెటర్ : స్మృతి మంధాన
- అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన మహిళా క్రికెటర్ : దీప్తి శర్మ
- బిసిసిఐ దేశవాళీ టోర్నమెంట్లలో అత్యుత్తమ ప్రదర్శన: ముంబయి క్రికెట్ అసోసియేషన్
- లాలా అమర్నాథ్ పురస్కారం - రంజీ ట్రోఫీలో అత్యుత్తమ ఆల్రౌండర్ (ఎలైట్ గ్రూప్): హర్ష్ దూబే (విదర్భ)
- లాలా అమర్నాథ్ పురస్కారం - దేశవాళీ పరిమిత ఓవర్ల పోటీలలో అత్యుత్తమ ఆల్రౌండర్: ఆయుష్ మత్రే (ముంబయి)
- మాధవరావు సింధియా పురస్కారం - రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు (ప్లేట్ గ్రూప్): స్నేహల్ కౌతంకర్ (గోవా)
- మాధవరావు సింధియా పురస్కారం - రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు (ఎలైట్ గ్రూప్): వై వి రాథోడ్ (విదర్భ)
- మాధవరావు సింధియా పురస్కారం - రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు (ప్లేట్ గ్రూప్): సుచిత్ జె (నాగాలాండ్)
- మాధవరావు సింధియా పురస్కారం - రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు (ఎలైట్ గ్రూప్): హర్ష్ దూబే (విదర్భ)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ - యు23 కల్నల్ సి.కె. నాయుడు ట్రోఫీ అత్యధిక పరుగులు (ప్లేట్ గ్రూప్) జశ్వంత్ శ్రీరామ్ (పుదుచ్చేరి)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: యు23 కల్నల్ సి.కె. నాయుడు ట్రోఫీ అత్యధిక పరుగులు (ఎలైట్ గ్రూప్) - మాక్నీల్ హెచ్. ఎన్ (కర్ణాటక)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ : యు23 కల్నల్ సి.కె. నాయుడు ట్రోఫీ అత్యధిక వికెట్లు (ప్లేట్ గ్రూప్) : దీప్జ్యోత్ సైకియా (అసోం)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: యు23 కల్నల్ సి.కె. నాయుడు ట్రోఫీ అత్యధిక వికెట్లు (ఎలైట్ గ్రూప్) : విక్కీ (మహారాష్ట్ర)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ : యు19 కూచ్ బెహార్ ట్రోఫీ అత్యధిక పరుగులు (ప్లేట్ గ్రూప్) : రాఘవన్ రామమూర్తి (పుదుచ్చేరి)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ : యు19 కూచ్ బెహార్ ట్రోఫీ అత్యధిక పరుగులు (ఎలైట్ గ్రూప్) : నిత్య జే పాండ్ర (బరోడా)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ : యు19 కూచ్ బెహార్ ట్రోఫీ అత్యధిక వికెట్లు (ప్లేట్ గ్రూప్)- అర్కాజిత్ రాయ్ (త్రిపుర)
- ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ : యు19 కూచ్ బెహార్ ట్రోఫీ అత్యధిక వికెట్లు తీసిన (ఎలైట్ గ్రూప్) ఎలైట్ : హేమచదేశన్ జీ(తమిళనాడు)
- జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ : యు16 విజయ్ మర్చంట్ ట్రోఫీ అత్యధిక పరుగులు (ప్లేట్ గ్రూప్) : ప్రీతమ్ రాజ్ (బిహార్)
- జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ : యు16 విజయ్ మర్చంట్ ట్రోఫీ అత్యధిక పరుగులు (ఎలైట్ గ్రూప్) : శంతను సింగ్ (ఉత్తరప్రదేశ్)
- జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: యు16 విజయ్ మర్చంట్ ట్రోఫీ అత్యధిక వికెట్లు (ప్లేట్ గ్రూప్) : కిషన్ సర్కార్ (త్రిపుర)
- జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: యు16 విజయ్ మర్చంట్ ట్రోఫీ అత్యధిక వికెట్లు (ఎలైట్ గ్రూప్) : యశ్వర్ధన్ సింగ్

## యూరో-2032 కోసం రోమ్‌లో కొత్త స్టేడియం



యూరో 2032 ఆటలను నిర్వహించే ఉద్దేశ్యంతో ఇటాలియన్ రాజధాని యొక్క ఈశాన్యంలో కొత్త స్టేడియం నిర్మించాలనే సెరీ ఎ క్లబ్ రోమా ప్రణాళికకు అనుకూలంగా రోమ్ నగర కౌన్సిల్ శుక్రవారం అత్యధికంగా ఓటు వేసింది. 44 నగర కౌన్సిలర్లలో 39 మంది 2027లో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్ట్ కోసం క్లబ్ సమర్పించిన "సాంకేతిక మరియు ఆర్థిక సాధ్యాసాధ్యాల అధ్యయనం"కు అంగీకరించారు. "ఈ స్టేడియంకు అనుకూలంగా బలమైన మెజారిటీ ఉన్నందున మేమందరం చాలా సంతోషంగా ఉన్నాము" అని రోమ్ మేయర్ రాబర్టో గ్వాల్టియరీ అన్నారు. "2027 మొదటి అర్ధభాగంలో నిర్మాణం ప్రారంభం కావచ్చని మేము ఊహించాము. అప్పుడు యూరో 2032 మ్యాచ్లను నిర్వహించడానికి మేము దానిని సిద్ధం చేయవచ్చు." ఇటలీ 2032లో టర్కీతో కలిసి యూరోపియన్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్లను నిర్వహిస్తుంది.అయితే, ఈ ప్రాజెక్టుకు ఇంకా వివిధ ప్రభుత్వ సంస్థల నుండి, ముఖ్యంగా ప్రాంతీయ స్థాయిలో ఆమోదం అవసరం.రోమా నగరం యొక్క స్టేడియో ఒలింపికోను చిరకాల ప్రత్యర్థి లాజియోతో పంచుకుంటుంది, కానీ రెండు క్లబ్లు చాలా సంవత్సరాలుగా తమ సొంత స్టేడియంల కోసం పోటీ పడుతున్నాయి.అమెరికన్ ఫ్రైడ్కిన్ కుటుంబం నియంత్రణలో ఉన్న గియాల్లోరోస్సీ, నగరానికి ఈశాన్యంలోని పియట్రాలాటాలో 60,000 సీట్ల స్టేడియం ప్రాజెక్టుపై చాలా నెలలుగా పనిచేస్తోంది, దీని మొత్తం అంచనా వ్యయం ఒక బిలియన్ యూరోలు.ఇటాలియన్ జాతీయ రగ్బీ జట్టు అక్కడ తమ సిక్స్ నేషన్స్ మ్యాచ్లు ఆడటం ఆపివేసినప్పటి నుండి వదిలివేయబడిన స్టేడియో ఫ్లామినియోను లాజియో పునరుద్ధరించాలని కోరుకుంటోంది."మేము ఈ ప్రాజెక్టుపై కూడా అదే శ్రద్ధతో పని చేస్తున్నాము" అని మేయర్ అన్నారు.యూరో 2032కి ముందు ఇటాలియన్ స్టేడియంలు ఉద్రిక్తతకు మూలంగా ఉన్నాయి.గత మేలో, ఖజుఖీూ అధ్యక్షుడు అలెగ్జాండర్ సెఫెరిన్ దేశంలోని స్టేడియంల స్థితిని "సిగ్గుచేటు"గా అభివర్ణించారు.ఈ సంవత్సరం ఇటలీ టోర్నమెంట్ కోసం మ్యాచ్లను నిర్వహించడానికి ఐదు వేదికలను ప్రతిపాదించాలి.

## స్కోరింగ్ మార్పులపై జాగ్రత్త: సైనా నెహ్వాల్



ప్రస్తుత 21-పాయింట్ల వ్యవస్థ క్రీడ యొక్క ముఖ్యమైన తీవ్రత మరియు ఓర్పును కాపాడుతుందని పేర్కొంటూ, ప్రతిపాదిత స్కోరింగ్ మార్పుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిడబ్ల్యుఎఫ్)ను కోరారు. ప్రస్తుత 3ఇ21 వ్యవస్థ నుండి 3ఇ15 స్కోరింగ్ ఫార్మాట్కు మారాలని ఆట పాలక మండలి (బిడబ్ల్యుఎఫ్) ప్రతిపాదించింది, ఏప్రిల్ 25న డెన్మార్క్లోని హార్సెన్స్లో జరిగే బిడబ్ల్యుఎఫ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మార్పుపై సభ్యత్వ ఓటు వేయాలని నిర్ణయించింది. "బ్యాడ్మింటన్కు గొప్ప సంప్రదాయం ఉంది మరియు ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్లు మరియు బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్షిప్ల వంటి టోర్నమెంట్లు వాటి తీవ్రత మరియు ఓర్పు కారకం కారణంగా ఎల్లప్పుడూ ప్రత్యేకమైనవి" అని ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్మెంట్ టు యునైట్ నేషన్స్ ఐ.ఐ.ఎం.యు.ఎన్. సలహా బోర్డులో చేరిన సైనా ఒక ఇంటర్వ్యూలో ౹ా×కి చెప్పారు.స్కోరింగ్ లేదా ఫార్మాట్లో ఏదైనా మార్పును జాగ్రత్తగా పరిగణించాలి. ప్రస్తుత 21-పాయింట్ల వ్యవస్థ బాగా పనిచేసింది మరియు ఆటగాళ్ళు చాలా సంవత్సరాలుగా దానికి అనుగుణంగా ఉన్నారు."మార్పులు ప్రవేశపెడితే, ర్యాలీల నాణ్యత మరియు క్రీడ యొక్క పోటీ సమతుల్యత ప్రభావితం కాకుండా చూసుకోవాలి. చివరికి, దృష్టి న్యాయమైన పోటీ మరియు ఆట యొక్క స్ఫూర్తిపై ఉండాలి." పునరుద్ధరించబడిన బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ ప్రకారం, ఆసియా మరియు యూరప్ అంతటా నిర్వహించబడే ఐదు సూపర్ 1000 టోర్నమెంట్లు సింగిల్స్లో కొత్త ఫార్మాట్ను ప్రవేశపెడతాయి, 48 మంది ఆటగాళ్ళు గ్రూప్ దశలో పోటీ పడతారు, తరువాత నాకౌట్లు ఉంటాయి.డబుల్స్ ఈవెంట్లలో 32-జతల నాకౌట్ డ్రాలు ఉంటాయి మరియు ప్రతి సూపర్ 1000 టోర్నమెంట్ రెండు వారాంతాల్లో 11 రోజుల పాటు జరుగుతుంది. బిడబ్ల్యుఎఫ్ ఆటగాళ్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సైనా భావిస్తోంది, నిండిన అంతర్జాతీయ క్యాలెండర్ కోలుకోవడానికి తక్కువ స్థలాన్ని ఇస్తుంది మరియు ఎలైట్ షట్లర్లలో గాయాలు మరియు బర్నౌట్కు దారితీస్తుందని చెబుతోంది."బ్యాడ్మింటన్ ఎల్లప్పుడూ శారీరకంగా మరియు మానసికంగా చాలా కఠినమైన క్రీడ. ర్యాలీలు ఎక్కువసేపు ఉంటాయి, ఆట వేగం ఎక్కువగా ఉంటుంది మరియు ఆటగాళ్ళు దాదాపు ప్రతి వారం టోర్నమెంట్లలో పోటీ పడుతున్నారు."బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ క్యాలెండర్ను రూపొందించడానికి ప్రయత్నించింది, కానీ ఆటగాడి దృక్కోణం నుండి, కోలుకునే సమయం చాలా ముఖ్యమైనది. గాయాలు మరియు అలసట పనితీరును ప్రభావితం చేస్తాయి మరియు కెరీర్లను కూడా తగ్గిస్తాయి."షెడ్యూల్ ప్రధాన టోర్నమెంట్ల మధ్య మెరుగైన కోలుకోవడానికి వీలు కల్పిస్తుందని నేను భావిస్తున్నాను మరియు జట్లకు క్రీడా శాస్త్రం మరియు పునరావాసం కోసం ఎక్కువ మద్దతు ఉండాలి."లక్షకు సామర్థ్యం మరియు మనస్తత్వం ఉంది, ఆల్ ఇంగ్లాండ్ టైటిల్ ఎంతో దూరంలో లేదు గత వారం, పురుషుల సింగిల్స్ ఫైనల్లో చైనీస్ తైపీకి చెందిన లిన్ చున్-యి చేతిలో ఓడిపోయిన లక్ష్య సేన్ ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్లో రన్నరప్గా నిలిచాడు, 2022లో రెండవ స్థానంలో నిలిచిన తర్వాత టోర్నమెంట్లో తన సమీప మిస్సు పునరావృతం చేశాడు.

# పంచ్‌డైలాగులు, హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో
# ఉస్తాద్ భగత్ సింగ్ ట్రైలర్

గబ్బర్ సింగ్ వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. భారీ అంచనాల నడుమ అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ట్రైలర్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. పవర్, యాక్షన్, వినోదంతో నిండిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌ను ట్రైలర్ వాగ్దానం చేస్తోంది.ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ టాప్ ఫామ్‌లో కనిపిస్తూ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ట్రైలర్ అంతటా తన ట్రేడ్‌మార్క్ కరిష్మాను ప్రదర్శించారు. పంచ్ డైలాగులు, హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, వినోదభరితమైన క్షణాలు.. ప్రతి అంశం ప్రభావవంతంగా నిలిచి సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్ ఎంటర్‌టైనర్‌లను తెరకెక్కించడంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. వెండితెరపై అభిమానులు చూడాలనుకునే విధంగా పవన్ కళ్యాణ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేయడంలో తన సత్తా నిరూపించుకున్నారు.

ట్రైలర్ కట్ చాలా షార్ప్‌గా, ఆకర్షణీయంగా ఉంది. థియేటర్లలో అభిమానులు, సినీ ప్రియులకు ఈ చిత్రం పూర్తి స్థాయి వినోద విందును అందించబోతుందనే నమ్మకాన్ని ట్రైలర్ కలిగించింది. రోజు రోజుకీ సినిమాపై ఆసక్తి, అంచనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం వెండితెరపై గుర్తుండిపోయే సినీ అనుభవాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, ఉత్సాహం రోజురోజుకీ పెరుగుతున్న నేప థ్యంలో, మాస్ సినిమాకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి మార్చి 19వ తేదీన ఉస్తాద్ భగత్ సింగ్ థియేటర్లలో అడుగుపెట్టనుంది.



## కొరియాలో కొరియన్ కనకరాజు చివరి షెడ్యూల్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కొరియన్ కనకరాజు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వి. క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. లావిష్ బడ్జెట్‌తో రూపొందించబడిన ఈ చిత్రం హర్రర్, కామెడీని రిఫ్రెషింగ్ క్రాస్-కల్చరల్ ట్విస్ట్‌తో బ్లెండ్ తో తెరకెక్కుతోంది. ఇండియన్, కొరియన్ నేపథ్యాలలో రూపొందుతున్న ఈ



చిత్రంలో వరుణ్ తేజ్ ఇంతకు ముందు ఎన్నడూలేని భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. టీం ఇప్పుడు ఫైనల్ షూటింగ్ షెడ్యూల్ సౌత్ కొరియాలో ప్రారంభించింది. కీలకమైన ఒక వారం రోజుల షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్‌లో పాటలు, కథలో ముఖ్యమైన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్య పాల్గొనున్న ఈ షెడ్యూల్ ను కొరియాలోని అద్భుతమైన ప్రదేశాల్లో చిత్రీకరించనున్నారు. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'కొరియన్ కనక రాజు' టైటిల్ గ్లింప్స్ ఇప్పటికే అద్భుతమైన స్పందనను అందుకుంది. స్టైలిష్ ప్రెజెంటేషన్, ఎంటర్టైనింగ్ టోన్‌తో వచ్చిన గ్లింప్స్ సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. ఆ వీడియో ఈ చిత్రంలో ఉండే హిలేరియస్ హారర్-కామెడీ వరల్డ్ ని పరిచయం చేసింది. ఈ చిత్రానికి సంగీతం ఎస్. తమన్ అందిస్తున్నారు.

## ధురంధర్ ది రివెంజ్ అడ్వాన్స్ బుకింగ్స్

జియో స్టూడియోస్, బి62 స్టూడియోస్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ ధురంధర్ ది రివెంజ్, దేశవ్యాప్తంగా ఉన్న సినిమాహాళ్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి, ఇది ఆల్ టైం బిగ్గెస్ట్ థియేటర్ ఓపెనింగ్‌లలో ఒక టిగా ఉంటుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. భారీ స్థాయిలో నిర్మించిన



ధురంధర్ ది రివెంజ్, హై-ఆక్టేన్ థియేట్రికల్ అనుభవాన్ని హామీ ఇస్తుంది, స్లిక్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామా, గూఢచర్యాన్ని ఇంతకు ముందు ఎన్నడూ చూడని విధంగా ప్రజెంట్ చేస్తోంది. రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ స్పై-యాక్షన్ థ్రిల్లర్ ఇంటెన్స్ యాక్షన్, గ్రిప్పింగ్ రివెంజ్ తో అంచనాలు పెంచుతోంది. ఆర్. మాధవన్ వ్యూహాత్మక మాస్టర్‌మైండ్ అజయ్ సన్యాల్, అర్జున్ రాంపాల్ ఐఎస్ఐ మేజర్ ఇక్బాల్ పాత్రలో విలన్‌గా, అలాగే సంజయ్ దత్ ఎస్పీ చౌధరి అస్లంగాపవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. జియో స్టూడియోస్ సమర్పణలో, బి62 స్టూడియోస్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది.ఈ హై-ఆక్టేన్ స్పై యాక్షన్ చిత్రానికి ఆదిత్య ధర్ కథ, దర్శకత్వం అందించగా జ్యోతి దేశ్‌పాండే, లోకేష్ ధర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## మార్చి 27న హ్యాపీ రాజ్

భారతదేశంలోని అతిపెద్ద నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రి మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూషన్‌లో కూడా అద్భుతంగా కొనసాగుతోంది, టాలీవుడ్ నుండి మాత్రమే కాకుండా ఇతర భాషల నుండి కూడా తెలుగు ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాలను అందిస్తోంది. వారి డిస్ట్రిబ్యూషన్ బ్రాంచ్, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పీ, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హ్యాపీ



రాజ్ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రంలో కంపోజర్-హీరో జివి ప్రకాష్ కుమార్ కథానాయకుడిగా నటించారు. స్టార్ హీరో- డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ వద్ద సహాయ దర్శకుడిగా పని చేసిన మరియా రాజా ఎలాంచెజియన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. బియాండ్ పిక్చర్స్ బ్యానర్ పై జైవర్ధ నిర్మించారు. మ్యాడ్ ఫేం శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిచింది. ఈ చిత్రం ఇప్పటికే తమిళంలో పాజిటివ్ బజ్‌ను సృష్టిస్తోంది, ప్రమోషనల్ మెటీరియల్‌కు మంచి ఆదరణ లభించింది. కలర్, యాటిట్యూడ్, మాస్ టోన్‌తో అద్భుతమైన ఫస్ట్-లుక్ పోస్టర్‌తో తెలుగు ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి. జివి ప్రకాష్ కుమార్ కాన్ఫిడెంట్‌గా - నల్లటి సూట్, ఓపెన్-కాలర్ షర్ట్, సన్ గ్లాసెస్ ధరించి, స్ట్రీట్ -స్మార్ట్‌గా ఆటో రిక్షా నుండి బయటకు వస్తున్న ఫస్ట్ లుక్ స్టైలిష్‌గా అందరిదృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో అబ్బాస్, జార్జ్, గీతా కైలాసం, ప్రార్థన నాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హ్యాపీ రాజ్ రిఫ్రెషింగ్ నేపథ్యంలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా రూపొందించారు.

## 'రాకాస' నుంచి మనసుని హత్తుకునే 'పదే పదే' సాంగ్



*పదే పదే ప్రాణం నిన్నే కోరగా*
*కలే నిజం కాదా నిన్ను చేరగా*
*ఒకే ఒక ఆశ చాలుగా నువ్వే చాలుగా*
*ప్రపంచమే లేదే ప్రతీ క్షణం నువ్వే నా కథ*

అంటూ అమ్మాయి తన మనసులోని ప్రేమను అబ్బాయికి చెప్పటానికి ఎంతో ఆశతో, ఆతృతగా ఎదురుచూస్తోంది. ఇంతకీ అమ్మాయి మనసులో ప్రేమను సంపాదించుకున్న అబ్బాయి కథేంటో తెలుసుకోవాలంటే రాకాస సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.. ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' ఎన్నో అవార్డుల్ని, రివార్డుల్ని అందుకుంది. అలాంటి ఓ అద్భుతమైన సినిమా తరువాత జీ స్టూడియోస్ సమర్పణలో నిహా రిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సా ల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు 'రాకాస' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్, గ్లింప్స్, టీజర్, సాంగ్ అన్నీ కూడా జనాల్లో క్యూరి యాసిటీని పెంచేశాయి. ప్రస్తుతం మ్యూజికల్ ప్రమోషన్స్‌లో టీం బిజీగా ఉంది. ఈ క్రమంలోనే 'పదే పదే' అంటూ సాగే ఓ మెలోడీ సాంగ్‌ను తాజాగా రిలీజ్ చేసింది. ఈ లిరికల్ వీడియో సాంగ్‌ని చూస్తుంటే హీరో మీద హీరోయిన్‌కి ఉన్న ప్రేమ, వన్ సైడ్ లవ్ స్టోరీ కనిపిస్తోంది. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీ, వారి ప్రేమను చాటేలా సాంగ్ సాగింది. ఇక గ్రామీణ వాతావర ణంలో చిత్రీకరించిన ఈ పాటలోని విజువల్స్ మనసుని హత్తుకునేలా ఉన్నాయి. అనుదీప్ దేవ్ అందించిన బాణీ, కిట్టు విస్సాప్రగడ సాహిత్యం, సింధూజ శ్రీనివాసన్ గాత్రం ఈ పాటను మరింత ప్రత్యేకంగా, గుండెల్ని హత్తుకునేలా మార్చేశాయి.

## సుమంత్ ప్రభాస్ గోదారి గట్టుపైన నుంచి సాంగ్



యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా గోదారి గట్టుపైన తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. టీజర్, ఫస్ట్ రెండు సింగిల్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది ఈ జోష్ ని కొనసాగిస్తూ, మేకర్స్ ఇప్పుడు మూడో సింగిల్ బంగారు బొమ్మను రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు నాగ వంశీ సాఫ్ట్ బీట్స్, సాఫ్ట్ స్ట్రింగ్స్, హృదయాన్ని హత్తుకునే ఆర్కెస్ట్రేషన్‌తో విన్టేజ్ మ్యాజిక్‌ను ఇచ్చారు. వింటేజ్ మాధుర్యాన్ని గుర్తు చేసే ఈ సాంగ్ స్వచ్ఛమైన అనుభూతిని అందిస్తుంది. లిరిక్ రైటర్ బాలాజీ రాసిన సాహిత్యం హీరో ఫీలింగ్స్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. హీరోయిన్ ని ప్రేమగా "బంగారు బొమ్మ" అని పిలుస్తూ, ఆమెను చూసినా, ఆమె గురించి ఆలోచించినా తనకు అశాంతి కలుగుతుందని చెప్పడం అలరిస్తోంది. ప్రేమలో పూర్తిగా మునిగిపోయిన మనసును ఈ పాట అద్భుతంగా ప్రతిబింబిస్తుంది. పాట మొత్తం సాఫ్ట్, రొమాంటిక్, ఫన్ ఎక్స్ ప్రెషన్ తో సాగుతుంది. హీరోయిన్ కనిపించే ప్రతి క్షణంలో కలిగే ఎమోషన్స్, గుండెల్లో తేలే భావనలు, మిగిలిపోయే జ్ఞాపకాలు.. అన్ని కలిపి యూత్ లవ్ ని గుర్తు చేసే డ్రీమీ మూడ్‌ను సృష్టిస్తాయి. ఈ పాటకు అసలైన ప్రాణం లెజెండరీ గాయకులు ఎస్.పీ. చరణ్, కె.ఎస్. చిత్ర అందించిన మధుర వోకల్స్. వారి హార్మనీ పాటకు గొప్ప మాధుర్యాన్ని, భావోద్వేగాలని జోడిస్తుంది.

## గుర్తుకొస్తున్నాయి ఖచ్చితంగా పెద్ద హిట్ కావాలి -నిర్మాత నవీన్ యెర్నేని

యంగ్ ట్యాలెంటెడ్ విరాజ్ అశ్విన్ హీరోగా వినోద్ గాలి దర్శకత్వంలో శరత్ చంద్ర నాయుడు నిర్మిస్తున్న చిత్రం గుర్తుకొస్తున్నాయి. యశశ్రీ రావు, రోహిణి హట్టంగడి, శివ నారాయణ నారిపెద్ది, ప్రియదర్శిని రామ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సమ్మర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మేకర్స్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్



నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని ఈ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లా డుతూ.. శరత్ కి గుడ్ లక్. కచ్చితంగా ఇది చాలా పెద్ద హిట్ అవ్వాలి. విరాజ్ కి హ్యాపీ బర్త్డే. గ్లింప్స్ చాలా బాగుంది. డైరెక్టర్ వినోద్ టీమ్ అందరికీ ఆల్ ది వెరీ. ఈటీవీ విన్ గత రెండు సంవత్స రాలుగా సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. మేము సంవత్సరానికి ఒక హిట్ తీయడానికి కష్టపడుతుంటే సంవత్సరానికి మూడు నాలుగు ఇట్లు కొడుతు న్నారు. చాలా హ్యాపీగా ఉంది. లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి.. ఇలా అన్ని చిత్రాలు గొప్ప విజయాలు సాధించాయి. ఈ విజయాలు ఇలాగే కొన సాగాలని కోరుకుంటున్నాను. నితిన్ సాయి గ్రేట్ వర్క్ చేస్తున్నారు. చిన్న ప్పుడు నుంచి ఈటీవీ అంటే అభిమానం. శ్రీవారికి ప్రేమలేఖ మయూరి పీపుల్స్ ఎన్కౌంటర్ అశ్విని ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలు ఆ సంస్థ నుంచి వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అలాంటి విజయవంతమైన చిత్రాలు రావడం చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం 16 సినిమాలు, పలు వెబ్‌సిరీస్‌లు చేస్తున్నారు. మంచి ప్రతిభ ఉన్న వారికి ఈటీవీ విన్ గొప్ప వేదికగా నిలుస్తోంది. గుర్తుకొస్తున్నాయి చాలా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను.

## భన్సాలీ కథానాయికలా సారా టెండూల్కర్



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇంట పెళ్లి సందడి మొదలైంది. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్, ప్రముఖ పారిశ్రామికవేత్త సానియా చందోక్ త్వరలో వివాహ బంధంతో ఒకటి కాబోతున్నారు. ఈ క్రమంలో జరిగిన ప్రీ-వెడ్డింగ్ వేడుకల్లో సచిన్ గారాల పట్టి సారా టెండూల్కర్ తన అందచందాలతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన సోదరుడి మెహందీ, సంగీత్ వేడుకలకు సంబంధించిన మధురమైన జ్ఞాపకాలను సారా సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి కాస్తా నెట్టింట వైరల్ అయ్యాయి. సారా టెండూల్కర్ తన సోదరుడి వివాహ వేడుకల్లో 'కుందనపు బొమ్మ'లా మెరిసిపోయింది. తను ధరించిన దేశీ దుస్తులు ఆమెకు ఒక ప్రత్యేకమైన గ్లామర్ అద్దాయి. సంగీత్ వేడుక కోసం ఎంపిక చేసుకున్న లెహంగా .. భారీ ఆభరణాలు ఈ బ్యూటీలోని రాజసాన్ని ఉట్టిపడేలా చేశాయి. సారా చిరునవ్వు, ఆ యలు చూస్తుంటే ఒక టాప్ హీరోయిన్ రేంజ్ క్రేజ్ కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. కొందరైతే భన్సాలీ సినిమాలో కథానాయికలా కనిపిస్తోందని ప్రశంసిస్తున్నారు. సారా కేవలం సచిన్ కుమార్తెగానే కాకుండా ఒక టాప్ మోడల్‌గా.. సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్ (వ్యాపారవేత్త)గా తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పటికే ఒక వెల్‌నెస్ సంస్థను స్థాపించి దేశవ్యాప్తంగా దాని బ్రాంచీలను విస్తరిస్తోంది. అల్ట్రా స్టైలిష్ మోడరన్ లుక్స్ నుండి పద్ధతైన ట్రెడిషనల్ వేర్ వరకు ఈ బ్యూటీ ప్రతి లుక్‌లోనూ వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. పెళ్లి వేడుకలో సారా లుక్ గురించి ప్రస్తుతం ఇంటర్నెట్ లో చర్చ సాగుతోంది. అర్జున్ టెండూల్కర్ – సానియా చందోక్ వివాహ బడ్జెట్ విషయంలో ఇప్పటివరకు అధికారిక సమాచారం లేకపోయినా...ఇది అత్యంత విలాసవంతంగా జరగబోతున్నట్లు తెలుస్తోంది. ముంబైలోని ప్రముఖ హోటళ్లతో పాటు విదేశాల్లో కూడా కొన్ని వేడుకలు ప్లాన్ చేసినట్లు సమాచారం. క్రికెట్ దిగ్గజం కుమారుడి పెళ్లి కావడంతో కోట్లాది రూపాయల బడ్జెట్‌తో ఈ ఈవెంట్ ఒక విజువల్ ఫీస్ట్‌లా ఉండబోతోంది. ఈ పెళ్లికి హాజరయ్యే అతిథుల జాబితా కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉంది. క్రికెట్ రంగం నుండి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, ఎం.ఎస్ ధోని వంటి దిగ్గజ ఆటగాళ్లతో పాటు బిసిసిఐ ప్రముఖులు రాబోతున్నారు. అలాగే అంబానీ కుటుంబం కూడా ఈ పెళ్లి వేడుకల్లో మెరవనుంది. ఇక రాజకీయ ప్రముఖులు కూడా సచిన్ ఆహ్వానం మేరకు ఈ పెళ్లికి హాజరయ్యే అవకాశం ఉంది. సినీ తారల విషయానికి వస్తే.. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, ఆమిర్ ఖాన్, సల్మాన్ ఖాన్ వంటి బాలీవుడ్ సూపర్‌స్టార్లకు ఇప్పటికే ఆహ్వానాలు అందాయని సమాచారం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044